ANDHRA LEGISLATIVE ASSEMBLY.

FRIDAY, THE 5th MARCH 1954.

The House met in the Assembly Hall, Kurnool, at Eleven of the clock, Mr. Speaker, (The Hon. Sri N. Venkatramaiya) in the Chair.

QUESTIONS AND ANSWERS.

STARRED QUESTIONS.

REGULARISATION OF 9 (a) (i) CANDIDATES.

* 234 Q.- SRI K. KRISHNA RAO: Will the Hon. The Chief Minister be pleased to state:

(a) that in the case of 9 (a) (i) candidates in Government service who sat for examinations held to regularise their service, whether a pass in the said examination entitles the candidate to automatically have his services regularised, subject to physical fitness; and

(b) whether a pass confers on the candidates in service the security of service ordinarily associated with non-9 (a) (i) candidate in Government service?

THE HON. SRI T. PRAKASAM :—

(a) The answer is in the affirmative.

(b) Temporary clerks and typists who had secured a pass in the Commission's examination were appointed regularly and on such appointment they automatically became eligible for all benefits and privileges admissible to regular Government servants.

(a) అవును.

[5th March 1954

(b) Temporary clerks, typists, సర్వీసు కమీషన్ పరీక్షలో pass అయినవాళ్లను automatic గా regularise చేయడం జరుగుతూ యుంటుంది. వాళ్ళకు ఉండవలసినటువంటి హక్కులన్నీ వాళ్ళకు సమకూరుతాయి.

Sri K. Krishna Rao:— నిజంగా ఈ ఆంధ్ర గవర్నమెంటులో పనిచేస్తున్నటువంటి ఈ పరీక్ష పాస్ అయినటువంటి 9 (a) (i) candidates యొక్క services regularise చేశారా ?

The Hon. Sri T. Prakasam:— వేరే ప్రశ్న వేస్తే బాగుంటుంది.

Sri K. Krishna Rao:— అటువంటి candidates, regular service benefits కు entitle అవుతారా అని అడిగితే అవుతారు అని చెప్పారు. అయితే ఆ విధంగా చేశారా అని అడుగుతున్నాను.

The Hon. Sri T. Prakasam:— చేశారా లేదా అని చెప్పడానికి ఇంకొక ప్రశ్న వేస్తే బాగుంటుంది.

Sri G. Rama Rao:— ఈ చిన్న చిన్న ఉద్యోగస్తులు చాలా కాలముగా 10, 15 ఏళ్ళుగా temporary గా పనిచేస్తున్నటువంటి వారున్నారు. వాళ్ళకు, ఇటువంటి పరీక్షలను నిర్ణయించుటకు బదులు, వాళ్ళ యొక్క అనుభవాన్నిబట్టి rugularise చేస్తారా ?

The Hon. Sri T. Prakasam:— పరీక్షలన్నీ రద్దుచేసి వేరే పద్ధతిమీద ఏర్పాటు చేసేందుకు బాగా ఆలోచించి ప్రభుత్వము చేయవలసియుంటుంది.

KRISHNA REGULATOR CUM ROAD BRIDGE.

* 235 Q.- SRI M. R. APPAROW:—Will the Hon. the Deputy Chief Minister be pleased to state:

5th March 1954]

(a) Whether there is any proposal to build a Regulator-cum-Road bridge over the River Krishna; and

(b) if so, when it is likely to be taken up?

THE HON. SRI N. SANJEEVA REDDI:—

(a) The answer is in the affirmative.

(b) Pending approval of the Government of India, orders have already been issued on 8-12-1953 to the Chief Engineer (Irrigation) to proceed with the work immediately.

(a) అవును.

(b) అప్పుడే పని ప్రారంభించబడినది.

Sri M. Hanumantha Rao:— అయ్యా, ఈ పని ప్రారంభించడానికి Special Division staff కావాలనేటటువంటిది తెలిసిన విషయమే, కాని ఆ Special Division staff ను ఇంతవరకు ఏర్పాటు చేయలేదని తెలుస్తున్నది. అది నిజమేనా? అయితే, ఎంత త్వరలో ఏర్పాటు చేస్తారు.

The Hon. Sri N. Sanjeeva Reddi:—ఈ విషయాన్ని గురించి ఇప్పుడు ప్రభుత్వము ఆలోచిస్తున్నది. వీలైనంతత్వరలో ఏర్పాటుచేస్తారు.

Sri T. Potha Raju:—దీనికి కేంద్ర ప్రభుత్వము ఎంత మొత్తము ఇస్తున్నది? 40 లక్షలు ఇస్తున్నదని తెలుస్తున్నది. ఇది నిజమేనా? ఇదివరకు 70 లక్షలు, 80 లక్షలు ఇస్తారని అనుకొన్నారు. ఇప్పుడు 40 లక్షలే ఇస్తున్నారని తెలిసింది. ఎందువల్ల ఇంత తక్కువ మొత్తం ఇస్తున్నారు?

The Hon. Sri N. Sanjeeva Reddi:— ఈ విషయములో కేంద్ర ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి సంప్రదింపులు జరుగుతున్నాయి. కాబట్టి ఇప్పుడు అది చెప్పడానికి వీలులేదు.

Sri P. Pundarikaksha Charyulu:— ఇంచుమించుగా ఈ పని ఎంతకాలానికి పూర్తి అవుతుందో తెలియజేస్తారా?

[5th March 1954

The Hon. Sri N. Sanjeeva Reddi:—2½, 3 ఏళ్ళలో పూర్తి చేయాలని ప్రయత్నం చేస్తున్నాము.

Sri Pillalamarri Venkateswarlu:— ఈ Special Division ను ఏర్పాటుచేయడంలో ప్రభుత్వము ఆలోచిస్తున్నది అని చెప్పారు. అప్పుడే పని ప్రారంభమైందనికూడ చెప్పారు. పని పూర్తిఅయిన తరువాత Special Division ను ఏర్పాటుచేస్తారా, లేక Special Division ఏర్పాటుచేసిన తరువాత పని జరుగుతుందా ? అయితే Special Division ను త్వరగా ఏర్పాటుచేయడానికి ప్రయత్నిస్తారా ?

The Hon. Sri N. Sanjeeva Reddi:—ఇప్పుడు పని నిలిచి పోయే పరిస్థితులు లేవు. Superintending Engineer వాళ్ళు దాన్ని చూసుకొంటూయున్నారు. దానికి ప్రత్యేకంగా staff వేయడానికి కొంత మందిని promotion చేసి వేయవలసియున్నది. ఆ విషయమై నిన్ననే conferenceకూడ పెట్టుకున్నాము. ఇందులో కొన్ని ఇబ్బందులుఉన్నాయి. సరియైన senior officers లేరు కాబట్టి, సరిగా ఆలోచించి promotion చేయవలసి యుంటుంది. Special Division ఒకటి కాదు, పది అయినా వేయవలసివస్తుంది. Conference లో అదంతా ఆలోచన చేస్తున్నాము. అంతవరకు పని ఏమి నిలిచిపోదు. Superintending Engineer మొదలగువారు, ఉన్నవాళ్ళే ఆ పని చూచుకొంటున్నారు. ఎంత త్వరగా ఈ పని పూర్తి చేయుటకు వీలగునో అంత త్వరగా చేయుటకు ప్రభుత్వము ప్రయత్నిస్తున్నది.

Sri C. Subbarayudu:—ఇప్పుడు ఈ బ్రిడ్జిద్వారా, మీటర్ గేజ్ లైనులో బండ్లను తరలించడానికి ప్రభుత్వము ఆలోచన చేస్తుందా ! ఇప్పుడు విజయవాడదగ్గర బండ్లన్నీ Broad gauge మీాద వచ్చుటకు చాలా ఆలస్యము అవుతున్నది. కనుక కొన్ని బండ్లను Meter gauge మీాద తరలించడానికి ప్రభుత్వము ఆలోచిస్తుందా ?

The Hon. Sri N. Sanjeeva Reddi:—ఈ బ్రిడ్జ్ మీాద ఇప్పుడు బండ్లు, మనుష్యులు పోతున్నారు. రైళ్ళు ఇంకొక బ్రిడ్జ్ మీాద పోతున్నాయి. నేనుకూడ చాలామార్లు చూశాను, బండ్లు పోవడానికి అంతేమి

[5th March 1954

ఆలస్యము కావడంలేదు. మనుష్యులు బండ్లుపోయేలైనులో రైళ్ళు పోవ డానికి వీలులేదు.

Sri P. Ranga Reddi:—ఈ రెగ్యులేటర్ రోడ్డు బ్రిడ్జిపని ప్రభు త్వమే చేస్తుందా, లేకపోతే కంట్రాక్టర్లచేత చేయిస్తుందా అందుకు టెండర్లేమైన పిలిపించారా ? ఎవరు ఆ కంట్రాక్టర్లు ?

The Hon. Sri N. Sanjeeva Reddi:—ఈ విషయము ఇంకా ఇంజనీర్ల ఆలోచనలో ఉంటూయుంటుంది. ఇది సాధారణముగా ప్రభుత్వ మునకు రాదు. అయితే లోయెస్ట్ టెండరు తీసుకొమ్మని, strict గా ఇంజ నీర్లకు instructions ఇచ్చినాము. సాధారణముగా, లక్ష రూపాయల మొదలు కోటి రూపాయలువరకు పనులలో lowest tender నే తీసుకోవలసిందని, instructions ఇచ్చాము. lowest tender ఇచ్చినవారు పనికిరాక పోతేతప్ప, సాధారణముగా lowest tender నే accept చేయమని చెప్పాము. పనులన్నీ ప్రభుత్వమే చేయడానికి పూను కొంటే, ఏపని పూర్తికాదు. మంచి కంట్రాక్టర్లు దొరికినప్పుడు, తప్పకుండా పని బాగాచేస్తారని, హామి ఇవ్వగలిగినప్పుడు, తప్పకుండా కంట్రాక్టర్ల ద్వారానే ప్రభుత్వము పనిచేయిస్తుంది.

Sri K. Rajagopala Rao:—టెండర్లను పిలిపించియుంటే, లోయెస్ట్ టెండర్ను ఒప్పుకోవచ్చుగదా ! ఈ విషయములో ఎందుకు ఇంత ఆలస్యము జరుగుచున్నది ? ఇది చాలా ముఖ్యమైనటువంటి పని.

The Hon. Sri N. Sanjeeva Reddi:— టెండర్లువస్తే, అవి సరిగా ఉన్నాయా లేదా, ఎవరు ఎంతకుపెట్టారు, ఇవన్నీ Chief Engineer, Superintending Engineer వీరు చూడవలసియుంటుంది; తరువాత securities వగైరా ఎన్నో చూడవలసినవి ఉన్నాయి. ఏదో ఊరకే 10 లక్షలు, 50 లక్షలు తక్కువ అన్నంతమాత్రాన వెంటనే ఒప్పుకోన డానికి వీలులేదు. ఈ టెండర్లుపని ఇంకా పూర్తికాకముందే, ప్రభుత్వము పని ప్రారంభించి ఏదో చేస్తున్నది. ఈపనికి ఏలాంటి అడ్డంకులు కలుగకుండా, ప్రభుత్వము జాగ్రత్తగా యుంటున్నది.

[5th March 1954

Sri K. Malakondayya:—కేంద్ర ప్రభుత్వానికి, మన ప్రభుత్వానికి కొన్ని సంప్రతింపులు జరుగుతున్నాయని చెప్పారు. డబ్బు విషయములో మన ప్రభుత్వము కేంద్ర ప్రభుత్వానికి ఏదైన సూచించియుంటే, ఆ సూచనలను తెలియజేస్తారా.

The Hon. Sri N. Sanjeeva Reddi:—సంప్రతింపులు జరుగుచున్నప్పుడు, ఆ విషయముగురించి చెప్పడానికి వీలులేదు. ఏదో ఒకటి తేలినతరువాత చెప్పవచ్చును గాని ఇప్పుడు ఆ వివరాలన్నీ ఇక్కడ పెట్టవలసిన అవసరంలేదు.

Sri G. Joseph:— మే నెల ఆరంభములో ఈ నది ప్రవహిస్తుంది. కనుక 1½ నెలలలో, ఈ టెండర్ల పని పూర్తి అవుతుందా !

The Hon. Sri N. Sanjeeva Reddi:—ఆ విధమైన హామీలు ఇవ్వలేను.

Sri P. Gunnayya:-అధ్యక్షా Irrigation Departmentలో Engineering staffను ఎక్కువ చేస్తామని మంత్రిగారు సెలవిస్తున్నారు. శ్రీకాకుళం జిల్లాలో Minor Irrigation, Major Irrigation పనులు చాలా వెనుకబడుతున్నాయి. కనుక ఆ staff ను శ్రీకాకుళం జిల్లాలో హెచ్చుచేయడానికి ప్రయత్నిస్తారా.

The Hon. Sri N. Sanjeeva Reddi:— అక్కడకూడ ప్రాజెక్టులు ప్రారంభింపదలచామని వారికికూడ తెలుసును. కనుక, అందుకు కావలసిన ఇంజనీర్లను వేస్తాము.

Sri M. Hanumantha Rao:—ఈ Construction నిమిత్తం తుంగభద్ర డామువద్దనున్న పరికరాలు వస్తాయని ఆశిస్తున్నారు. కాని తుంగభద్ర బోర్డువారు ఆ పరికరాలను యివ్వటానికి తిరస్కరించినట్లు తెలుస్తోంది ఇది నిజమా ? ఆ సామానులు తెప్పించేందుకు ప్రభుత్వము ఏమి ప్రయత్నము చేస్తోంది ?

The Hon. Sri N. Sanjeeva Reddi:— తుంగభద్ర సామాను విషయంలో యీ ప్రభుత్వానికివచ్చే వాటాను గురించి నేను యిప్పుడు

5th March 1954]

యిక్కడ చెప్పటానికి వీలులేదు. అది అంతా ఒకబోర్డు స్వాధీనములో వున్నది. అది మన యిష్టంవచ్చినట్లు కదిలించటానికి వీలులేదు. ఆ సామాను రాకపోయినంతమాత్రంచేత మనకు యిబ్బందికలగదు. యీ ప్రభుత్వం మాత్రం యీ పని ప్రారంభంచేస్తుంది.

Sri Vavilala Gopalakrishniah:— తుంగభద్ర డామును Conractors లేకుండా ప్రభుత్వమే కట్టించినందువల్ల అది చాలా సమర్ధనీయంగా కట్టబడిందని Departmental expert opinion వున్నది. అందువల్ల ఈ కృష్ణారెగ్యులేటరు బ్రిడ్జినికూడా ప్రభుత్వమే స్వయంగా నిర్వహించటానికి చూస్తారా ?

The Hon. Sri N. Sanjeeva Reddi:—ఇప్పుడు మనము కృష్ణారెగ్యులేటరు బ్రిడ్జినుంచి తుంగభద్ర డాముకు వెళ్ళాము. వచ్చిన చిక్కేమిటంటే, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరనుగా నియమించటానికి, సీనియర్లుగాని, అనుభవముగలవారుగాని, దొరకనందువల్ల, ప్రభుత్వం కొంత కష్టానికి గురి అవుతున్నది. ఖర్చు తగ్గుతుందనే వుద్దేశ్యముతో ప్రభుత్వమే యీపని తలపెట్టాలంటే, అది సాధ్యంకానిపని. ఇప్పుడు ప్రభుత్వం 10, 15 ప్రాజెక్టులు ప్రారంభించాలని చూస్తున్నది. అన్ని ప్రాజెక్టులు ప్రభుత్వమే తలపెట్టితే ఎదో 10 రూపాయలు మిగులుతుందంటే, అన్ని కట్టించటానికి యీ ప్రభుత్వం తలపెట్టడం కష్టం.

Sri Pillalamarri Venkateswarlu:— ఇప్పుడు తుంగభద్ర డాములో వున్న Workshop లోని సామాన్లు మన ఆంధ్రదేశంలోని ప్రాజెక్టుల వినియోగానికి ఏమైన ఉపయోగపడతాయా ? లేకపోతే అవి తుంగభద్రనుంచి తరలించి, యితర ప్రాంతాలకు తీసుకుపోతారా ?

The Hon. Sri N. Sanjeeva Reddi:—ఆ విషయాన్ని గురించి నేను యిప్పుడువున్న పరిస్థితులనుబట్టి యేమి చెప్పలేను. సామానును తుంగభద్ర డామువద్దనుంచి తరలించటానికి కావలసిన ఏర్పాట్లు సాధ్యమవుతాయో, లేదో, నేను యిప్పుడు చెప్పలేను.

Sri C. Subbarayudu:—ఆంధ్రదేశములో అనుభవంవున్న ఇంజనీర్లకు కొరతగావున్నదని మంత్రిగారు తెలిపినారు. అయితే, యితర

మధ్య కొంతమంది Executive Engineer లు retire కావడంజరిగింది. ఏ కారణంచేతనో వారికి re—employment గాని extension గాని యివ్వబడలేదు. కనీసం అటువంటివారినైనా re—employ చేస్తే, ప్రభుత్వానికి వున్న కొరత తీరుతుందేమో మంత్రిగారు శెలవిస్తారా ?

The Hon. Sri N. Sanjeeva Reddi:— సుబ్బారాయుడుగారు బహుశ ఎవరిదో ఒకరి applicant ను గురించి refer చేస్తున్నట్లుగావుంది. దాని విషయం అడిగితే నేను చెప్పదలచలేదు. వారి సర్వీసు రికార్డ్లు బాగా వుండనందువల్ల నేను వారిని బహుశ re-employ చేసివుండను. అభ్యంతరమైనటువంటి bad record వున్నటువంటివారు వుంటూంటే, అటువంటి corrupt ఆఫీసర్లపీడ వదలించుకోవాలనే ప్రభుత్వముయొక్క ముఖ్యోద్దేశ్యము: అటువంటి సందర్భాలున్నప్పుడు అటువంటివారిని appoint చేయడమనేది నాకు మాత్రం సాధ్యపడదు.

TAKKAVI LOANS.

---

*236 Q. – SRI T. LAKSHMINARAYANAREDDI:– Will the Hon. the Minister for land revenue be pleased to state :

The proposed amount to be spent on Thakkvi and agricultural loans in Anantapur District in the months of October, November and December, 1953. ?

THE HON. SRI K. KOTI REDDI:— Allotments of Rs. 4,00,000/- under Land Improvement Loans and Agriculturist's Loans Acts and Rs. 1,27,700/– under the special rules for pumping installations were sanctioned for expenditure during the three months ending December, 1953. The amounts spent during the months of October and November, and proposed to be spent during the month of December, 1953 are indicated below:—

	Spent in October 1953. Rs.	Spent in November, 1953. Rs.	Proposed to be spent in December, 1953 Rs.
(1) Land Improvement Loans and Agricltu-rist's Loans Acts.	3,750/-	——	Rs. 2,22,000.
(2) Special rules for pumping installations.	Rs. 15,500/-	——	Rs. 37,000.

Sri N. Sivarami Reddi:— ఈ తక్కావి రుణములు వాయిదాలలో వసూలుచేయడానికి వాయిదా వేస్తున్నారా లేదా అనే విషయం ప్రభుత్వం స్పష్టంగా ప్రకటించకపోవడంవల్ల, యిప్పుడు అనంతపురం, కడప జిల్లాలలో అనేకచోట్ల వాయిదాలు వసూలుచేయడం జరుగుతున్నది. ఈ సంవత్సరం పండినపంట తిండిగింజలకుగూడా సరిపోదు. కాబట్టి, వాటిని వాయిదా వేయటానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందా? వెంటనే మంత్రిగారు ఒక ప్రకటన చేస్తారా?

The Hon. Sri K. Koti Reddi:—ఇదివరకే ప్రభుత్వం యీవిషయంలో కొంత తీర్మానంచేసింది. Instructions అన్ని Collectors కు తెలిపాము. కడప, కర్నూలు, అనంతపురం, నెల్లూరు కలెక్టర్లనందరిని పిలిపించి యీ విషయంగురించిన్ని Land Revenue remission గురించిన్నీ, తక్కావిలోన్ను వసూలుచేయుట Postpone చేయడంగురించిన్నీ, discuss చేసి, వారి అభిప్రాయాలను తెలుసుకొని, కొన్ని ఆర్డర్లు పంపించాము. ఆ ఆర్డర్ల ప్రకారమే జరుగుతుంది.

Sri K. Govinda Rao:— ఈ తక్కావి రుణముల వసూలు వాయిదా వేయడములో రాయలసీమ జిల్లాలలోనే, అనగా నెల్లూర్లలో యిచ్చినట్లుగా ప్రభుత్వం ప్రకటించింది. విశాఖపట్టణం జిల్లానుంచి వాయిదా యివ్వమని విజ్ఞప్తులు ఏమైనావచ్చాయా? గవర్నమెంటు దానిమీద ఏమైనాచేసిందా?

[5th March 1954

The Hon. K. Koti Reddi:—ఈ విషయంలో విశాఖపట్టణం కలెక్టరువద్దనుంచి యింతవరకు నాకేమీరాలేదు. అయినా నేను ఆజిల్లాలో తిరిగినప్పుడు అక్కడ వాళ్లయిబ్బందులు అన్ని నాకు తెలిపారు. కాని యీ తక్కావిలోన్న వసూలు విషయములో వాయిదా వేసేటందుకు ప్రభుత్వానికి ఆలోచనఏమీలేదు. Land Revenue Remissions ను గురించిమాత్రం కొన్ని తాలూకాలలోమాత్రం వున్నవి. postpone చేయకుండా, అన్నింటిలో కొన్నిమాత్రం వసూలుచేసి, కొన్నిమాత్రం వచ్చేసంవత్సరానికి post pone చేయవచ్చునని ఆర్డర్సు pass చేశాము.

Sri P. Venkata Subbayya:—ఈ "తక్కావి" అనే పదము ఎక్కడిదండి? ఇది తెలుగుపదమేనా? దీని అర్థమేమిటి? దీని స్థానంలో మరేదైనా తెలుగుపదము వాడగూడదా?

The Hon. Sri K. Koti Reddi:— అది, హిందూస్థానో, మహారాష్ట్రమో, ఏభాషలోదో నాకు బాగా తెలియదు. ఎన్నో పదాలను మన తెలుగుతో మాట్లాడుతున్నారు. నేను dictionary చూస్తేనేగాని దాని అర్థమేమిటో చెప్పలేను.

Sri C. Subbarayudu:— ఈ తక్కావిలోను అప్లికేషన్లు రిజక్టుచేసేవారు "Not bona fide" అని చెప్పి, కొన్ని తిరస్కరించడం జరుగుచున్నది. ఆ విధంగా అప్లికేషనులు reject చేసేటప్పుడు "Not bona fide" అనేదానికి కారణములేవో తెలియజేయడం అవసరమైయున్నది. కారణమేమిటంటే, నిజంగా వాస్తవమైన విషయాలు, అవసరమైనవి తెలియజేసినను ఆ విధంగా Applications ను కారణములు తెలుపకుండా reject చేస్తున్నారు. ఆ విధంగా జరగకుండా reject చేసేటప్పుడు కారణములతో చేయమని ప్రభుత్వం instructions పంపుతుందా?

The Hon Sri K. Koti Reddi:— దానిని గురించి, ఆలోచన చేసి తగిన instructions యిస్తాను.

Sri G. Yellamanda Reddi:— అధ్యక్షా, ఈ తక్కావిలోన్న విషయములో Remission యిచ్చిన జిల్లాలలో Penalties వేస్తున్న

సంగతి ప్రభుత్వానికి తెలుసునా? దానిమీద ప్రభుత్వం చర్యతీసుకుంటారా? తక్కావి రుణములు వసూలుచేసేటందుకు వాయిదా వేయడం విషయంలో వీలువున్న కేసులలో Collectors discretion ఉపయోగించి వాయిదా ఆర్డర్లు యివ్వమని instructions ప్రభుత్వం పంపిందా?

Hon. Sri K. Koti Reddi :— తక్కావిలోన్సు విషయములో కలెక్టర్లు వసూలు చేయవలసిందేగాని, వాయిదా వేయటానికి సాధ్యపడదని చెప్పాము. యీ సంవత్సరము వసూలు చేయకుండా వాయిదా వేయాలనే అభిప్రాయము ప్రభుత్వానికి లేదు.

Sri M. Kune Rao:— అధ్యక్షా, మంత్రిగారు ఒక రాయలసీమ జిల్లాలలోనే యీ లోన్సు విషయములో వాయిదా వేయటానికి ఒప్పుకుంటున్నామని అన్నారు. అయితే పశ్చిమ గోదావరిజిల్లా, చింతలపూడి తాలూకాలో పోయిన సంవత్సరం వాయిదాలు ఏమైనా యిచ్చారా? అక్కడ యీ సంవత్సరం రూపాయికి అర్థ, పావు పంటపండింది. అక్కడ కూడా లోన్సు వసూలుచేయకుండా వాయిదా వేయటానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా?

The Hon. Sri K. Koti Reddi :— బహుశ, అటువంటి ఆలోచన చేయవలసిన అవసరం లేదనుకుంటాను. నాకు తెలిసినంతవరకు సర్కారు జిల్లాలలో ఎక్కడో కొన్ని చోట్ల ఒకటి రెండు సంవత్సరాలుగా కరువువుంటూంటే, రాయలసీమ జిల్లాలలో యిప్పటికి 5, 6 సంవత్సరాలుగా కరువుతో అవస్థపడుచున్నారు. అందువల్ల కొంతమటుకు రాయలసీమ జిల్లాలలో చేయవలసివచ్చింది. Land Revenue మాత్రం కొన్ని కొన్ని చోట్ల యీ Current years కు వసూలు చేయమనిచెప్పాము. కొన్ని కొన్ని చోట్ల శిస్తులు వసూలుచేసి, Land Revenue వసూలుమాత్రం నిలుపుదల చేశాము.

తక్కావిలోన్సు వసూలుచేసే విషయములో ఒక విషయము చెప్పదలచాను. Loans వసూలు ఒకసారి suspend చేయడం జరిగితే ఆ సంవత్సరము యివ్వదేలిన Instalment ఒక సంవత్సరం వెనుకబడుతుంది. అందువల్ల యీ తక్కావి లోన్సుమాత్రం instalments . నిర్ణయము ప్రకారం తప్పకుండా వసూలుచేయమని చెప్పాము.

పశ్చిమగోదావరిజిల్లా విషయములో నాకేమి యింతవరకు Application రాలేదు. వచ్చివుంటే, నాదాకా రాలేదని అనుకుంటాను. అటువంటివి ఎక్కడాకూడా post pone చేయలేదు.

Sri R. Siddanna Gowd:— ఈ అనంతపురం జిల్లాలోని యే తాలూకాలలో తక్కావి ఋణాల వాయిదాల నిలుపుదలకు వుత్తర్వులు యిచ్చారు.

The Hon. Sri K. Koti Reddi:— తక్కావి ఋణాల విషయంలో, యింతవరకు యే suspention గాని postponement గాని యేమీా జరుగలేదు. ఎక్కడైనా జరిగివుంటే, యీా సంవత్సరములో మాత్రమే వసూలుచేస్తాము. ఒక instalment వసూలు చేసినతరువాత రెండవ instalment వసూలుకాదు.

Sri R. Siddanna Gowd:—నిలుపుదల వుత్తర్వుకాదని మంత్రిగారు యెరుగుదురా ?

The Hon. Sri K. Koti Reddi:—తక్కావి ఋణాలంటే, అసలు తక్కావి అప్పు యిచ్చినపుడు, యిన్ని instalments లో వసూలు చేయాలని వుంటుంది. ఎప్పుడైతే తక్కావి loans వసూలు postpone చేశామో, దానియొక్క ఫలితము యేమిటంటే, ప్రతి instalment ఒక సంవత్సరము వెనుకకుపోతుంది. ఏ సంవత్సరములోనూకూడ యింతకు పూర్వము suspension గాని postponement గాని చేసివుంటే యీా సంవత్సరం, వచ్చే సంవత్సరము ఒక instalment కంటె హెచ్చుగా వసూలు చేయవలసివుంటుంది. పోయిన సంవత్సరము postpone చేసిన ఒక instalment మాత్రమే యీా సంవత్సరము వసూలుచేస్తారు.

Sri R. Siddanna Gowd:— 1363 ఫసలీ అనగా యీా సంవత్సరమే వసూలు నిలుపుదల చేసినారా అని definite గా అడుగుతున్నాను.

The Hon. Sri K. Koti Reddi:— తక్కావి Loans, ఎక్కడాకూడా నిలుపుదల చేయలేదు. ఒక్క రాయచోటీ తాలూకాలో మాత్రమే

నిలుపుదల చేయుటం జరిగింది. అక్కడ పరిస్థితులు చాలా కష్టంగావుంటే, thakkavi loans అక్కడకూడ యీసంవత్సరం post pone చేశాము. మరి యే జిల్లాలోను యీ విధంగా జరుగలేదు. ఆ ఒక్క తాలూకాలో తప్ప.

Sri A. Venkatarama Raju:— అయ్యా ఈ flood affected areasలో వుండే నష్టంగురించి యెవ్వరికిని, ఏ అభిప్రాయభేదం లేదని అనుకొంటాను. అక్కడ Takkavi Loans 1363 ఫసలీలో, అంటే 1954-55 లో, వారు యీ వాయిదాలు చెల్లించే నిమిత్తమై నిలుపుదల చేసేదానికి ప్రభుత్వమునకు వీలుంటుందా?

The Hon. Sri K. Koti Reddi:— నిలుపుదల చేయడానికి వీలు లేదు.

Sri S. Kasi Reddi:— అధ్యక్షా, ఈ నెల్లూరుజిల్లాలో మెట్ట ప్రాంతాల్లో కొన్ని లేతపైరులుపోయినవి. గవర్నమెంటు 1953 ఫసలినుంచి శిస్తు వసూలుచేస్తున్నది. శిస్తు కట్టడమే కష్టమైనప్పుడు యివన్నీ ఒకేసారి వసూలుచేయడంవల్ల అక్కడ రైతాంగానికి చాలా కష్టంగావున్నది. అందువల్ల శిస్తులు వసూలు వాయిదావేస్తారా? పోతే, తక్కావి ఋణాలు వాయిదావేయడానికి ప్రభుత్వము వెంటనే orders పంపిస్తుందా?

The Hon. Sri K. Koti Reddi :— ఈ సంవత్సరములో యింతవరకు వసూలుచేయడం చాలవుటుకు అయింది. నెల్లూరుజిల్లాలో తక్కావి ఋణాలు వసూలుకు వాయిదా యిచ్చేదానికి ప్రభుత్వము assurance యిచ్చారుకూడా. ఈ సంవత్సరము పరిస్థితులనుబట్టి, నెల్లూరుజిల్లా Collector గారి అభిప్రాయం తెలుసుకొని, అక్కడ పంట కొంతగానైనా పండితే, ఆవిధంగా instructions యిస్తాము. పంటలు పోయినప్పుడు మాత్రమే Government Assurance యిచ్చారు కాబట్టి, యిప్పుడేమీ చేయలేదు. కనుక అటువంటి దుర్భర పరిస్థితులువుంటే, యేమైనా instructions యివ్వడానికి ప్రభుత్వము పూనుకొంటుంది.

EXTENTION OF SCHEME OF SEPARATION OF JUDICIARY FROM THE EXECUTIVE.

* 237 Q: - SRI K. KRISHNA RAO put the Question on behalf of Sri T. Lakshminarayana Reddi : Will the Hon. the Minister for Finance and Law be pleased to state the reasons for not extending the scheme of separation of the Judiciary from the Executive to all the districts in the Province?

THE HON. SRI T. VISWANATHAM :— For administrative reasons, it is considered that the scheme may be introduced in stages instead of all at once.

పరిపాలనాసౌకర్యాలనుబట్టి క్రమక్రమంగా అన్ని జిల్లాలలో పెట్టడానికే ప్రభుత్వ వుద్దేశ్యము అయివున్నది.

Sri T. Nagi Reddi:— పరిపాలనా సౌకర్యాలంటే అర్థమేమిటండి?

The Hon. Sri T. Viswanatham:— పరిపాలన సుకరంగా జరిగే విధానము.

Sri T. Nagi Reddi :— అంటే, యీ ప్రభుత్వము అధికారంలో వున్నంతవరకు వీరి జవాబునుబట్టి యేది చేయాలన్నా సౌకర్యాలువుండవు అని అనుకోవచ్చునాండి?

The Hon. Sri T. Viswanatham :— ఏమీ అనుకో నక్కర లేదు.

CHOLERA IN NELLORE DISTRICT.

* 238 Q:- SRI K. KRISHNA RAO:-Will the Hon. the Minister for Planning and Public Health be pleased to state:

[5th March 1954

(a) the number of persons affected by the cholera epidemic in August, September and October 1953 in Nellore and Kovur taluks of Nellore District and the number of casualties;

(b) of those affected, the number given treatment by the satff of the Public Health and Medical Departments of the Government in cases in clause (a); and

(c) the steps taken to provide prevention of the outbreak of cholera in Nellore and Kovur taluks and the steps taken to provide quick and effectve treatment after outbreak, as a result of the experiences of the recent epidemic in the two taluks in (a) by the Public Health and Medical staff of the Government?

THE HON. SRI D. SANJIVAYYA:— (a), (b) and (c):— A statement [a] is placed on the Table of the House.

Sri K. Krishna Rao :— అయ్యా, క్రమేపీ percentage of casualities to attacks కన్న యెందుకుగాను జాస్తిఅవుతున్నాయి? దానికి enquiry చేసి, యెందుకు ఆవిధంగా జాస్తి అవుతున్నాయో విచారిస్తారా ?

The Hon. Sri D. Sanjivayya:—అదంతా విచారించిన అనంతరము తేలిన విషయము- పోయిన సంవత్సరముకంటె యీ సంవత్సరము జాస్తిగా వర్షాలుకురవటంవల్లనని చెప్పారు. అనేకచోట్ల Contaminate కావడంవల్ల జాస్తిగా వున్నాయి.

Sri K. Krishna Rao :— నేనడిగినది, attacks కు Casualities కు వుండే percentage అంటే, 100 మందికి attacks తగులుతే, దరిదాపు 50 మంది చనిపోతున్నారు. ఆవిధంగా హెచ్చు percentage మరణములకు కారణం staff carelessness వల్లనా ? లేక indifference వల్లనా ? లేక transport to isolation hospital కు లేకపోవడంవల్లనా ?

[a] Vide appendix..............at page..132...infra

[5th March 1954

The Hon. Sri D. Sanjivayya:—అది అజాగ్రత్తవల్ల జరిగినది కాదు. కావలసిన safeguards, precautions అన్నీ తీసుకొన్నారు.

Sri C. Subbarayudu:— ఈ ఎపిడమిక్సు (Epidemics) గురించి నివారణ చేయుడానికిగాను యీ Health Department వారికి జీపులు (jeeps) గాని, వాన్‌లు (vans) గాని లేని యిబ్బందులువల్ల వారు చాలవరకు వుపకారము చేయలేకపోతున్నారు. అనే విషయం ప్రభుత్వానికి తెలుసునా ?

The Hon. Sri D. Sanjivayya:— చల్లా సుబ్బారాయుడుగారు చెప్పినదికూడా దానికి ఒక కారణము అయివున్నది. వారికి జీపులుగాని, వానులుగాని లేకపోవడంవల్ల కొంతవరకు యిబ్బందులు కలుగుచున్నవి. అందువల్ల 1954-55 సంవత్సరము Part II Scheme క్రింద, ప్రతి జిల్లా ఆఫీసరుకు ఒక్కొక్క జీపు యివ్వటానికి మేము యేర్పాటుచేశాము.

Sri B. Sankarayya :— మా జిల్లాలో కలరా వచ్చినపుడు అక్కడ వున్న District Board Special Officer కు Jeep వుండి కూడా మా రామతీర్థంగ్రామంలో చాలా చావులు సంభవించినవి. దానిని గురించి చర్య తీసుకోడానికి ఆలోచిస్తారా ?

The Hon. Sri D. Sanjivayya:— అక్కడవున్న జీపులసంగతి నాకు తెలియదు. వాటిని వుపయోగించేదానికి చర్యతీసుకుంటారు. వారికి అవసరములేనివి వున్నవి నాలుగువ్యానులు (Vans) వున్నవి. Madras Fire Service వారివి రెండు, Co-operative Department వారివి రెండు వానులు తీసుకొని వుపయోగించడానికి నేను చర్యతీసుకుంటాను.

Sri K. Krishna Rao :— కోవూరు నెల్లూరుకు ప్రక్కనే వున్నది. నెల్లూరునుంచి కోవూరు van తీసుకు రావడానికి వీలులేక పోయింది. అందుచేత ఒకటి కోవూరులోనే Special గా Isolation Hospital ను Construct చేయుడానికి Steps తీసుకుంటారా ?

The Hon. Sri D. Sanjivayya:— నిజంగా కోవూరు తాలూకాకు పంపిన ఒక Van, Floods వచ్చినందువల్ల ఆరు రోజులు యీ

వైపుకు రాలేకపోయింది. కాబట్టి అక్కడ కోవ్వూరు లోనే Isolation Ward Hospital ను కట్టించవలసినదంటే, అది ఒక పెద్దసమస్య. అందుచేత దానినిగురించి ఆలోచిస్తాము.

Sri G. Yellamanda Reddi:— అధ్యక్షా! యీ కలరా Patients రక్షణకుగాను Saline injections యివ్వడానికి చాలా సేపు డాక్టర్లకోసం యెదురుచూడవలసి వస్తోంది. కాబట్టి అవసరమైన మందులను Health Department వారికే యిచ్చే అవకాశముకలిగించిన మంచిది. ఇది ఆచరణలో చాలా ఋజువైనది. కనుక యీ విషయమై చర్యతీసుకొనుటకు ప్రభుత్వం ఆలోచిస్తుందా?

The Hon. Sri D. Sanjivayya:— Health Inspcetors సక్రమంగా నడిపించి, అపాయములేకుండా చెస్తే అట్లా చేస్తాము.

Sri G. Rama Rao:— అయ్యా! మంత్రిగారు కలరావ్యాధి, ఏవో ఇతరకారణములవల్ల ఎక్కువగా వస్తోందన్నారు. కాని బీదలకు తిండి సరైనదిలేక Malnutrition వల్ల వారికి కలరావ్యాధి వస్తోందని ప్రభుత్వానికి తెలుసా? దీనిని నివారించటానికి ప్రభుత్వమువారు ప్రయత్నిస్తారా?

The Hon. Sri D. Sanjivayya:-కలరావ్యాధి Malnutrition వల్ల వస్తున్నసంగతి నాకు తెలీదు. ఆవిధంగా కనుక వస్తూంటే దానిని విచారిస్తాను.

Sri T. N. Venkatasubba Reddi:— All India Medical Council Meet అయినప్పుడు ఈ కలరావ్యాధి నివారణ విషయమై ఒక రిపోర్టును తయారుచేసినది. కాని Health Department వారు ఆ రిపోర్టును అనుసరించి పని చేయడంలేదు, Health Depratment వారు ఆ Report ను Try చేస్తారా? అని మంత్రిగారిని అడుగుతున్నాను.

The Hon. Sri D. Sanjivayya:— అది నా దృష్టికిరాలేదు. మీరారు చెప్పారు కాబట్టి నేను దానిని విచారిస్తాను.

Sri P. Rama Rao:— కలరావ్యాధి వచ్చినటువంటి గ్రామాలలో వెంటనే నివారించటానికి తగినమందుల Supply జరగడంలేదని ప్రభుత్వానికి తెలుసా? ఇకముందైనా మందులు Supply చేయడానికి ప్రభుత్వంవారు ప్రయత్నిస్తారా?

The Hon. Sri D. Sanjivayya :— కలరావ్యాధి ఉన్న చోటుకి మందులకు సరిగానే Supply చేయడం జరుగుతోంది. కలరావచ్చిన గ్రామాలలోవున్న గ్రామాధికారులు వెంటనే ఆరోగ్యశాఖవారికి ప్రభుత్వానికి, తెలియపర్చడంలేదనే Complaint ఒకటి ఉన్నది. అందువల్ల అచటికి మందులు సకాలంలో Supply కావడములేదు.

Sri T. Nagi Reddi :— అక్కడ ఉన్నటువంటి ఆఫీసర్లు, కలరా తగిలినటువంటి చోట్లకుపోయి Treatment చేయటానికి ప్రయాణ సౌకర్యం ఉండడంలేదు. అందుచేత వారు సరిగా కలరా తగిలినటువంటి వారికి Treatment చేయలేకపోతున్నారు. వారికి Van లు, Jeep లు ఏమీలేవు. కాబట్టి వారికి Van లు, Jeep లు యిచ్చేదానికి ప్రభుత్వం వారు ఏర్పాట్లుచేస్తారా?

The Hon. Sri D. Sanjivayya :— కలరా తగిలినటువంటి వారిని వెంటనే ఆస్పత్రులకు తీసుకువచ్చి Treatment యివ్వటానికి జీపులు, Van లు, Supply చేయబడ్డాయి. ఆఫీసర్లువెళ్ళి, కలరా తగిలినటువంటివారిని ఆస్పత్రికి తీసుకురాకుండా ఎంతమందికి, ఎన్ని గ్రామములకువెళ్ళి Treatment చేస్తారు? ఎంతమంది Officer లు అలా ఎన్ని కారులలో ఎన్ని జీపులలో గ్రామాలకువెళ్ళి వారికి Treatment చేస్తారు? అందువల్ల కలరా తగిలినవారిని ఆస్పత్రులకు తీసుకువెళ్ళడానికి కారులు, జీపులు యివ్వబడ్డవి.

Sri T. Nagi Reddi :— అయితే కలరా తగిలినటువంటివాళ్లు నూర్లమంది, వుంటే వారిని అందరినీ ఆస్పత్రులలోకి తీసుకువెళ్ళి అక్కడ Treatment చేయాలి అంటే అది సాధ్యమా? అందుచేత కలరా తగిలిన గ్రామాలకు Health Officers Vans మీద, Jeepas మీదా పోయి Treatment చేస్తే ప్రజలకు చాలా సౌకర్యంగా ఉంటుంది.

అందుచేత జిల్లాలలోని Health Officers కి కూడా Jeep లు కాని Van లుగాని Convenience కలుగజేసినట్లైతే ప్రజలకు సౌకర్యంగా ఉంటుంది.

The Hon. Sri D. Sanjivayya :— జిల్లా ఆఫీసర్లకు, కారులను, జీపులను యివ్వడానికి ప్రభుత్వం ఆలోచిస్తోంది.

RELIEF TO HANDLOOM WEAVERS IN SRIKAKULAM DISTRICT.

* 239 Q.– SRI P. GUNNAYYA: Will the Hon. the Minister for Education and Industries be pleased to state the help the Government have given to the Handloom Weavers of Srikakulam district?

THE HON. SRI S. B. P. PATTABHIRAMA RAO: No special measures have been found necessary to help the Handloom Weavrs in Srikakulam district, apart from the general measures taken by the Government to relieve the distress among the Weavers in the State as a whole such as opening of gruel centres (continued till 28–2–54) and payment of cash credits to Weavers' Co-operative Societies. The wages paid in Weavers' Co-operative Societies in the district compare favourably with the rates paid under the Relief Scheme. None of the societies is reported to have any accumulated stocks now.

అధ్యక్షా! :— రాష్ట్రంలోని ఇతర ప్రదేశములలో చేనేత వారికి యిస్తున్నటువంటి సహాయాలే శ్రీకాకుళం జిల్లాలోని చేనేత వారికి కూడా యిస్తున్నారు. ఇతర ప్రదేశాల్లో జరుగుతున్న సహాయములు అంటే గంజి కేంద్రములను నడపడం సహకార సంఘములలోనున్న చేనేతవారికి అప్పులుయివ్వడం మొదలైనవి. యితర ప్రదేశములలో చేయబడుతున్న సహాయమే ఈ శ్రీకాకుళం జిల్లాలోని చేనేతవారికి కూడ చేయబడుతున్నది.

సహకార సంఘములలో లేనివారికికూడా సహాయం తగు రీతిని జరుగు చున్నది. మొత్తంమీాద ఇతర ప్రదేశములతో కొంచెం హెచ్చు తగ్గుగా సమానంగానే శ్రీకాకుళం జిల్లాలోకూడ చేనేతవారికి వేతనాల సహాయం జరుగుతోంది.

Sri R. Siddhanna Gowd :— Hyderabad State లో చేనేత పారిశ్రామికులకు Subsidy యిస్తున్నారని మొన్న పత్రికలలో పడింది. మన ప్రభుత్వం వారుకూడా చేనేతపారిశ్రామికులకు Subsidy ని యివ్వడానికి ప్రయత్నిస్తారా ?

The Hon. Sri S. B. P. Pattabhirama Rao:— Papers లో చూడడమేకాని, అంతకంటే మాకు తెలియదు.

Sri S. Venkata Rao :— ఈ చేనేతవారికి ఇతర జిల్లాలలో చేస్తున్న సదుపాయములే చేస్తున్నామని మంత్రిగారు చెప్పారు. శ్రీకాకుళం జిల్లాలో ఎక్కడెక్కడ ఎన్ని గంజికేంద్రాలు తెరవబడినవి. వాటివల్ల ఎంత మంది లాభంపొందుతున్నారు? ఈ విషయములను గౌరవనీయ మంత్రి గారు తెలియజేస్తారా?

The Hon. Sri S. B. P. Pattabhirama Rao:— మీారు దీనిని గురించి ప్రత్యేక ప్రశ్న వేస్తే వివరాలన్నీ తెలియజేస్తాను.

Sri R. Siddhanna Gowd:— నా ప్రశ్నకు గౌరవనీయ మంత్రి గారు సరియైన జవాబుయివ్వలేదు. Hyderabad లో subsidy యిచ్చిన విషయం అటుంచి మన రాష్ట్రంలో చేనేతవారికి Subsidy లు యివ్వ డానికి ప్రభుత్వంవారు ప్రయత్నం చేస్తారా?

The Hon. Sri S. B. P. Pattabhirama Rao:— అసలు హైద్రాబాద్‌లో యిచ్చారని ఊహిస్తూ, దానిమీాద మేడలుకడితే ఎలా ఉంటుందండీ?

Sri P. Gunnayya :— అధ్యక్షా ! గౌరవనీయ మంత్రిగారు శ్రీకాకుళం జిల్లాలోని చేనేత పారిశ్రామికులకు అన్ని జిల్లాలలోని చేనేత

పారిశ్రామికులకు చేస్తున్నటువంటి సదుపాయములే చేస్తున్నామని చెప్పి
యున్నారు. ఈ శ్రీకాకుళం జిల్లాలో ఏ తాలూకాలలో సహకార సంఘ
ములు ఏ ప్రాంతాల్లో గంజికేంద్రాలు ఏర్పాటు చేయబడినవి? బొబ్బిలి,
పార్వతీపురం, సాలూరు, చీపురుపల్లి తాలూకాలలో నేను 15 రోజుల
క్రిందట పర్యటన చేసినప్పుడు ఆ తాలూకాలలోని పారిశ్రామికులు చాలా
మంది తినడానికి అన్నంలేక కట్టడానికి గుడ్డలేక చాలా బాధపడుతూ
ఉండడం చూశాను. అందుచేత అక్కడ ఇంకా ఎక్కువగా సహకారసంఘ
ములు, గంజికేంద్రములు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందా?
వారికి ప్రభుత్వం సహాయంచేయాలి. ఆయా తాలూకాలలో ప్రభుత్వం
వారుచేసిన సహాయం ఏమిటో తెలియజేస్తారా? ప్రభుత్వం వారికేదైనా
ఇంకా సహాయం చేయడానికి ఆలోచిస్తున్నారా?

The Hon. Sri S. B. P. Pattabhirama Rao:— గౌరవ
నీయ సభ్యుడు వేసినవి ప్రశ్న పరంపరలు కాని, ఒకే ఒక ప్రశ్నమాత్రం
కాదు. ఇందులో కొన్నింటికి ఇక్కడ నా దగ్గర ఉన్నంతవరకు సమా
ధానం యిస్తాను. ఒక శ్రీకాకుళం జిల్లాలోనే కాదు. ఇంకెక్కడైనా
సరే, ఎక్కడ అవసరమైతే అక్కడే గంజి కేంద్రములను తెరవమని కలె
క్టరులను ఆదేశించడమైనది. అలాగే శ్రీకాకుళం జిల్లా కలెక్టరుకుకూడా
ఎక్కడ అవసరంఉంటే అక్కడ గంజి కేంద్రములను తెరవవలసిందిగా ఉత్త
ర్వులు ఇవ్వడమైనది. గౌరవ సభ్యుడు 15 రోజులక్రితం పర్యటించినప్పుడు
చాలామంది వీరివద్దకువచ్చి మొరలు పెట్టుకొన్నట్లు, అపుడు వీరు, వారి
మొరలన్నీ ఆలించినట్లున్నూ చెప్పారు. వారు అసలు 15 రోజులక్రితం
పర్యటన చేశాము అంటున్నారు. ఇక్కడికివచ్చి దాదాపు 15 రోజులు
కావస్తోంది. వారు మొదటనే నాకు ఈ విషయం చెప్పిఉంటే దీనిపై
ఏదైనా చర్య తీసుకొని ఉండేవాడిని గదా! నాకు వారు మొదట్లో
చెప్పిఉంటే నేను ఏమైనా చర్య తీసుకొనివుంటే వీరు ఆయా ప్రదేశాలలో
వారికి ఈ విధంగానైనా సేవచేసినవారై ఉండేవారు. కాని ఈ రోజుననే
చెప్పి ఉన్నారు.

Sri M. Veerabhadram:— ఈ సహకార సంఘములద్వారా
చేనేతపారిశ్రామికులకు సహాయం చేస్తున్నామన్నారు. ఎలా సహకార
సంఘములద్వారా సహాయం చేస్తున్నారు? అలాగ ఎంతమందికి సహాయం

చేస్తున్నారు ? సహకార సంఘములలో లేనివారికి ఎలా ఎంతమందికి సహాయం చేస్తున్నారు.

The Hon. Sri S. B. P. Pattabhirama Rao:— ప్రత్యేక మైన ప్రశ్న వేస్తే information తెప్పించి సమాధానం చెప్తాను.

Sri N. Sivarami Reddi:— క్రొత్త సహకార సంఘములను స్థాపించడంలో కనీసం 100 మంది సభ్యులుంటేనేగాని స్థాపించం అని ప్రభుత్వంవారు అంటున్నారు. కొన్నిచోట్ల 100 మంది weaveres ఉండరు. అచ్చట 100 మందిని ప్రోగుచేయడం కష్టంగాఉంది. సహకార సంఘంలో సభ్యులైతేగాని ప్రభుత్వం, వారికి సహాయం చేయదు. అందు వల్ల 50 మంది సభ్యులతో సొసైటీలు స్థాపించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తారా ?

The Hon. Sri S. B. P. Pattabhirama Rao :— దీనికి 100 మంది సభ్యులు ఉండాలి అనే నియమం ఒకటి వుందని నాకు తెలీదు. ఏదో ఒక నియమము ఉన్నదని తెలుసు. ఇటువంటి నియమం ఒకటి లేక పోతే 5 గురు కలసి ఒక Co-operative Society ని స్థాపించమంటారు. అందుచేత ఈ నియమం పెట్టారనుకుంటాను. అయినా సహకార సంఘములలో లేని బయటనున్న చేనేతవారికికూడ మరోవిధంగా అన్ని సౌకర్యములు ప్రభుత్వం కల్గిస్తున్నది.

Sri T. Nagi Reddi :— ఇది ఒక చిన్న ప్రశ్న, 100 మంది ఉంటేనేకాని సహకార సంఘములు ఏర్పరచడంలేదు. 100 మంది లేని చోట కనీసం 50 మందిఉన్నా వారిని సభ్యులుగాచేర్చి ఒక సహకార సంఘముగా ఏర్పాటుచేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తారా ? అని.

The Hon. Sri D. Sanjivayya :— ఈ సహకార సంఘములను ఏర్పాటుచేయడం సంగతిఅంతా State Handloom Society వారు ఆలోచించుతారు. ఆ Society అధ్యక్షులు, సభ్యులు సమావేశమై చేనేత సహకారసంఘముల విషయంగురించి ఆలోచించి ఒక నిర్ణయానికి వచ్చినతరువాత వాటిని ఏర్పాటుచేస్తారు. 100 మంది చేనేతవారు లేనిచోటు, కనీసం 50 మందితోనైనా సహకారసంఘములను ఏర్పాటు

చేయాలని State Hondloom Society వారికి తెలియపరచి, వారు అందుకు అనుమతించిన తరువాత వాటిని ఏర్పాటుచేస్తాము.

Sri M. Hanumantha Rao:—నేను అధ్యక్షులవారికి ఒక విజ్ఞాపన చేస్తున్నాను. మన పట్టాభిరామారావుగారు యిచ్చిన సమాధానం సరిగాలేదు. ఇక్కడఉన్న ప్రశ్న ఖచ్చితంగాఉంది. శ్రీకాకుళంజిల్లాలో చేనేత కార్మికులకు ఏవిధమైనటువంటి సహాయం చేశారు ? అని. వారు యిచ్చిన సహాయం ఏమిటో అంతా సూటిగా చెప్పవచ్చును. కాని వారు సూటిగా ప్రశ్నకు రాష్ట్రమంతాచేసిన సహాయాన్నే అక్కడాచేశామని త్రోసిపుచ్చారు. సరైన సమాధానం యివ్వడంలేదు. కనీసం ఎన్ని గంజి కేంద్రాలు ఆ జిల్లాలోపెట్టారన్న ప్రశ్నకు సహితం సమాధానంలేదు. మొన్న అధ్యక్షులవారు గౌరవనీయ మంత్రులు సరైన సమాధానములు యివ్వడంలేదు, ఇకమీదట సరైన సమాధానములు యివ్వాలని హెచ్చరికచేశారు. గౌరవనీయ మంత్రులు ఇది పాటించకపోవడం చాలా దురదృష్టకరమైన విషయం. అందుచేత అధ్యక్షులవారు ఇంకొకసారి వారిని హెచ్చరించాలని మనవి చేస్తున్నాను.

The Hon. Sri S. B. P. Pattabhirama Rao:— గౌరవనీయులైన సభ్యులు హనుమంతరావుగారు చెప్పిన విషయంలో తెప్పించవలసిన సమాచారం తెప్పించాం. మనం శ్రీకాకుళం జిల్లాతో మొదలుపెట్టి చాలాదూరం వెళుతున్నాం. ఎన్ని గంజికేంద్రాలు స్థాపించారు, ఎంత మంది అందులో సహాయంపొందారు, అనే విషయాన్ని మీరు అడిగితే దాని వివరాలు తెప్పించవలసిఉంది. ప్రత్యేకమైన ప్రశ్న వేస్తే వివరాలతోకూడిన సమాధానం ఇవ్వడానికి వీలౌతుంది. అదీకాక ఒక్క గంజికేంద్రమే కాదు ఇంకా అనేకవిధములైన లాభాలు చేస్తున్నారు. ఒక ఉపప్రశ్న తీస్కొని దానిలో ఉన్న విషయాలను Explain చేయమంటే సాధ్యంకాదు. కొంచెం నాకు సావకాశం ఇవ్వాలి. మా Departments కు సావకాశం కావాలి. ఇప్పుడున్న పరిస్థితులలో ఇవ్వగలిగిన Information ఇస్తున్నాం దీనికి కొంచెం వ్యవధి ఇమ్మని కోరుతున్నాను.

Mr. Speaker:— Government have taken a long time to send the answers.

Sri T. Nagi Reddi :— ఇది 13 వ ప్రశ్నకు సంబంధించినది. ఇది మంత్రులకు తెలియనిసంగతికాదు. దీనికి సంబంధించిన ఒక ప్రశ్న వచ్చినప్పుడు దానికి సంబంధించిన సమాధానం జిల్లాలనుంచి తెప్పించకపోడానికి వేరేకారణం ఏమీలేదు. ఇకముందైనా సరైన Answer తెప్పిస్తారని అనుకొంటున్నాను.

Mr. Speaker :— The Question seems to be more than three month's old.

The Hon. Sri S. B. P. Pattabhirama Rao :— మేము ఇక్కడనుంచి Registrar of Co-operative Societiesకు వ్రాయాలి. ఆయన కలెక్టరుకి వ్రాయాలి. అక్కడనుంచి సమాధానం వారికి రావాలి. ఇక్కడ ఉన్న ప్రెషర్‌లో కష్టపడి వారు చేయవలసిందంతా చేస్తున్నారు. మేము కావాలని ఆలస్యంచేయడంవల్ల ప్రభుత్వానికి ఏమీ లాభంరాదని చెప్తున్నాను.

Mr. Speaker:—All that is not answer to this question. The question could have been exhustively answered for all the time taken so for.

The Hon. Sri S. B. P. Pattabhirama Rao:—Exhaustive అంటే ఇంతకంటె Information ఇక్కడలేకనేగాని మరొక కారణంవల్లకాదు.

Sri D. Seetharamiah :— అధ్యక్షా, మేము ఫిబ్రవరి 2వ తేది ప్రశ్నలు పంపిస్తే వివరాలకోసమని Secretary గారు తిరిగి పంపిస్తున్నారు. దానివల్ల అనవసరంగా కాలయాపన అవుతోంది. ఇకముందు అటువంటిది జరగకుండాచేస్తారా ?

(No reply)

(Q. No. 240 answered as 268 on 10-3-54.)

NON - GAZETTED OFFICERS.

* 241 Q:- SRI S. VEMIAH :— Will the Hon. the Chief Minister be pleased to state :

(a) the number of non-gazetted Government officers in the State; and

(b) the number of Harijans out of them?

The Hon. Sri T. Prakasam:— (a) and (b):— The collection of the information asked by the hon. Member will involve time and labour which will not be commensurate with the public interest served thereby.

ఇందులో రెండు భాగాలకుకూడా కావలసినటువంటి సంజాయిషీ ఇవ్వడానికి చాలా కష్టం. Time పడుతుంది కాబట్టి, అట్లా చేయడంవల్ల ప్రతిఫలం ఏమీ చేకూరదు. కనుక ఆ information ఏమీ ఇవ్వ లేకుండా ఉన్నాం.

Sri T. Nagi Reddi:— ప్రత్యేకంగా హరిజనులు ఎంతమంది ఉన్నారో చెప్పడంకష్టంకావచ్చు. Number of Non-Gazetted officers ఎంతమంది ఉన్నారోకూడా చెప్పడానికి గవర్నమెంటుకు కష్టం కాబోలు. Chief Minister గారు దయవుంచి తరవాతయినా తప్పకుండా జవాబు ఇస్తారా అని అడుగుతున్నాను.

The Hon. Sri T. Prakasam:— తప్పకుండా ఇస్తాం.

The Hon. Sri N. Sanjeeva Reddi:—Number of Harijans చెప్పకుండా ఊరికే Non-Gazetted officers చెప్పితే ప్రయోజ ఏమిటి చెప్పండి?

BUDAMERU RIVER.

* 242-Q - SRI M. R. APPARAO:—Will the Hon. the Deputy Chief Minister be pleased to state:

(a) whether there is a proposal to divert the river Budameru into the river Krishna; and

(b) if so, when the work will be taken up?

The Hon. SRI N. SANJEEVA REDDI:—(a) The answer is in the affirmative.

(b) after the scheme is examined with reference to its revenue and financial aspects, the question of taking up the work will be considered.

(a) అవును.

(b) రెవెన్యూ ఫైనాన్స్‌ల విషయంలో అన్ని సక్రమంగా పరిశీలన చేసిన తరువాత ప్రాజెక్టు యెప్పుడు తీసుకోనేది ఆలోచిస్తాం.

Sri K. Rajagopala Rao:— Departmental పరిశీలన పూర్తి అయినట్టు ప్రభుత్వానికి ప్రతిపాదన వచ్చినట్టు Administrative sanction ఒకటే మిగిలి ఉన్నట్లు తెలిసింది. రైతుల దగ్గరనుంచి contributions కూడా ఇస్తామని వచ్చినట్లు తెలిసింది. కాబట్టి ఈ స్కీం గురించి ప్రభుత్వం త్వరలో అమలుపరచడానికి ఏమైనా ప్రయత్నం చేస్తుందా ?

The Hon. Sri N. Sanjeeva Reddi:— ప్రభుత్వానికి తెలియనివి మీకు తెలుస్తుంటాయి. దానికి నేనేమీ సమాధానం చెప్పలేను.

FOODGRAINS.

* 243 - SRI S. VEMAYYA:— Will the Hon. the Minister for Land Revenue be pleased to state:

(a) the stocks of foodgrains at the disposal of the Government in the Composite State; and

(b) whether the Madras Government proposed to give any quantity to the Andhra Government; and

(c) if so, the quantity and quality?

THE HON. SRI K. KOTI REDDI:— (a) The following stocks of foodgrains were held at the disposal of the Government in the Composite state as on 30-9-1953.

Kind of grain	Quantity	
	Maunds	Seers.
Rice	13,46,465	29
Paddy	5,00,221	8¾

5th March 1954]

Kind of grain	Quantity	
	Maunds	Seers.
Wheat	3,21,072	8¼
Wheat flour	408	19
Milo	33,855	8½
Jowar	39,427	24¾

(b) & (c): The following stocks of foodgrains held in the Andhra Districts on 1-10-1953 were taken over by this Government:

Kind of grain	Quantity	
	Maunds	Seers.
Rice	4,27,972	35¾
Paddy	1,82,740	34
Wheat	1,53.821	-09
Wheat flour	153	38
Milo	11,057	31½
Jowar	18,921	10¾

Sri S. Vemayya :— అయ్యా, మనదగ్గర ఉన్నటువంటి stocks లో October తరువాత ఎంత మద్రాసు ప్రభుత్వానికి పంపించారో శలవిస్తారా ?

The Hon. Sri K. Koti Reddi :— వేరే ఏర్పాట్లవల్ల మద్రాసుకు, తిరువాన్‌కూరుకు పంపించాం. ఏదైనా details కావలసివస్తే వేరే ప్రశ్న వేయవచ్చును.

Sri P. Pundarikakshacharyulu :— Quantity సంగతి చెప్పారు Quality సంగతి చెప్పలేదు. సరుకంతా చెడిపోయిఉంటుంది దీన్నిగురించి ఆలోచించి ఏమిచేస్తారు ?

The Hon. Sri K. Koti Reddi :— దాన్నిగురించి అంతా ఇదివరకే instructions పంపించాం. చెడిపోయిన సరుకు మైలో మొదలైనావాటిని సాధ్యమైనంతవరకు అమ్మివేయాలని చెప్పారు. కొంత అమ్మేరు ఇంకా కొంత ఉండచ్చు.

Sri T. Nagi Reddi :— ఇందులోనుండి కొంతభాగం తిరువాన్కూరుకు, మద్రాసుకు పంపించారని చెప్పారు. అది ఏ ధరకు పంపించారో, ఏధర గిట్టుబాటౌతుందో చెపుతారా ?

The Hon. Sri K. Koti Reddi:—వేరే ప్రశ్న వేస్తే చెప్తాను.

Sri A. Venkatramaraju :—ప్రభుత్వందగ్గర పాడైపోయిన సరుకు అసలు భూస్వాములదగ్గర కొన్నప్పుడే కొంత పాడైపోయిందని విన్నాం. అది ఎంతవరకు నిజమో చెప్తారా?

The Hon. Sri K. Koti Reddi :— మేము కొన్నదంతా మంచిదే కొన్నాం.

Sri B. Sankarayya:—వివరాలకు వేరే ప్రశ్న వేయాలని చెపుతున్నారు. మద్రాసుకు, తిరువాన్కూరుకు ఫిక్సెడ్ ధరకు సప్లయి చేయడమే తప్ప దేశంలో ప్రజలకు ప్రభుత్వము నిర్ణయించిన ధరలకు సప్లయి చేయడంలేదు. ఎందుకండి? ఇకముందు ప్రభుత్వ ధరలకు మన ప్రజలకు సప్లయి చేస్తారా?

The Hon. Sri K. Koti Reddi:— మన ప్రజలకు కావలసిన ధాన్యం ఉంది. మన ప్రజలకు ఏమైనా తక్కువైతే చెప్పండి. ఈ ఇతర ప్రజలకు పంపించవలసిన దాన్ని గురించి మీకేమీ అవసరంలేదు.

Sri R. Siddanna Gowd :— గౌరవనీయులైన మంత్రిగారు చెప్పినదానిలో మనకు foodgrains విస్తారంగా స్టాక్స్ ఉన్నాయి. Controls కూడా తీసివేయబడ్డాయి. ఈ గోధుమ, మైలో అవన్నీకూడా చాలా దినాలనుంచి stock లో ఉన్న కారణంచేత అవి డిటోరియరేట్ అవుతుంది. దీన్ని పబ్లిక్ ఆక్షన్‌లో అమ్మివేయడానికి ప్రయత్నం చేస్తారా?

The Hon. Sri K. Koti Reddi:—Revenue Department వాళ్ళు కలెక్టర్లుకు వీలుంటే మార్కెట్ రేట్సుకు అమ్మాలని, లేకపోతే పబ్లిక్ ఆక్షన్‌లో అమ్మివేయాలని ఉత్తరువులు ఇవ్వడం జరిగింది.

Sri Vavilala Gopalakrishnayya:— అధ్యక్షా, ఇందాకా మంత్రిగారు సమాధానంచెపుతూ మద్రాసు రాష్ట్రంనుంచి ఆంధ్ర విడిపోయి నప్పుడు మన వాటాకు వచ్చిన ధాన్యాదుల లెక్కలు చెప్పారు. ఈ సరుకులు జనాభా లెక్కల ననుసరించి మన వాటాకు వచ్చినవా లేక మన రాష్ట్రంలో అప్పటికి వున్న సరుకా?

5th March 1954]

The Hon. Sri K. Koti Reddi :— మీరు చట్టము బాగా చదివినవాళ్ళు. ఆంధ్రా స్టేట్ ఆక్టు ప్రకారం Composite State లో వున్న immovables ఏ రాష్ట్రంలో వున్నవి వారు అనుభవించడానికి, movablse మాత్రం జనాభా నిష్పత్తి ననుసరించి తీసుకోవాలనివుంది. చాలావరకు proportionate గానే యిచ్చారు. ఎక్కడయినా తక్కువే వుంటే వుండవచ్చు. ఎక్కువకూడా వుండవచ్చు.

Sri T. Nagi Reddi :— చాలా వాటిలో చాలా తక్కువ వచ్చి వుండవచ్చు కొద్దివాటిలో మాత్రం ఏ కొద్దో ఎక్కువ వచ్చివుండవచ్చు (నవ్వు)

Sri Pragada Kotaiah :— అధ్యక్షా, ప్రజల అవసరాలకు తగినట్లుగా ఆహారధాన్యాలు సరఫరాచెయ్యవలసిన బాధ్యత ప్రభుత్వం మీాదవున్నది. కాని చాలామంది భూస్వాములు ధాన్యాన్ని గోదాములలో దాచివేస్తున్నారు. బీద ప్రజలకు సహాయం చెయ్యడానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటోందో చెపుతారా ?

The Hon. Sri K. Koti Reddi :— ఈ విషయాన్ని బాగా ఆలోచించే ధరలు హెచ్చకుండాను బాగా తగ్గకుండాను తగిన ఉత్తర్వులు జారీచేసింది. మనం ఇతర రాష్ట్రాలకు పంపవలసిన కోటా 3 లక్షల టన్నులు అవి పంపగా కూడా మనకు Surplus వుంటుంది. అదీగాక ధరలు 10, 15 రోజులనుంచి హెచ్చుతగ్గులు లేకుండావుంది. 3 లక్షల టన్నులు ధాన్యం ఇతర రాష్ట్రాలకు పంపించిన తర్వాత ధరలు పెరిగితే తగ్గించడానికి, తగ్గితే పెంచడానికి తగిన చర్య తీసుకుంటుంది.

The Hon. Sri N. Sanjeeva Reddi :— మన రాష్ట్రంలో ఆహార ధాన్యాలు 5 లక్షల టన్నులవరకు Surplus వుందని అంచనా వెయ్యబడింది. 3 లక్షల టన్నులు ఇతర ప్రాంతాలకు ఎగుమతిచేస్తే మన కింకా 2 లక్షల టన్నులు surplus వుంటుంది. కాబట్టి ధరలు హెచ్చే అవకాశాలులేవు. ఒకవేళ ఎక్కడయినా కొద్దో గొప్పో హెచ్చినా 0–8–0 కంటె ఎక్కువ వుండదు.

Sri R. Siddanna Gowd :— ధరలు హెచ్చే ప్రమాదం,

లేనప్పుడు ధాన్యంపైన, బియ్యముపైన కంట్రోళ్లు ఎందుకు ఎత్తివెయ్య కూడదు ? అనంతపురంజిల్లా మైసూరు బార్డరు ప్రాంతాలలో కంట్రోళ్లు పెట్టబడి వున్నాయి. దీనివల్ల ప్రభుత్వ ఉద్యోగస్తులు ప్రజానీకాన్ని బాధలకు గురిచేస్తున్నారు.

Mr. Speaker :—The question shall not be answered, as I have not called on the hon. Member to put the supplementary question.

HOSPITALS IN NELLORE DISTRICT.

---

* 244 Q.-Sri S. VEMAYYA :— Will the Hon. the Minister for Planning and Public Health be pleased to state the number of hospitals provincialised in Nellore District during 1951-52 and 1953?

The Hon. Sri D. SANJIVAYYA:—No hospitals were provincialised during 1951 - 52 in Nellore District. During 1953 only one hospital in Nellore District (i. e.) Local Fund Hospital, Allur, has been provincialised.

Sri S. Vemayya :— హాస్పిటల్సు Provincialise చెయ్యడానికి ఏయే qualifications కావాలండి?

The Hon. Sri D. Sanjivayya :— ప్రత్యేకమైన qualification ఏమీలేవు. పరిస్థితులనుబట్టి ఎక్కడెక్కడ వీటిని Provincialise చేస్తే సౌకర్యంగా వుంటుందో చూచి ఆయా స్థలాలలో చేస్తాము.

Sri Pillalamarri Venkateswarlu :— Qualifications అక్కరలేదన్నారు. పోనీ ఏ పరిస్థితుల్లో వాటిని Provincialise చేస్తారో చెపుతారా ?

The Hon. Sri D. Sanjivayya:—ఆరోగ్య పరిస్థితులు తర్వాత ఆర్థిక పరిస్థితులు చూచి చేస్తాము.

Sri Pillalamarri Venkateswarlu:— ఆరోగ్య పరిస్థితులలో హాస్పిటళ్లను Provincialise చేస్తామన్నారు. ఈ పరిస్థితులు ఏ ప్రాంతాల్లో ఎక్కువగా వున్నాయో చెపుతారా ?

The Hon. Sri D. Sanjivayya:—ఏ ప్రాంతాల్లో విశేషంగా రోగాలుంటాయోచూచి, అక్కడ అమలు పెట్టడానికి ఆర్థిక పరిస్థితులు కూడ అనుకూలంగావుంటే చేస్తాము.

Sri Pillalamarri Venkateswarlu:— ఆరోగ్య పరిస్థితులు ఆంధ్రదేశంలో అన్నిచోట్ల ఇంచుమించు సమానంగానే వున్నాయి. కాబట్టి ఏ యే conditions ను దృష్టిలో పెట్టుకుని వీటిని Provincialise చేస్తారో చెపుతూ క్రొత్తగా చెయ్యడానికేమైనా proposals వున్నాయేమో చెపుతారా ?

The Hon. Sri D. Sanjivayya:— వారి ప్రశ్నకు ఇంతకు ముందే జవాబు చెప్పాను. రెండు hospitals ను ప్రభుత్వం తీసుకోబోతున్నదనికూడా ఇదివరకే చెప్పాను.

Sri B. Sankarayya :— ప్రభుత్వం తాలూకా ముఖ్య పట్టణాలలోవుండే ఆస్పత్రులను తీసుకుంటున్నామని పాలసీగాచెప్పారు. ఇదివరకు తీసుకొనియుండిన కొవ్వూరు హాస్పిటలును ఇప్పుడు తిరిగి మానేశారు. మళ్ళీ తీసుకుంటారా ?

The Hon. Sri D. Sanjivayya :— అది మానేసిన సంగతి నాకు తెలియదు. అయినా విచారిస్తాను.

Sri M. Veerabhadram :— హాస్పిటల్సును provincialise చెయ్యడానికి ఆరోగ్య పరిస్థితులను దృష్టిలో వుంచుకుంటాము అన్నారు. ఆలూరు ప్రాంతములో రోగులసంఖ్య ఇతర ప్రదేశాలకంటె ఎక్కువని ప్రభుత్వ ఉద్దేశ్యమా ?

The Hon. Sri D. Sanjivayya:— అయివుంటుంది. (నవ్వు)

Sri V. Chidanandam :—అధ్యక్షా, ప్రతి తాలూకా హాస్పిటలును ప్రభుత్వ అజమాయిషీ క్రిందికి తీసుకోవడం అవసరం ఉన్నప్పుడు

ఒక్కొక్కప్పుడు రెండేసి హాస్పిటల్సు తీసుకుంటున్నామనడంలో అర్థం కన్పించడంలేదు. కనీసం మొదట్లో వెనకబడ్డ తాలూకాలలోనైనా వెంటనే తీసుకుంటారా అని అడుగుతున్నాను.

The Hon. Sri D. Sanjivayya :— ప్రతి తాలూకాలోని హాస్పిటల్సు ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం ప్రభుత్వ విధానమని ఇది వరకే చెప్పాము. దానికి ఆర్థిక పరిస్థితులు అనుకూలంగా వుండాలికదా. సాధ్యమైనంత త్వరలో వెంటవెంటనే తీసుకుంటాము. ఈ సంవత్సరంకూడా తీసుకుంటున్నాము.

* Q. No 245. MR. SPEAKER:—As the Hon. Minister incharge of this question is absent, it will not be answered. The answer will be printed in the proceedings.

SRI T. NAGI REDDI:—If the concerned Minister is not here, the question may be postponed.

Mr. SPEAKER:— I have no objection to it

ABOLITION OF REVENUE BOARD.

* 246 Q. - SRI G. YELLAMANDA REDDY :— Will the Hon. the Minister for Land Revenue be pleased to state :

(a) Whether the Government propose to abolish the "Revenue Board";

(b) if so, when; and

(c) if not, why ?

THE HON. SRI K. KOTI REDDI:— Clauses (a), (b) and(c): The question of the re-organisation of the Board of Revenue is under examination.

Sri Pillalamarri Venkateswarlu ;— రెవెన్యూబోర్డును రద్దుచేసేవిషయం ఆంధ్రప్రభుత్వం యేర్పడినప్పటినుంచీ examine చేస్తున్నారా, లేక 1937 లో కాంగ్రెస్ మంత్రివర్గంవచ్చాక, ఆ తర్వాత 1947 లోను తిరిగి తిరిగి మంత్రివర్గాలు యేర్పడినప్పటినుంచీ ఆలోచనలోవుండా ?

The Hon. Sri K. Koti Reddi :— నాకు తెలిసున్నంతవరకు చాలాకాలం క్రిందటినుంచి ఇది ఆలోచనలోవుంది. నేను అసెంబ్లీకి వెళ్ళినప్పటినుంచికూడా ఆలోచనలోనేవుంది. ఆంధ్ర ప్రభుత్వం వచ్చాకకూడా దీనిని గురించి ఆలోచిస్తున్నాము.

Sri T. Nagi Reddi :— ఇదిచూస్తే నేను, కోటిరెడ్డిగారు పుట్టక ముందునుంచికూడా దీనిని ఎత్తివేయడం విషయం ఆలోచనలో వున్నట్లుంది. కనీసం మనం బ్రతికివుండగానైనా దీనిని పరిష్కరిస్తారా ?

The Hon. Sri K. Koti Reddi :— ఇన్ని సంవత్సరాల నుంచి ఆలోచనలోవున్న విషయం ఎంత ముఖ్యమైనదో సభ్యులు గమనించాలి. (నవ్వు) మేముకూడా దీనికి కావలసిన సంజాయిషీ అంతా సేకరించి, దీర్ఘముగా ఆలోచించి తీర్మానం చేస్తాము.

Sri P. Ranga Reddi:— ఎన్నో సంవత్సరాలుగా ఈ విషయం ప్రభుత్వంవారి ఆలోచనలో వుంటే వుండవచ్చు. కోటిరెడ్డిగారి అభిప్రాయం ఏమిటో పోనీ రెవెన్యూ మంత్రిగానైనా చెపుతారా?

The Hon. Sri K. Koti Reddi :—ఇది వ్యక్తిగతంగా చెప్పేది కాదు. ప్రభుత్వం అంతా కలసి ఆలోచించి చెయ్యవలసిన పని. దీనిని Cabinet అంతా కలిసి చెయ్యాలి. బహుశః కొన్ని నెలలలోగాని ఒక సంవత్సరం లోపలకాని తీర్మానం చెయ్యవచ్చు.

Sri T. Nagi Reddi :— Composite state లోనే యీ నిర్ణయం తీసుకరావాలనుకున్నారు. ఇంకా యీ నిర్ణయం ఇక్కడకు వచ్చినా తీసుకోలేదా ?

The Hon. Sri K. Koti Reddi :— Composite Government లోనే చాలా information రావలసియున్నది. ఇంతవరకు రాలేదు. ఇప్పుడే రెవిన్యూబోర్డువారిని అడగవలసి వస్తున్నది. ఆ information చాలా ముఖ్యమైనదని తలస్తున్నాను.

Sri Pillalamarri Venkateswarlu :— Revenue Board అభిప్రాయాన్ని సేకరించడం ముఖ్యమని తలచారు. అదేవిధంగా అసెంబ్లీ అభిప్రాయం తీసుకుంటారా! అసెంబ్లీమెంబర్ల decision అంగీకరిస్తారా?

The Hon. Sri K. Koti Reddi:— మీాకు అధికారంవున్నది. Constitution లో వున్నది. Budget discussion లో తప్పకుండా మీా అభిప్రాయాలు తెలుపవచ్చు.

Sri Vavilala Gopalakrishnayya:— కాంగ్రెసు మొట్ట మొదట్టిసారి చేసిన తీర్మానం యిది. ఆఖరునా చేసిన తీర్మానం యిదే. కాంగ్రెసు మొదటి సంవత్సరం ప్రారంభించినపుడు యీా తీర్మానం చేశారు. అప్పటినుండి యీా రోజువరకు ప్రధానపాలసీ యీా విధంగా అయిపోయింది. ఇప్పుడైనా దీనినిగురించి ఆలోచిస్తారా?

The Hon. Sri K. Koti Reddi:—తప్పకుండా ఆలోచిస్తాం.

Sri K. Govinda Rao:—మంత్రిగారి సమాధానాల తీరుచూస్తే యీా ఆలోచన పూర్తవుతుందని మాకు నమ్మకంలేదు. ఒక Committee ని వేసి వారి రిపోర్టుచూసి రద్దుచేయడానికి పూనుకుంటారా!

The Hon. Sri K. Koti Reddi :—ప్రత్యేకమైన కమిటీ అవసరం లేదనుకుంటాను. కాబినెట్టే యీా విషయం పరిష్కరిస్తుంది.

VISIT OF MINISTERS TO THE FLOOD AFFECTED AREAS.

* 247 Q. Sri C. V. K. RAO :— Will the Hon. the Minister for Land Revenue be pleased to state :

(a) the number of Ministers who have visited the flood affected areas of East Godavari; and

(b) how many of them have visited the flood affected areas of Kakinada Taluk ?

THE HON. SRI K. KOTI REDDI: (a) Clause (a) :— 6 Ministers of the Composite Madras State including the Chief Minister before partition on 1-10-53 and 5 Ministers of the Andhra State including the Chief Minister after partition on 1-10-53.

5th March 1954]

Clause (b) :— In addition, the Vice-President of India and the Union Minister for Labour have also visited the area.

(b) 3 Ministers including the Chief Minister of this State.

Sri Saka Venkata Rao :— మంత్రులపేర్లు చదువుతారా ?

The Hon. Sri K. Koti Reddi :— Composite Stateలో మంత్రులపేర్లు కావాలంటారా ? ఆంధ్రామంత్రులపేర్లు కావాలా ?

Sri Pillalamarri Venkateswarlu :— ఆంధ్ర మంత్రుల పేర్లు చెప్పండి.

The Hon. Sri K. Koti Reddi :—

(1) Sri S. B. P. పట్టాభిరామారావుగారు
(2) Chief Minister గారు
(3) శ్రీ విశ్వనాథంగారు
(4) నేను
(5) డిప్యూటి చీఫ్‌మినిష్టరుగారు
(6) శ్రీ తిమ్మారెడ్డిగారు

అందరముకూడా visit చేశాము.

Sri Saka Venkata Rao :—రామచంద్రపురంతాలూకా విజిటు చేసిన మంత్రులపేర్లు చెబుతారా ?

The Hon. Sri K. Koti Reddi :— Chief Minister గారు శ్రీ S. B. P. పట్టాభిరామారావుగారు, నేను.

MESSAGES FROM THE GOVERNOR.

Mr. Speaker :— The following message dated the 26th February, 1954, has been received from the Governor of the State of Andhra :—

"In pursuance of Article 207, clause (3), of the Constitution of India, I, C. M. Trivedi, Governor of

Mr. Speaker] [5th March 1954

Andhra hereby recommend to the Andhra Legislative Assembly the consideration of the Andhra (Prevention of Speculation in Immoveable Property) Bill, 1954".

The following message dated the 26th February 1954, has been received from the Governor of the State of Andhra.

"In pursuance of Article 207, clause (1), of the Constitution of India, I, C. M. Trivedi, Governor of Andhra, hereby recommend to the Andhra Legislative Assembly the consideration of the Madras General Sales Tax (Andhra Amendment) Bill, 1954"

BUDGET FOR 1954 - 55.

Sri Pillalamarri Venkateswarlu :— అధ్యక్షా! ఈ బిజినెస్ తీసుకొనబోయే ముందు ఒకటి మనవి చేయాలనుకుంటున్నాను. మొన్న మన సమావేశంలో కేవలం రెండు బిల్సు తీసుకోవాలనుకున్నాం. అందుకు అంగీకరించాం. కాని agenda లో 5, 6 బిల్లులు అట్టే పెట్టారు. అది యీ పూట పూర్తి చేయడానికి సాధ్యముకాదు. అందువల్ల దీనికి 2 బిల్సుకి పరిమితం చేయవలసినదని కోరుతున్నాను. సాయంత్రం 5 గంటలక్కు ఆర్థికమంత్రిగారు Budget speech యిస్తాం అన్నారు. ఇవాళ చాలామంది సభ్యులు వూర్లకు పోవాలనుకుంటున్నారు. అందువల్ల చాలమంది లేకుండా చదివినా చదవకపోయినా ప్రయోజనం ఒకే విధంగా వుంటుంది. విశ్వనాథంగారి అభ్యంతరం లేకపోతే యీ బిల్సు చర్చ పూర్తి కాగానే ఆ బడ్జెటు చదివితే సభ్యులకు ఎక్కువ వుపయోగకరంగా వుంటుంది. ఇంకో విషయం యేమిటంటే సాయంత్రం 4 గంటలకు డిప్యూటీ చీఫ్ మినిష్టరుగారు క్లబ్ open చేస్తారు. సాయంత్రం ఆడివచ్చి వెంటనే విశ్వనాథంగారు చదవడం అంత యిదిగావుండదు. ఇవన్ని దృష్టిలో పెట్టుకుని Budget speech సాయంత్రం 3 గంటలకు గాని 2½ గంటలకు గాని చదవాలని మనవి చేస్తున్నాను.

Mr. Speaker :— ఉన్న విషయం చెప్పారు. కారణాలు సరైనవి కావు. I am also prepared.

5th March 1954]

Sri Pillalamarri Venkateswarlu:— ఏ కారణాలు.

Mr. Speaker:—If it is to help the Press, I am prepared to consider. But the reasons mentioned by the hon. Member, that the members want to go away and all that, are not valid reasons and they will not be considered.

Sri K. Rajagopala Rao :— మరొక కారణం చెబుతున్నాను. ఏమిటంటే సాయంత్రం 5 గంటలకు ప్రసంగం చేస్తే తెలుగుపత్రికలు ఆ వార్తల్ని, ఉపన్యాసాన్ని రేపు అందించాలంటే పత్రికలదృష్టిలో తప్పని సరిగా రెండుగంటలు ముందుగా చదవాలని మనవి చేస్తున్నాను.

The hon. Sri T. Viswanatham :— నాకు అభ్యంతరం ఏమీ లేదు. కావలసినట్టయితే arrangement చేసుకునేవాడిని. నన్ను అడిగితే రేపు సాయంత్రం 5 గంటలకు అని తెలిసినది. అందుచేత రాత్రి కొంచెం బద్ధకించాను. ఇప్పుడు Press కు కబురు పంపిస్తే సాయంత్రం 4 గంటలవరకు తయారవదని కబురంపించారు.

Sri K. Rajagopala Rao :— పత్రికల్ని ప్రధానంగా దృష్టిలో పెట్టుకొని రేపు రీడర్లకి అందించేది ప్రధానంగా పెట్టుకొని ప్రజలందరి కోసం విశ్వనాథంగారు ముందుగా చదువుతారని ఆశిస్తున్నాను.

Mr. Speaker :— 2 గంటలకు తయారవుతుందా ?

The Hon. Sri T. Viswanatham :— ఇంగ్లీషుదికూడా 2 గంటలక్కురాదు. 4 గంటలక్కు వస్తుంది.

Sri A. Neeladrirao Reddi :— English speech మాకు అర్థంకాదు.

The Hon. Sri N. Sanjeeva Reddi:- Speech 10, 15 నిముషాల్లో పూర్తవుతుంది.. వెంటనే పత్రికలవారికి యివ్వవచ్చును.

Mr. Speaker :— As soon as the Budget speech is ready, I have no objection to take it up.

The Hon. Sri T. Viswanatham :— As soon as it is ready ఇప్పుడు మామూలుగా చర్చ సాగిపోతే యీలోగా Speech Print అయి వచ్చేస్తే మిగిలినపని తాత్కాలికంగా ఆపుచేసి Speech చదువవచ్చును.

Mr. Speaker :— As soon as we learn that the speech is ready we will adjourn for two or three minutes and then have the budget introduced.

ADJOURNMENT MOTION

Sri Vavilala Gopalakrishnayya :— నా Adjournment motion సమాచారమేమిటండి ?

Hon. Speaker :— మీరు Rules కావాలంటారు. అలాంటప్పుడు మీ Adjournment motion కు కావలసిన Requisites ఏమి లేవు. I have already told him that it does not come under an adjournment motion.

Sri Pillalamarri Venkateswarlu :— ఏది Adjournment motion క్రిందరాదండి?

GOVERNMENT BILLS.

THE MADRAS HINDU RELIGIOUS AND CHARITABLE ENDOWMENTS (ANDHRA AMENDMENT) BILL, 1954.

The Hon. Sri T. Viswanatham:—I beg to present the report of the Select Committee on the Madras Hindu Religious and Charitable Endowments (Andhra Amendment) Bill, 1954, and move that the Bill, as amended by the Select Committee be taken into consideration. అధ్యక్షా, దేవాదాయ ధర్మాదాయ బిల్లు Select Committee యొక్క నివేదికను ఇప్పుడిక్కడ సమర్పిస్తున్నాను. యీ విషయములో

Sri T. Viswanatham] [5th March 1954

మొన్ననే తాము ఈ Committee ఏర్పాటుచేసిన మధ్యాహ్నమే సభ్యులందరు చాలా దయతో సమావేశమైనారు. అందుచేత ఆ సాయంత్రమే కూర్చొని కొన్ని మార్పులు చేయడము జరిగింది. ఈ చేసిన మార్పులు అంతాకూడాను ఏకగ్రీవముగా 2-3 ఘంటలవరకు ఆలోచించి ఏర్పాటు చేసుకున్నాము. ఇక ఇది చాలా చిన్న బిల్లుకాబట్టి యిందులో వున్న అంశాలు చాలవరకు పరిశీలింపబడినవి. ప్రస్తుతము Amendmemts లేవు.

Sri Pillalamarri Venkateswarlu :— వావిలాల గోపాలకృష్ణయ్యగారిచ్చారు.

The Hon. Sri T. Viswanatham :- Amendments ఏమి లేవండి.

Sri Vavilala Gopalakrishnayya :— నా Amendment వుందండి.

The Hon. Sri T. Viswanatham :—ఈ Report శాసన సభ్యులముందు వుంది. యిందులో 2వ Clause లో ఒక చిన్న మార్పు చేసాము. తర్వాత 6–వ Clause లో ఒక మార్పు జరిగింది. తిరుపతి దేవస్థానము 11 గురిలో ముగ్గురు శాసన సభ్యులు వుండవలసిన మార్పు జరిగింది. దీనిలో ఏమైన పొరబాటువుండి తిరిగి దానిని చర్చించడానికి వీలుంటుంది. అది అంత ఏకగ్రీవముగా జరిగినది కాబట్టి తమముందు ఒక్కొక్క Clause చదువుతాను.

Sri Pillalamarri Venkateswarlu :— Clause by Clause తీసికోవడానికి ముందు ఒక procedure అవలంభించాలి. అందుకు General discussion జరగాలి.

Mr. Speaker :— We will proceed with the general discussion. The time limit will be 5 minutes for each member.

Sri Pillalamarri Venkateswarlu ;— అధ్యక్షా, మీరు 5 నిమిషాలమాత్రమే యిస్తామన్నారు. కాని Let it not be reduced to a formality. Select Committee కి 11 మందిని వుండా

అన్నారు. యీ విషయమై general discussion చేసి ప్రభుత్వానికి తెలియజేయాలి. అందుకనే యీ బిల్లును చర్చించడానికి కొంత Time యిస్తే బాగుంటుంది.

Mr. Speaker :— It has to be formal. The Bill has gone through the Select Committee and has been discussed threadbare there. The hon. member also was a member of the select committee.

Sri Pillamarri Venkateswarlu:—అధ్యక్షా యీ Hindu Religious and Charitable Endowments Actను పూర్తిగా సవరించి కొత్త చట్టము తీసుకొచ్చే అవసరముంది. ప్రతి Act ను స్థూలంగా చర్చించే అవసరాన్ని ప్రభుత్వము గుర్తించాలి. ముఖ్యంగా యీ Act లో వున్న లోపాలనుగురించి చర్చించాలి. Administration లో Corruption వుండడానికి వీలుంది.

Mr. Speaker :— The discussion must be relevant to the Bill on hand.

Sri Pillalamarri Venkateswarlu:— Quite relevant. దీనిలో 11 మంది సభ్యులు వుంటారు. యిందులో ముగ్గురు శాసనసభ్యులు వుంటారు.

Mr. Speaker :— The hon. Member is saying that the Act itself should be turned down and should be replaced by another Act. If that is the purpose for which the time is taken I cannot allow it.

Sri Pillalamarri Venkateswarlu :— 2 నిమిషాలు time యిచ్చినట్లైతే ఎట్లా relevant గా వుంటుందో తెలుస్తుంది.

Mr. Speaker :— All this will come in the course of the budget discussion.

Sri Pillalamarri Venkateswarlu :— బిల్లులోవుండే provisions మీదనే మాట్లాడాలనుకున్నాను. యీ బిల్లును amend చేసి

Sri Pillalamarri Venkateswalu] [5th March 1954

చట్టాన్ని తీసుకురావలసిన అవసరముంది. Select Committee ని వేసినంత మాత్రాన పూర్తిగా తృప్తిపడినామనికాదు. అనేక కారణాలవల్ల తాత్కాలికంగా అంగీకరించవలసివచ్చింది. Act ను amend చేసి బిల్లు తీసుకవస్తే Act లోని Trustee లను రద్దు చేయవలసివస్తుంది. తిరిగి Trustees ను ఏర్పాటు చేయవలసివస్తుంది. యీ ట్రస్టీస్‌లో democratic element అనేది వుంది. పంచాయితీ బోర్డులలో democracy వున్నది కాబట్టి పెట్టుమన్నారు ప్రకాశం పంతులుగారు. యీ Trustees విషయములోకూడా democratic పద్ధతిమీద జరుగవలసి యున్నది.

అసలు Religious Endowment Act ను పూర్తిగా మార్చవలసిన అవుసరంవున్నది. తిరుపతి దేవస్థానం విషయములో అక్కడ డబ్బు దూబారాగా ఖర్చుఅగుచున్నది. తిరణాలకు, ఉత్సవాలకు తదితరమైన వాటికి చాలాఖర్చులు అగుచున్నవి. దానినిగురించి రిపోర్టులేదు. యీ రోజున మనము యీ Amendments చర్చిస్తున్నాము. ఇది Select Committee Report లో చర్చింపబడినప్పటికే ప్రధానమైన రెండు విషయాలు దృష్టిలో పెట్టుకోవాలి. తిరుపతి దేవస్థానం కమిటీని వేసేటప్పుడు, అందులో 3 గురు శాసనసభ్యులు వుండాలని Select Committee అన్నప్పుడు మేము 5 గురు శాసన సభ్యులు వుండాలని అన్నాము. రాజీగా చివరకు ముగ్గురు శాసనసభ్యులను అంగీకరించాము. శాసన సభ్యులలో ఎన్నికలు వారినే ఆ కమిటిలోవేస్తే బాగుంటుందని మా అభిప్రాయము. ఇప్పుడు Select Committee ఏ విధంగా సభ్యులను ఎన్నుకుంటుందో; ఆ విధంగానే ఈ ఎన్నికలు జరిపి, తిరుమల దేవస్థానం కమిటీకే యీ సభనుండి 3 గ్గురు సభ్యులనువేయటం బాగుంటుంది. ఆ విధంగా సెలక్టు కమిటీలో ఏర్పాటుచేస్తే బాగుంటుందని నా అభిప్రాయము. ప్రజాస్వామ్య అభిప్రాయములను ప్రతిబింబింపచేయటం అవుసరం. దీనినిగురించి పంచాయితీబోర్డు ప్రెసిడెంట్లను, తదితర ప్రతినిధులను వేయటానికి చట్టం అడ్డువస్తే ఒక rule ను ఏర్పాటుచేస్తే బాగుంటుంది. అదికూడా బాగా ఆలోచించి తగినవిధంగా assurance వెంటనే యివ్వవలెనని కోరుతూ ముగిస్తున్నాను.

The Hon. Sri T. Viswanatham :— సమగ్రమైన శాసనము తీసుకుంటారా లేదా అంటములో-నాకు, సమగ్రమైన శాసనము తీసుకొని రావలసివున్నదని, తోస్తున్నది. దీనిని గురించి, కొద్దికాలములో, తీసుకుంటాము. ఈ Select Committee లో రెండు Points. ఈ రెండు చాలా ముఖ్యావసరము. ఏప్రియల్ నెలలోనే యీ బిల్లు Pass కావలసిన అగత్యంవుంది. ఇవ్వాళ సుప్రీం కోర్టునుండి ఒక Decision వచ్చింది. అది మార్పు చేయకపోతే-కమీషనరులకు, అసిస్టెంట్ కమీషనరులకు జీతాలు యివ్వడానికి వీలులేక యిబ్బందివస్తుంది. తరువాత సమగ్రమైన శాసనము తీసుకొనివస్తాము. శాసనసభ్యులలో ముగ్గురిని కమిటిలో వేస్తామని అనుకున్నాము. మీరు చెప్పినదంతా దృష్టిలోవుంచుకొని ఏర్పాటుచేయటానికి ప్రయత్నిస్తాము. ఇవన్నీ వీలువెంట త్వరలోనే జరుగుతవి. ఏమీ ఆలస్యం జరుగదు. మనకు ప్రస్తుతమున్న పరిస్థితుల కనుగుణంగా, చేసుకోవటం తప్ప, మరేమీగాదు. April నాటికి, అంతా అవుతుంది. కాబట్టి యీ Bill ను అమలుపర్చవలసినదిగా కోరుచున్నాను.

Sri Pillalamarri Venkateswarlu :— ఇప్పుడున్న ట్రస్టీలే యింకా వుంటారని అనుమానంవేస్తున్నది. ఇందువల్ల చాలాయిబ్బందులు ఏర్పడుతాయి. కాబట్టి తగువిధంగా ఏర్పాట్లు చేయమని కోరుతున్నాను.

The Hon. Sri T. Viswanatham:—వీలయినంతవరకు తగిన విధంగానే ఏర్పాట్లు చేస్తాము.

Sri S. Vemayya :— ఈ బిల్లు Select Committee లో సవరణకు తిరిగి వచ్చినప్పుడు Amendments యివ్వటానికి నాకు వ్యవధిలేకుండాపోయింది. సెలక్టు కమిటిలో నేను లేకపోవడము నా దురదృష్టం, అందువల్ల నేను వాటినిగురించి oral గా amendments చేస్తున్నాను. వాటినిగూడ జతపర్చవలెనని నా వుద్దేశ్యము. నేను అప్పుడు రాలేదు గనుక ఇక్కడ చెప్పుకొనుచున్నాను.

Mr. Speaker :— This can be considered when the relevant clause is taken up.

[5th March 1954

Mr. Speaker :— This can be considered when the relevant clause is taken up- The Question is :

> "That the Madras Hindu Religious and Charitable Endowments (Andhra Amendment) Bill, 1954, as amended by the Select Committee, be taken into consideration"

The motion was carried.

Mr. Speaker:—

I will now take up the Bill clause by clause.

Clause 2.

Mr. Speaker :— The motion is :

That clause 2 do stand part of the Bill.

The clause is before the House. There are no amendments. I take it that the sense of the House is that the clause do stand part of the Bill.

Sri Pillalamarri Venkateswarlu:-On a point of order అధ్యక్షా, ఇవి సాధారణంగా రికార్డ్సులోకి పోతవిగనుక Members వద్దనుండి "Ayes" or "Noes" అనేది తీసుకోవటం మంచిది.

Mr. Speaker :— When I say that I take it as the sense of the House it is as good as taking voice vote.

The question is :

That clause 2 do stand part of the Bill.

The motion was carried.

Clause 3.

Mr. Speaker : The question is :

That clause 3 do stand part of the Bill.

The motion was carried.

Mr. Speaker : Clause 4 has been removed.

Clause 5

Mr. Speaker : The question is ;

That clause 5 do stand part of the Bill.

The motion was carried.

Clause 6

The Hon. Sri T. Viswanatham :— అధ్యక్షా, ఇవి కూడా నున్నా Select Committee లో ఆలోచించబడింది. ఇప్పుడు వేమయ్య ఇందులో కొంతమంది Schedule Caste Members కూడ ఉండ వలెనని అంటున్నారు. అసలు ఈ సభ్యులయొక్క సంఖ్యను 5 నుంచి 11 చేయడంలో ఇటువంటి సలహాలు ఇవ్వడం వల్లనే ఆ విధంగా 11 మందికి పెంచడం జరిగింది. మీరుచెప్పింది తప్పకుండా దృష్టిలో పెట్టుకోబడును. కనుక ఈ సవరణ అవసరంలేదని మనవి చేస్తున్నాను.

Sri S. Vemayya :— Sir, I move :

Add the following after the words 'eleven persons' 'including not less than 2 persons belonging to scheduled castes'.

అధ్యక్షా, ఇందులో "not exceeding 11 persons" అన్న తరువాత, 'including not less than two Members belonging to schedule castes" అని, తరువాత "of whom three shall be Members of the Andhra Legislature" అన్న తరువాత 'including a Member of scheduled castes' అని ఉండే టట్లు సవరించవలసిందని కోరుతున్నాను. Untouchables ను నిషేధించకుండా ఉండుటకు వారికి representation ఉండుట అత్యవసరము కనుక ఈ చిన్న సవరణను అంగీకరిస్తారని ప్రభుత్వమును కోరుచున్నాను.

The Hon. Sri T. Viswanatham :— అధ్యక్షా, ఈ రోజు అగస్మాత్తుగా ఈ సవరణ తీసుకురావడమంటే, దీనిని మార్చడం కష్టంగా ఉంటుంది. ఈ 11 మందిలో తప్పకుండా Scheduled Castes కు representation ఇచ్చేటట్లు చూస్తామని వారికి హామీఇస్తున్నాను. వారి సూచన తప్పకుండా దృష్టిలో పెట్టుకోబడునని మనవిచేస్తున్నాను.

Sri G. Bapanayya :— ఆ విధంగా బిల్లును సవరించడానికి ఏమి అభ్యంతరము.

The Hon. Sri T. Viswanatham :— ఇంత ఆలస్యంగా సవరణ తీసుకొనివస్తే మార్పుచేయడం కష్టము. అందుకని మనవి చేస్తున్నాను.

5th March 1954]

Mr. Speaker :— Shall I take it that the amendment is not pressed.

Sri S. Vemiah :— I am pressing the amendment.

Mr. Speaker :— It must be seconded.

Sri G. Bapanayya :— I second it.

Sri V. Chidanandam :— అధ్యక్షా, ఈ ముగ్గురిలో హరిజనులు ఉంటారా లేదా? ఈ సవరణ ఇచ్చినవారియొక్క అభిప్రాయాన్ని వివరంగా తెలుసుకోవలసిన అవసరమున్నది.

The Hon. Sri T. Viswanatham :— అధ్యక్షా, అట్లయితే ఈ క్లాజు కొంచెము దిద్దుకోవలసివస్తుందని అనుకొంటున్నాను.

> " not exceeding eleven persons of whom three shall be Members of the Andhra Legislature and one shall be a Harijan"
> అని అంటే బాగుంటుందనుకొంటాను.

Sri V. Chidanandam :— I suggest that the Scheduled castes, tribes, and Harijans, all these should be considered in this matter.

The Hon. Sri T. Viswanatham:— మీరునన్ను force చేస్తున్నారు గనుక consider చేస్తున్నాను. ఇది Select Committee లో నైనా చెప్పకపోయారు. కనుక, "and one shall belong to Harijans and Scheduled Castes" అని వ్రాయమన్నారా?

Sri M. Hanumantha Rao :— అధ్యక్షా, అసలు విషయమేమిటంటే, ఇదివరకు ఆచరణలో, untouchables అనబడేవాళ్లు, హరిజనులు. వీరికి దేవాలయాలలో ప్రవేశించడానికి హక్కులేకుండా ఉన్నది. అది పనికిరాదు. అటువంటి అనాచారాన్ని నిషేధించినా ఆచరణలో వారికి ప్రవేశములేదు. వారి హక్కును safeguard చేయడానికి ప్రాతినిధ్యం ఇందులో వీరికి ఉండాలనే సవరణను ఒక సభ్యుడు తీసుకువచ్చాడు. హరిజనులకు ప్రాతినిధ్యం ఇవ్వాలి. కాబట్టి మిత్రులు మళ్ళీ

Sri M. Hanumantha Rao] [5th March 1954

మెట్ర్యాలు తరగతులు అని ప్రోటీ పెట్టకుండా దీనిని stress చేయకుంటే, ఒక హరిజనుడు ఉండాలనే ప్రతిపాదనను అంగీకరిస్తే సరిపోతుంది.

The Hon. Sri T. Viswanatham :— "and one shall be a Member belonging to scheduled caste"అని add చేస్తే, అందరికీ అంగీకారంగా ఉంటుందని అనుకొంటాను. Constitution లోగూడా ఈ పదమే ఎక్కువగా వాడబడింది. అట్లుగాక "Harijan" అన్నట్లయితే, హరిజనులకే ప్రత్యేకించినట్లు అవుతుంది. కనుక "and one shall be a member belonging to a scheduled caste" అని add చేస్తాము. ఇది Constitution లో ఉన్నమాట. ఈ సవరణను యావన్మంది అంగీకరించవలెనని, ప్రత్యేకంగా వేమయ్యగారిని ప్రార్థిస్తున్నాను.

I move:

Add the following after the words 'Andhra Legislature':

'and one shall be a member belonging to the scheduled caste'.

Mr. Speaker: The questions is :— Add the following after the words 'Andhra Legislature':

'and one shall be a member belonging to the scheduled caste'.

The motion was carried and the amendment made.

Mr. Speaker: The question is :— That clause 6, as amended, do stand part of the Bill.

The motion was carried.

Clause 7

Sri Vavilala Gopalakrishniah:—Sir, I want to move my amendment.

ఇందులో Clause 7 కు యీ క్రింది సవరణను ప్రతిపాదిస్తున్నాను. అదేమిటంటే-

1. Renumber clause 7 as clause 7 (1) and insert the following :

Sri Vavilala Gopalakrishnaiah] [5th March 1954

(ii) after section 99 of the Principal Act, as amended by this Act, insert the following new section:

"99-A. Administration and governance of properties:

(1) The Government may appoint officers for imparting technical advice and directive from time to time to temples, maths and charitable institutions and endowments, in regard to the improvement of their properties and the enlargement of their revenues, including measures such as the intensification and the extension of cultivation to secure increase in food and other economic crops and products and frame rules and standing orders for the purpose with penal provision for wilful failure, negligence and disobedience of such orders and directively.

(2) The Government may institute steps (a) for bringing together all or any of the religious institutions and endowments in their efforts to achieve common religious or secular purposes; and (b) for bringing together the authorities of the institutions and endowments, and the officers of Government ensuring prompt attention to such religious or secular problems and for the execution of those national schemes of the Government in which the religious institutions or endowments are brought to take part.

(3) The Government may create suitable machinery to deal with the preservation, conservation, maintenance, management, improvement, inspection of the antiquities, architecture, curious, sculptures, inscriptions, archaeological materials, sites and other national materials belonging to the religious institutions and endowments on a scientific basis with the assistance of a duly quali-

fied expert having knowledge on traditional lines of the temple art and architecture and the principles of Archaeological Survey of India and may frame rules for the constitution and working of the said machinery as a co-ordinating and liaison authority between the State, the Central Government, the Archaeological Survey of India, the Museums, the Universities and other technical specialists or departments on one side and the authorities of the religious and charitable endowments on the other.

(4) The State Government may make rules (i) for fixing the pay, honorarium, fees, allowances, etc., payable to and for defining the functions of the experts and the staff of the said machinery; and (2) for yearly survey of the properties periodicial inspection, maintenance of registers, accounts, guide books and other publications of the reli-, gious institutions and endowments by the machinery referred to in sub-section (3)."

Mr. Speaker :— How is this an amendment to the Bill before the House? It is an amendment to the original Act and the amendment of the Hon. Member should be brought in as an amending Bill.

It cannot be treated as an amendment to the Bill now before the House.

Sri Vavilala Gopalakrishnaiah :-అధ్యక్షా, ఇందులోవున్న సమాచార మేమిటంటే, Administration గురించి సరిగా నడపడానికి అసలు ఒక Bill తీసుకొని వచ్చారు. దానిలో ఒక శెక్షను administration గురించిన clause కు ఒక amendment ను move చేశాను.

Mr. Speaker :— He must bring in a separate Bill.

Sri Vavilala Gopalakrishnaiah:- ఇటువంటి క్లాజు ఏమైనా చేర్చుతారా ?

5th March 1954]

The Hon. Sri T. Viswanatham :— గోపాలకృష్ణయ్యగారు చెబుతున్నారుగాని, అది relevant కాదండి.

Sri Vavilala Gopalakrishnaiah :—ఇటువంటి క్లాజు తరువాతనైనా చేర్చుతారా ?

Mr. Speaker:— All this is not relevant. The amendment is ruled out of order. The question is :

That Clause 7 do stand part of the Bill.

The motion was carried.

Clause 8.

Mr. Speaker :—The question is :

That clause 8 do stand part of the Bill.

The motion was carried.

Clause 9.

Sri T. Lakshminarayana Reddi:— I move: That the following be added:

"The trustees so constituted under clause 9 (3) shall include the President and Vice-President or any other representatives of the Panchayat Boards in that area."

The Hon. Sri T. Viswanatham:— ఇది ట్రాన్సిషనల్ ప్రొవిషనండి. Transitional Provisions లో లేనిదానికి amendment ఎట్లా పెడుతామండి ? ఈ Provisions అన్నియు Select Committee stageలో discuss చేయబడ్డవే. ఈ Sub Clause క్రింద Area Cmmittees ను reconstitute చేసేటప్పుడు, యిప్పుడువున్న వాళ్ళందరు Select Committeeలోవున్నారు. అందులో శ్రీవెంకటేశ్వర్లుగారుగూడ వున్నారు. మధ్య administrationలో lacuna లేకుండా వెంటనే వున్నవాటినన్నిటిని మరల reconstitute చేసుకోవడమే అవుతుంది. ఆరవ క్లాజులోను యాక్టుకు సంబంధించిన reconstitution యీ బిల్లులోవున్నది. అందుచేత దీనికి వేరే amendment రావడం కష్టం. ఇది Transitional Provision కాబట్టి, యీ Boards ప్రత్యేకంగా reconstitute చేసు

కోవాలి. ఆరవక్లాజుక్రింద యీ బోర్డులో మొత్తం 11 మంది వుంటారు. ఇందులో ముగ్గురు శాసనసభ్యులూ, ఒకరు Scheduled casteకు చెందిన వారు వుంటారు. అని ఆవిధంగా వుండాలని తేల్చి వ్రాసుచేశాము. అందువల్ల నేను మనవిచేసేది యేమిటంటే, అసలు అది సవరణగా రావడమే కష్టం అంటున్నాను. మొత్తంమీద ఈ యాక్టుఅంత సమగ్రంగా పరిశీలించి, అన్ని Trust Boards లో వున్నటువంటివారు వుండవచ్చునా, లేదా అని ఆలోచించుకోవచ్చును. మేము ఒక చోట యిది పెట్టినట్లైతే, అసలు యీ విషయం strict గా ఆలోచిస్తే, యీ amendment ultravires అనే/అంటాను. ఇప్పుడు యిది చర్చించటానికి వీలులేదు. అందువల్ల గోపాలకృష్ణయ్యగారిని వారి amendment ను యిప్పుడు press చేయవద్దని ప్రార్థిస్తున్నాను.

Sri Pillalamarri Venkateswarlu:—ఈ amendment ను తరువాత తీసుకోవచ్చు. ఇప్పుడు ఆరవక్లాజు వ్రాసుచేశాము కాబట్టి ఈ amendment ను గురించి యిప్పుడు చర్చించటానికి వీలులేదని మంత్రిగారు అంటున్నారు. 9-వ క్లాజులో వాళ్ళ term of office ఎంతవుండాలి, అనేది తీసుకొనివచ్చి నిర్ణయించాలి. ఆ term యింత వుండాలనిఅంటే, యీ trust boards ఏలాగున reconstitute కావాలి అనేదానిమీద యీ amendment వుంది. Term ఎంతవుండాలో నిర్ణయించి వ్రాసుచేసిన తరువాత trustees ను వేయాలని వుద్దేశ్యముతో ప్రభుత్వం పాటుపడడంలేదు. అందువల్ల నా amendment ను accept చేస్తారో లేదో అని ఆలోచిస్తున్నాను. అందుచేత యీ amendment quite in order అని అనుకుంటున్నాను. దీన్ని merits మీద తీసుకోటానికి ఆలోచించమని మీకు విజ్ఞప్తిచేస్తున్నాను.

The Hon. Sri T. Viswanatham:— వారు యిచ్చిన amendment "quite out of order" అని గట్టిగా చెప్పగలను. అందులో నేను మనవిచేసేది యేమిటంటే, ఈ transitional provisions passఅయితే పంచాయితీబోర్డు ప్రెసిడెంట్లు, university members లోకల్ బోర్డు మెంబర్లను యేవిధంగా వేస్తున్నామో, ఆ విధంగానే

Sri T. Viswanatham] [5th March 1954

యీ Trust boards లో కూడా వేయాలని అంటున్నారు. అందువల్ల యీ యాక్టును సమగ్రంగా తీసుకొని వచ్చినప్పుడు ఆలోచించవచ్చును. ఇప్పుడు ఇదిఒక పెద్దప్రశ్న. ఒక సంస్థను సంబంధించినదికాదు. అనేక సంస్థలకు సంబంధించినది. అందువల్ల యిది ఒక policy క్రింద ఆలోచించుకోవచ్చునని మనవి చేస్తున్నాను. అందుచేత యిప్పుడు యీ amendment మీద law point యేమియు ఎత్తకుండానే దీన్ని యిప్పుడు press చేయవద్దని వారిని ప్రార్థిస్తున్నాను.

Sri Vavilala Gopalakrishnaiah:— ఇప్పుడు ఒకవిషయం మాత్రం ఆర్థికమంత్రిగారు చెప్పలేదు. అదేమిటంటే, యిప్పుడు Trust Boards members యొక్క term of office lapse అయ్యేటటువంటివన్ని, terminate కాబోయేటటువంటివన్ని boards సాధ్యమైనంత వరకు ఏమాత్రము ఆలస్యము కాకుండా "almost instantaneous" గాను "simultaneous" గాను వుండేటటువంటివి, తిరిగి reconstitute కావాలి అని స్పష్టపరచలేదు. ఇప్పుడు తిరుపతి తిరుమలై దేవస్థానం ట్రస్టుబోర్డు reconstitute చేసే సందర్భము సెలెక్టు కమిటీలో వచ్చినప్పుడు అది reconstitute చేస్తానని విశ్వనాథంగారు హామీయిచ్చారు. అందుమీద Select Committee వారు అంగీకరించారు. కాబట్టి యీ దేవస్థానంబోర్డు reconstitute చేసేటప్పుడు సభ్యుల కోరికప్రకారం బోర్డుమెంబర్లను ఏర్పాటు చేస్తానని విశ్వనాథం గారు assurance యివ్వాలని కోరుతున్నాను.

The Hon. Sri T. Viswanatham:— ఆ assurance విషయమే నేను యిప్పుడు చెప్పుతున్నాను. అందుచేత, యిప్పుడు శ్రీ T. లక్ష్మీనారాయణరెడ్డిగారు చేసిన ప్రసంగం తీసుకురావద్దని నేను చెప్పుతున్నాను. ఈ బిల్లు ప్యాసుఅయిన 48 గంటలలో, reconstitution orders pass చేయిస్తానని మీకు assurance యిస్తున్నాను.

Mr. Speaker: The question is:

That clause 9 do stand part of the Bill.

The motion was carried.

Clause 1.

Mr. Speaker: The question is:

Mr. Speaker] [5th March 1954

That clause 1 do stand part of the Bill.

The motion was carried.

Preamble.

Mr. Speaker : The question is :

That Preamble do stand part of the Bill.

The motion was carried.

The Hon. Sri T. Viswanatham : I move :

That the Madras Hindu Religious and Charitable Endowments (Andhra Amendment) Bill, 1954, be passed into law.

Sri Vavilala Gopalakrishnaiah :—

అధ్యక్షా, ఈ బిల్లు యీ రూపంలో తీసుకు రావడానికి మేమంతా అంగీకరిస్తున్నాము. కాని యిప్పుడు ప్రధానంగా వుండేది యేమిటంటే, అనేక చోట్ల చాలవిధాలుగా mal administration జరుగుతున్నది. ఇందుకు ఒక చిన్న వుదాహరణ చెప్పుతున్నాను. నందికోట్కూరు తాలూకాలో చిరవూరు గ్రామంలో రెండు దేవాలయాలు వున్నవి. దానికి రెండువందల యెకరాల పొలం వున్నది. రెండు నెలలనుండి ఆ దేవాలయములో నిత్య దీపారాధన జరుగుటలేదు. అది ట్రస్టియే స్టేటుమెంటు యిచ్చారు. ఆ దేవాలయాలకు గవర్నమెంటు ట్రస్టీలు వున్నా కాని, ఆ విధంగా దేవాలయాలలో దీపారాధన చేయకుండావుంటే, గవర్నమెంటువారు జోక్యం కలుగజేసుకోవటంలేదు. ఈ విధంగా చాలా దేవాలయాలలో నిత్య దీపారాధన జరుగుటలేదు. పైగా ఆలాగు నిత్య దీపారాధన జరుపుటకు, ఆ దేవాలయాలకు పొలమువుంది. దానిపై ఆదాయంవస్తోంది. కాని వచ్చే ఆదాయం దేవాలయాధికారుల ఖర్చుక్రింద బోతున్నది. దేవుడి వుపయోగం జరుగుటలేదు. కాబట్టి యిలాంటి వుదహారణ చెప్పాను. ఇంకా యిటువంటి వుదాహరణలు చాలా వున్నాయి. అక్కడ జరిగేది యేమిటంటే, ఆస్తిని యితరులు వాడుకోవడము, లేదా ధర్మకర్తలు వాళ్ళ స్వంతఖర్చులకు వుపయోగించుకోవడం, జరుగుచున్నది. దానివల్ల ఆ దేవాలయాల యొక్క పడిపోయిన గోడలు కట్టడానికి డబ్బు లేకపోయినందున, ఆ గోడలు కట్టకుండా నిలిచిపోయినవి. అందువల్ల ప్రభుత్వ విధానముకూడా చెప్పి వుంటే చాలబాగా వుపయోగం వుంటుంది. ఈబిల్లులో ఒక ప్రధానమైన

Sri Vavilala Gopalakrishnaiah] [5th March 1954

clause వుంది. అందులో యిప్పుడున్నదానిని తీసివేసి, ఆ technical point వేస్తామన్నారు. ఇప్పుడు యితర మిత్రులు చెప్పినట్లు యీ పేరుతో యిప్పుడు వున్నవారిని మొత్తంగా తీసివేస్తారేమో, వాళ్ళను తీసివేయవద్దు. కావాలంటే వాళ్ళను restore చేయాలి. తమ స్వప్రయోజనాలకని చెప్పి, యిప్పుడువున్న వారినికూడా తీసివేయడం జరగవచ్చు. కాబట్టి యిటువంటి mal administration మార్చడానికి ప్రయత్నము చేస్తారా ? లేక, mal administration వున్నాకాని, technical గా యిది సాగించుదామనే అభిప్రాయంతో వుంటారా? దేవాలయాలకు వచ్చే ఆదాయంలో చాలా మొత్తం ఖర్చుఅవుతోంది. ఈ ఆదాయాలు చాల విధాలుగా దుర్వినియోగం అవుతున్నవి. ఈ వచ్చేఆదాయాలన్నికూడా అక్కడ వున్న అధికారులకు, ధర్మకర్తలకు వాళ్ళ స్వంతఖర్చులకు సరిపోతోంది. మిగిలేది యేమీలేదు. ఆ విధంగావున్న దేవాలయాలు నాకు కొన్ని తెలుసు. వాటి విషయంలో జరుగుతున్నవి వాళ్ళ వాళ్ళకు దాని పైన ఖర్చు అది వసూలుచేసే ఖర్చు, మరి యితరఖర్చులు అన్నికలిపి, ఆ సంవత్సరము వచ్చేఆదాయానికి ఖర్చులు సరిపోతున్నది. Endowment officers కు కావలసిన డబ్బుకు సరిపోయే ఆదాయము వచ్చే దేవస్థానాలు వాటినిగురించిన instances అనేకం వున్నాయి. కాబట్టి శ్రీ విశ్వనాథం గారు ఒకచోట చెప్పినట్లు ఆంధ్రదేశంలో వుండే దేవాదాయాల, ధర్మదాయాలమీద వచ్చే రాబడినంతా pool up చేసి వాటన్నిటి మొత్తమును రాష్ట్రం అంతటికి వినియోగించేస్తే చాలా బాగుంటుంది. దేవాదాయాల endowment సంగతి నాకు తెలుసు. గుంటూరుజిల్లాలో ఒకచోట ఒక అనాథశరణాలయం గుర్రం వీరారెడ్డి, గోపాలకృష్ణారెడ్డి అనేవారు 1921వ సంవత్సరమునుండి నడుపుతున్నారు. దానికి 750 యెకరాల భూమివున్నది. ఇప్పటికీ వారు ట్రస్టీలుగావున్నారు. వారు 15 సంవత్సరములనుండి 14 గురు బాల బాలికలతో ఒక elementary school ను నడుపుతున్నారు. అందులో ఆ బాలికలుతప్ప యెవ్వరూలేరు. దానిపై గవర్నమెంటు విచారణకూడా జరిగింది. ఆ ట్రస్టీలు వారు చాలా అప్పులపాలయ్యామని, అందువల్ల వారికున్న పొలం కొంత అమ్ముకొనుటకు permission యివ్వమన్నారు. కొంతఅమ్మారు, ఎందుకయ్యా యిన్ని అప్పులు అయ్యాయి, మీరు చేసినపని యేమిటి అని అడుగుతే, మేము 1921 నుంచి దీనికి ట్రస్టీలుగా వున్నాము. అందువల్ల చాలా అప్పులు అయినవని

అంటారు. ఇపుడు అదృష్టవశాత్తు ఒక హైస్కూలుకూడా నడుపుతున్నారు. ఇట్లాంటి endowments యింకా చాలావున్నాయి. కనుక వాటి నన్నింటిని ప్రభుత్వ అజమాయిషీ చేయడానికి తీసుకొని, సక్రమంగా నడిచేటట్లు తీసుకు రాగల్గిననాడే యీ Endowments Bill సక్రమంగా వుపయోగపడుతుందికాని, దేవుడిమీద నమ్మకంవున్నా లేకపోయినా ఫలహారాలు తినడానికి, supplies పొందడానికి తమవారిని వుద్యోగాలలో appoint చేయడానికి వారికి యిష్టమైనవారిని అటువంటి వారిని రేపు రాబోయే area committees లో వేస్తే సక్రమ పరిపాలన నడవదు. mal-administration పోదు. ఇంతకుముందు అటువంటి వారిని వేయటంజరిగింది. మా జిల్లాలోసంగతి నాకు తెలుసు. అందులో వున్న members కూడా తెలుసు. ఇట్లా చాలా జరుగుతున్నవి. అందుచేత వీటినన్నింటినీ సమగ్రంగా పరిశీలనచేస్తారా? ఈ mal administration పోయేటట్లుచేస్తారా? దేవాదాయాల, ధర్మాదాయాల డబ్బును యీ నడుమ వారు కాజేయకుండా వుండేటట్లు ఈసంస్థలను తమ స్వార్థాల కుపయోగించుకోకుండా యేదేనాపద్ధతి అమలుజరుపుతారా? ఎందుకంటే, యీ మధ్య తిరుమలై తిరుపతి దేవస్థానంలో నిజంగా జరిగిన ఒక సంఘటన యిప్పుడు తెలిసింది. ఆ దేవస్థానంవారు మంచి నెయ్యి మంచి ఖరీదుపెట్టి కొన్నారు. కొన్న మూడు రోజులుకే అది Health Inspector పట్టుకొన్నారు. ఆ నెయ్యిలో adulteration వుందా లేదా అది తెలుసుకొనుటకు పరిశీలనకు పంపించారు. ఆ క్రిందటిరోజునవున్న నెయ్యి, ఆ మరుచటి రోజుకు నూటికి 80 పాళ్ళు adulteration (కల్తీ) వున్నదని తెలియవచ్చింది. ఇదంతా నేను యెందుకు చెప్పున్నానంటే, మీకు యిటువంటివాటిలో శ్రీ వెంకటేశ్వరుల మహాత్మ్యం యేమిటో వివరించి చెప్పున్నాను. కాబట్టి వీటినన్నింటినీ సమగ్రంగా ఆలోచించి యీ mal administration చేసే trustees ను తీసివేస్తే బాగుంటుంది. కాని యీ trustees పోయి, యింకో trustees వచ్చారనుకుంటే, వారుకూడా కంచే చేనును మేసే పరిస్థితులలోవుంటే యింక చెప్పవలసినదిలేదు. అటువంటి Commitee మెంబర్లు ఆ Executive Officer గత 15 సంవత్సరములనుండి యిందులోవున్నారు. ఆయనవుంటే నాకేమీ అభ్యంతరములేదు. ఆయన యింకొక వెయ్యిసంవత్సరములు వుంటే మంచిది. అయినప్పటికీ వాళ్లు చేసే administration మా

Sri Vavilala Gopalakrishnaiah] [5th March 1954

త్రమే enquiry చేయాలని వాళ్లు నూనె, నెయ్యి తినకుండా వుండేటట్లు చెయ్యమని అంటున్నాను. మంచి administration కావాలంటే, యిదివరకు పెట్టినవారికి administration లో విశ్వాసములేదు. కాబట్టి వారిమీద enquiry చేసి తగినచర్య తీసుకోవాలి. అందుచేత దాని ప్రకారము ఆలోచించినట్లయితే మేము సెలెక్టు కమిటీలో సూచించిన ప్రకారముగా, దానిమీద ఒక హామీ యిచ్చినట్లయితే మేము యీ Clause ను అంగీకరిస్తామని చెప్తున్నాను. కాబట్టి యీవిధంగా యిప్పుడు యీ క్లాజును మారిస్తే అంగీకరిస్తాము కాని, లేకపోతే, అంగీకరించడానికి వీలు లేదు. రాష్ట్రం మొత్తంలోని ధర్మాదాయాల, దేవాదాయాల రాబడి నంతా pool చేసి, మీరు ఆ తరువాత యీ administration ను యే విధంగా నడపాలి అనే విషయాలను ఆలోచించి, జవాబు చెప్తే, మాకు దానిపై ఆలోచించవలసిన అవసరంవుంది. అందువల్ల యిట్టి పరిస్థితులలో యీ Committees లో యిప్పటికంటె ప్రజా ప్రాతినిధ్యం యెక్కువగా చేసేటందుకు general గా వొప్పుకుంటే, యీ clause ను వొప్పుకునేందుకు మాకేమీ అభ్యంతరం లేదు. అందువల్ల యీ విషయాన్ని సమగ్రంగా ఆలోచించవలసివుందని మా అభిప్రాయమును స్పష్టంగా చెప్తున్నాను.

* Sri B. Sankarayya:— ఈ విషయంలో నేను కొన్ని amendments యిచ్చాను. యీ బిల్లును బలపరుస్తూ, నేను కొన్ని విషయాలు చెప్పదలచాను. trustees నియామకంలో యిదివరకు పదవులలోవుండి అవినీతిపరులైనవారిని నియమించారు. బిల్లు అనులులోకివచ్చిన తరువాత, మరల ధర్మకర్తలుగా అలాంటివారిని నియమించమని హామీ ఇవ్వలేదు. ప్రజలకు ప్రాతినిధ్యము వహించేవారు ట్రస్టీలుగాఉండే అవకాశము యేమాత్రములేదు. కాబట్టి, యిప్పుడు ట్రస్టీల నియమించే విధానంలో, మార్పు రావలసిన అవసరము ఉన్నది. డబ్బు తినేవారిని తిరిగి ట్రస్టీలుగా నియమించకుండా చూడాలి. ఇప్పుడువున్నవారిలో, కొంతమంది యిదివరలో వుద్యోగాలలోవుండి చెడ్డనడవడిక కారణంగా రివర్టు చేయబడిన కారణంచేత, వారు తమ పదవులకు resignation యిచ్చినవారిని ట్రస్టీలుగా వేశారు. కాబట్టి యిప్పుడు administration లో democratic principle అనేదిలేకుండా అది తలక్రిందులుగా మారుస్తామంటే వీలులేదు. అవినీతిపరులు ధర్మకర్తలుగా వున్నందువల్ల mal administration

Sri B. Sankarayya] [5th March 1954

జరుగుచున్నది. మంచి నడవడిక కలవారని ప్రజలు కోరినప్పుడు, ఆ ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా అవినీతిపరులను ట్రస్టీలుగా వేయటం జరిగింది కాబట్టి అటువంటి వారిని తొలగించి ప్రజలు కోరినవారిని వేయాలి.

అప్పుడు ధర్మాదాయ, దేవాదాయాలు సద్వినియోగపర్చడానికి అవకాశం కలుగుతుంది. ఇప్పుడు ఆ ఆదాయాలు యే కొద్దిమంది వ్యక్తుల స్వలాభాలకో, స్వప్రయోజనాలకో దుర్వినియోగపడుతున్నవి. అందువల్ల యీ విషయంలో అంతా సమగ్రంగా పరిశీలించి, సక్రమ విధానం అవలంభించాలి.

* Sri K. Krishna Rao :— అధ్యక్షా !

ఈ బిల్లులో మొదటిసారిగా, charitable endowments గూర్చి, ప్రభుత్వం అజమాయిషీ చెయ్యడానికి, అధికారం యివ్వబడింది. దేశంలో చాలా charitable endowments లో జరుగుతున్న, mal administrationనిరోధించేందుకు ప్రభుత్వంచర్యతీసుకోవాలి. కొన్ని Charitable Endowments లోను, Churchesలోను, కొంతమంది trustees వాటి ఆదాయాన్ని చేజిక్కించుకొని, వాటిని mismanage చేయడం జరుగుతోంది. మన దేశంలో వున్న American Missions, యితర Foreign Missions కొన్ని ఆస్తులు, కల్గివున్నాయి. మన దేశంలో 1947 ఆగష్టు తర్వాత, యీ Missions యొక్క ఆస్థిని అమ్మేశారు. బంగళాలు, ఖాళీభూములు అమ్మి ఆ డబ్బును, అమెరికాకు, యితర దేశాలకు పంపి వేస్తున్నారు. యీ విధంగావున్న church ఆస్తులు అమ్మకూడదని అక్కడవున్న క్రిష్టియన్లు, తమ అసమ్మతిని తెలిపినా, యీ విధమైన, sales ను అరికట్టబడలేదు. యిది ఎక్కువగా, ఒంగోలు, నెల్లూరు ప్రాంతాలలో, కనుపిస్తున్నాయి. యింతేకాదు, యీవిధంగా యీ ఆస్తులు అమ్ముతూంటే, దానిని, వ్యతిరేకించిన, మన హైందవ, క్రిష్టియన్లను Churches లోనికి, రానివ్వడంలేదు. కొన్ని కొన్ని churches లోకి బీద ప్రజలగు Christians ను రానివ్వడంలేదు. అక్కడ వారు చాలా అన్యాయంగా వ్యవహరిస్తున్నారు. అందుచేత ఈ Churches, Missions మొదలైన Charitable Endowments ను అన్నిటిని గవర్నమెంట్ వారి అజమాయిషీక్రిందకు తీసుకొని mismanagement జరగకుండా-చేయాలని ప్రభుత్వమువారికి మనవి చేస్తున్నాను. 1951 నుండి యీబిల్లు

Sri K. Krishna Rao] [5th March 1954
ప్యాసైనా, దీనిగూర్చి ప్రభుత్వం తగినచర్య తీసికోలేదు. ఈ Charitable Endowments గురించి ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొనవలెననీ యీ Charitable Endowments యొక్క పరిపాలనను బాగుపరచుటకు, ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను.

Sri S. Vemayya :— అధ్యక్షా ! ఇప్పుడు మంత్రిగారు ఇచ్చిన amendments బాగానే ఉన్నాయి. మేము అందరమూ ఒప్పుకుంటాము. కాని యిప్పుడు Trustees ను 11 మందిని నియమించాలని ఉన్నది. దానిలో నుండే సభ్యులు M. L. A లు కాక బైటవుండేటువంటి వారు మాత్రమే Board of Trustees లో Members గా ఉండాలి. ఆ 11 మందిలోను 3 గురుగాని ఇద్దరుగాని అస్పృశ్యులు ఆ Board of Trustees లో Members గా ఉండాలి. అందుచేత కనీసం ఇద్దరినిగాని, ఒకరినిగాని అస్పృశ్యులను ఆ Board of trustees and Mmbeers చేర్చుకోవాలని, ప్రభుత్వంవారు అట్లు చేయగలరని నేను నమ్ముతున్నాను. ఇప్పుడు Charitable Eedowments లో చాలాచోట్ల Mismanagements జరుగుతున్నాయి. 5 వేల రూపాయలుసాంవత్సరిక ఆదాయం లెక్కువస్తే, కొన్నిచోట్ల trustees దానిని దుబారాచేసి 5 వందలకు లెక్కలు చూపించడం జరుగుతోంది. అందుచేత ప్రభుత్వంవారు ఈ Endowments విషయమై తగుశ్రద్ధ తీసుకొని mismanagement జరగకుండా వారి అజ్మాయిషీలోకి తీసుకొని సక్రమంగా నడిపించాలని కోరుతున్నాను.

The Hon. Sri T. Viswanatham :—ఇప్పుడు శంకరయ్యగారు మాట్లాడారు, తరువాత కృష్ణారావుగారు మాట్లాడారు. మన భావాలు, మాటలు, కలిసినవి. మన అందరి హృదయాలు ఇప్పుడు కలిసాయి. ఇంక temples కూడా బాగుపడతాయి. ఇప్పుడు ఎక్కడెక్కడైతే ఈ Endowment Boards లో Corruption జరుగుతున్నదో, ఇకమీదట ఎక్కడా కూడా అటువంటిది జరగకుండా చూడడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. అనేకచోట్ల ధర్మాదాయ సంస్థలలో చాలా అన్యాయములు జరుగుచున్నాయి. ప్రస్తుతం ప్రభుత్వం direct గా Trust - Board లలో జోక్యము కలుగజేసుకొనటానికి వీలులేదు. అలా కలుగజేసుకొంటే అది

Sri T. Viswanatham] [5th March 1954

Constitution కే వ్యతిరేకం. కమీషనర్ వాటిపై అధికారంకలిగి యుంటాడు. వాటిపై కమిషనర్‌ను చర్య తీసుకోమని ఉత్తర్వులు జారీ చేస్తే, అపుడు కమిషనర్, వారిపై చర్యతీసుకొని ఆ రిపోర్టును గవర్నమెంటుకు పంపుతాడు. అంతేగాని గవర్నమెంటు direct గా చర్య తీసుకొనటానికి వీలులేదు. కమిషనర్ చర్య తీసుకున్నతరువాత వాటిపై Review petitions పెడ్తున్నారు. Review petitions చాలా ఎక్కువగా వస్తున్నాయి. ఎవరుపడితే వారు అక్కడ సంస్థలయొక్క నిర్వహణ బాగుగాలేదని చాలా అన్యాయములు జరుగుచున్నాయని చాలామంది Review petitions వస్తున్నాయి. ఎక్కువమం Review petitions పంపకుండా, Review peti io s కు 50 రూపాయలు fees పెంచడం జరిగింది. 25 రూపాయలు కనుక ఉంటే, 25 రూపాయలేకదా అని చాలామంది Review petitions పంపుతున్నారు. Review petitions ఎక్కువ రాకుండానే 50 రూపాయలకు పెంచడం జరిగింది. అంతేకాని, వేరే ఏమీ కారణంలేదు. వచ్చిన కేసులగురించి Review చేస్తున్నాము. Review petition లు ఎక్కువగా పంపనవసరములేదు. ఇప్పటికికూడా ఎక్కువ Review petitions వస్తున్నాయి. ఈ దేవాదాయములు నిజమైనటువంటి సదుద్దేశ్యములతో వినియోగింపబడాలి. ఆ ఉద్దేశ్యం సక్రమంగా జరగడానికి ఒక నూతన విధానాన్ని అనుసరించి, అందుకు మనమంత ప్రయత్నించాలి. ఇందుకుగాను ఈ Bill విషయమై సహాయపడిన Select Commitiee లో వున్న సభ్యులకు నా కృతజ్ఞత తెలుపుతూ, ఇంతటితో ఈ బిల్లును Pass చేయవలసినదిగా ప్రార్థిస్తున్నాను.

Mr. Speaker : The question is :

That the Madras Hindu Religious and Charitable Endowments (Andhra Amendment) Bill, 1954, be passed into law.

The motion was carried and the Bill passed into law.

The Assembly then adjourned for lunch.

After Lunch – 2 P.M.

2. THE ANDHRA (PREVENTION OF SPECULATION IN IMMOVABLE PROPERTY) BILL, 1954.

THE HON. SRI N. SANJEEVA REDDI:- Mr. Speaker, Sir, I beg to introduce the Andhra (Prevention of Speculation in Immovable Property) Bill, 1954, and move that the Bill be taken into consideration.

ఈ విషయం గురించి చాలా రోజులుగా, మనం కర్నూలుకు వచ్చినప్పటినుండి కూడా అనుకుంటున్నాం. ఆర్డినెన్స్ కూడా అమలుపరచవలసి వస్తుందేమో అనుకున్నాం. ఈ బిల్లు introduce చేసి ధరలు ఎక్కువగా పెరగకుండా అధిక లాభాలను పొందకుండా ఉంచేటట్లు శాసనం ద్వారా చేద్దామని అనుకున్నాం. ఇప్పుడు దీనికితోడు High Court కూడా గుంటూరులో పెడుతున్నాం. కాబట్టి ఆ ప్రాంతంలోను, ఈ ప్రాంతంలోను కూడా భూముల ధరలు, ఇళ్ళ అద్దెలు, పెరగకుండా చేయడానికి కూడా ఈ బిల్లు పనికివస్తుంది. ఇతర ప్రాంతాల్లో కూడా కావలసిన చోట్ల దీన్ని అమలు చేయడానికి పనికివస్తుంది. మద్రాసులో ఉన్న మన ఆఫీసులను మన ప్రాంతానికి తరలించినప్పుడు అక్కడకూడా దీన్ని వర్తింపచేయడానికి పనికివస్తుంది ఇప్పుడు ఈ బిల్లుయొక్క ఉద్దేశం- రాజధాని ఉన్న కర్నూలులోను, హైకోర్టువున్న గుంటూరులోను, ఇళ్ళయొక్క అద్దెలు ఒక అదుపులో ఉండడానికిగాను ఈ విషయాన్ని ఇక్కడకు తీసుకురావలసివచ్చింది. రాబోయే High Court కు అక్కడకు రాబోయే వకీళ్ళకు, గుమాస్తాలకు ఇతర సిబ్బందికి సరైన ఇళ్ళు, భూములు లభించేటట్లు చేయడమే దానియొక్క ఉద్దేశం. దానియొక్క ప్రథమోద్దేశంతో మీరంతాకూడా ఏకీభవిస్తారని, మీరంతా దీన్ని బలపరుస్తారని అనుకుంటున్నాను. ఆ ఉద్దేశంతో దీన్ని మీ ముందు పెడుతున్నాను.

* Sri Vavilala Gopalakrishnaiah:— Sir, I move that the Bill be referred to a select commttiee.

అధ్యక్షా! దీన్ని select committee కి పంపించవలసిందని కోరుతున్నాను. High Court రావడంవల్ల ఇట్టి సంఘటనలు జరుగుతావనే అన్న విషయంలో ఎవరికీకూడా అభిప్రాయభేదాలులేవు. దానిమీద

Sri Vavilala Gopalakrishnaiah] [5th March 1954

ఇప్పుడు చర్చ చేయకుండా మొన్న ఈ విధంగా కొన్ని విషయాల్లో select committee కి పంపించడంవల్ల చాలా త్వరగా ఒకఅభిప్రాయా నికి రాగలిగాం. అలాగే దీని విషయంలోకూడా కూర్చొని సులువుగా తేల్చుకోవచ్చు. కాబట్టి ఒక్కటిమాత్రంనిజం. దాని విషయంలో శ్రీ సంజీవరెడ్డిగారితో ఏకీభవిస్తాను. ఈ హైకోర్టు పెట్టిన చోటగాని, రాజ ధాని పెట్టిన చోటగాని ఈ డబ్బున్నవాళ్ళంతాపోయి అక్కడ స్థలాలనుకొని లాభాలను పొందకుండా చేయాలి. అటువంటిలాభం ఏదైనాఉంటే వ్యక్తి గతంగా కాకుండా సమిష్టిగానే ఉండాలి. అందుచేత ఆ లాభం ఏదైవుందో అది ప్రభుత్వానికే రావాలి. బెజవాడ, గుంటూరులలో ఉండేవాళ్ళు లాభాలు సంపాదించడంకోసం ఈ రాజధాన్ని హైకోర్టును అక్కడకు తీసుకుపోవాలని ప్రయత్నిస్తున్నారని చెప్పిన రోజుననే మేము ఈ విషయాన్ని చెప్పాం. అందుచేత। అక్కడఉన్న భూములమీద వచ్చేలాభం ప్రభుత్వమే పొందడం మంచిది. ఈ ఆంధ్రరాష్ట్రం వచ్చేముందు ఒక ఆర్డినెన్స్ ఇస్యూ చేశారు. అది అసలు జరపకపోవడంవల్ల మనం చాలా నష్టపడ్డాం అని అనుకుంటాం. మనం కట్టింది 10 కి 20, 30, 80 వేలుపెట్టి రిపేరుచేసిన ఇళ్ళు కూడా ఉన్నాయి. దాన్ని మనం వదలి వెళ్ళిపోయినప్పుడు నష్టం వస్తుంది. ఇప్పుడు ఒక ఇల్లుకట్టాం. ఆ ఇంటికి కావలసినపని గవర్నమెంట్‌యొక్క Cost లో చేశారు. దానికి కావలసిన ఫర్నిచరుకు ఎక్విప్‌మెంట్‌కుకూడా గవర్నమెంట్‌కు ఖర్చయింది. దాన్ని ఒకవేళ అతను అమ్ముకుంటే ధరలో చాలా తేడావస్తుంది. ఆ తేడా వచ్చినడబ్బు గవర్నమెంట్‌కి కట్టమని చెప్పి ఉంటే బాగుండేది. అలాంటి పరిస్థితులుకూడా ఉంటున్నాయి. కాబట్టి దీని విషయంలోకూడా మనం select commitee లో కూర్చుంటే త్వరగా దీన్ని తేల్చవచ్చు. ఇక వచ్చిన సమస్యల్లా ఒకటి. ఇదివరకు రాజ ధాని కర్నూల్లోఉంది. తరవాత హైకోర్టు గుంటూరుకు వచ్చింది. కర్నూ లుకు రాజధాని వచ్చినప్పుడు మాట్లాడక ఊరుకున్నాం. ఇప్పుడు గుంటూ రుకు High Court వచ్చేప్పటికి వెంటనే తీస్కొచ్చారు. ఇంకో విషయం. దీన్ని ఒక్కకర్నూలు, గుంటూరుకే వర్తింపచేయాలిగాని, ఇంకో ఊరికి పెట్టడానికివీలులేదు. రేపు ఎప్పుడో కట్టబోయే ప్రాజెక్టులు వాటన్ని టికికూడా కావలసినదాన్ని స్పెసిఫిక్‌గా ఇప్పుడు పెడతాం అంటే, మేము ఒప్పుకుంటాం. Speculation వల్ల స్వార్థంకోసం విపరీత లాభాలకోసం ధరలు పెరిగినప్పుడు దాన్ని అరికట్టవలసిందే. వ్యక్తి లాభాలు రావడానికి

Sri V avilala Gopalakrishnaiah] [5th March 1954

పీలులేదు. దానివల్ల ఏమైన లాభంవస్తే సమిష్టిలాభమే రావాలి. స్వీపింగ్‌గా అధికారాలు ఇస్తే ఏదైనాచిక్కు రావచ్చు కాబట్టి దీన్ని select కమిటీకి పంపాలని కోరుతున్నాను.

Sri Pillalamarri Venkateswarlu:— I second it. అధ్యక్షా, ఈ బిల్లులో ఉన్నటువంటి జనరల్ ప్రిన్సిపుల్సుతో ఏకీభవిస్తున్నాను. రాష్ట్రానికి అంతకి చెందేట్లు ఈ బిల్లు ఎందుకు తీసుకురావాలో తెలియకుండాఉంది. ధరలు కంట్రోలు చేయవలసిన అవసరం ఉంది. మనం ఈ రోజున హైకోర్టు ఎక్కడవుండాలో నిర్ణయించుకున్నాం. గుంటూరులో హైకోర్టు పెట్టాలని నిర్ణయించుకున్నాం. కాబట్టి దానివల్ల ధరలు పెరిగే అవకాశాలున్నాయి. ఇదివరకు కర్నూలు విషయంలో చేసిన ఆర్డినెన్సు అమలు జరపకుండా ఉపేక్షించి ఊరుకున్నది. ఇప్పుడు గుంటూరులో వకీళ్ళకు ఇళ్ళ స్థలాలకోసం ధరలు పెరగకుండా మనం దాన్ని కంట్రోలు చేయవలసిఉంది. మనం ఏ జిల్లాకు అయితే వర్తింపచేయ తలుస్తున్నామో ఆ జిల్లాకిమాత్రమే చేయవచ్చు. కాని ఇప్పుడు కర్నూలులో రాజధాని ఉంది. కాబట్టి అక్కడకూడా ధరలు పెరుగుతున్నాయి. కాబట్టి దాన్ని ఈ గుంటూరు, కర్నూలు జిల్లాలు రెండింటికి వర్తించేట్లుచేస్తే ఫరవాలేదు. ఇప్పుడు నేను Statement of Objects and Reasons మొదటి పేరాలో చదువుతున్నాను.

"The Government therefore consider it necessary to prevent by law speculative transactions in property which have already arisen or are bound to arise in the near future, either as a result of the location of the capital, the seat of the High Court, or any other office, or on account of the execution of any development scheme or project."

ఈ బిల్లు చాలా wide గా తయారుచేయబడింది. ఎక్కడైతే development schemes తీసుకు రాబోతున్నామో అక్కడ speculation జరగకుండా చూడడానికి ఈ బిల్లు తెస్తున్నారు. Development schemes పెట్టబోయేచోట ధరలు హెచ్చుకుండాచూడవచ్చు, కాని ఏయే స్కీములు ఎక్కడెక్కడ తీసుకరాబోతున్నామో చెప్పకుండా

ఇట్లా రాష్ట్రమంతటికీ వర్తింపజేస్తామనడం ఏమీ బాగాలేదు. కాబట్టి specific గా ఫలానాచోట దీనిని వర్తింప జేస్తామంటే బాగుంటుంది. General aspect గా తీసుకుని దానికి wide powers తీసుకుంటామంటే బాగాలేదు. వెనక ఉమ్మడి రాష్ట్రంలో వుండగా శ్రీ విశ్వనాథం గారు మాట్లాడుతూ ప్రభుత్వం wide powers తీసుకోవడం మంచిది కాదనీ, దానివల్ల యిబ్బందులుంటాయని చెప్పారు. కాని వారిప్పుడు మంత్రిగా వుండగానే ఇటువంటి బిల్లులు తీసుకురావడం జరుగుతోంది. కాబట్టి మేము ప్రభుత్వాన్ని కోరేదేమిటంటే ప్రస్తుతం మనల నెదుర్కొన్న ఈ సమస్య 2 జిల్లాలలో మాత్రమేవుంది. కాబట్టి దీనిని కర్నూలు, గుంటూరు జిల్లాలకు మాత్రమే పరిమితం చెయ్యవలసినదని, పోనీ దానికి అసెంబ్లీ అభిప్రాయం తెలుసుకున్నారా అంటే అదీలేదు. గతంలో ఒకసారి తెలియజేశారు. ముఖ్యపట్టణం విషయం వచ్చినప్పుడుమాత్రం చెప్పారు. అయినా మద్రాసులోవున్న ఆఫీసులు ఎక్కడపెట్టాలనే విషయంమీద ఒక ఖచ్చితమైన అభిప్రాయాన్ని చెప్పలేదు. అసెంబ్లీ అభిప్రాయం తెలుసుకోకుండా సూటిగా wide powers తో బిల్లు తీసుకురావడం మంచిదికాదు. రెండురోజులక్రిందట శ్రీ విశ్వనాథంగారు మాట్లాడుతూ గుంటూరులో హైకోర్టు పెట్టే సందర్భంలో ఒక చిన్న బిల్లు తీసుకురాబోతున్నామన్నారు. దానికప్పుడు Opposition కూడా ఎటువంటి అభ్యంతరమూ చెప్పలేదు. కాబట్టి ఈ బిల్లును గుంటూరు, కర్నూలు జిల్లాలకుమాత్రమే పరిమితం చెయ్యమని మేము amendment తీసుకువచ్చాము. ఈ amendment ను వప్పుకుంటే ఈ బిల్లును వప్పుకోడానికి మాకేమీ అభ్యంతరం లేదు.

The Hon. Sri N. Sanjeeva Reddi :— అధ్యక్షా, ఈ బిల్లును ఏయే ప్రాంతాలకు వర్తింప చెయ్యదలచారో నిర్ణయించమని శ్రీ వెంకటేశ్వర్లుగారి సలహా. గోపాలకృష్ణయ్యగారు ఈబిల్లును సెలెక్టు కమిటీకి పంపమని సలహాయిచ్చారు. ఎక్కడైనా ధరలు పెరుగుతూవుంటే అరికట్టడానికిగాను ప్రభుత్వం ఇప్పుడు అధికారం తీసుకుంటోంది. ధరలు పెరిగితేనే ఈ బిల్లు అన్వయిస్తుంది. ధరలు పెరగనిచోట దీనిని అన్వయింప చెయ్యడం ప్రభుత్వోద్దేశ్యంకాదు. నూటికి 20 కంటె ఎక్కువగా పెరిగితేనే ఈ బిల్లుద్వారా తగ్గించడానికి అవకాశంవుంది. సామాన్య ప్రదేశాలలో

Sri N. Sanjeeva Reddi] [5th March 1954

మామూలు పరిస్థితుల్లో ఎక్కడా ధరలు పెరగడం జరుగదు. ఎక్కడైనా తలవని తలంపుగా ఒక పట్టణము అభివృద్ధి పొందడముగాని తటస్థిస్తే ధరలు ఒక్కసారిగా పెరుగుతాయి. అప్పుడు అక్కడ ధరలు తగ్గించడానికి ప్రభుత్వంచేసే ప్రయత్నానికి మీరు సహకారంచెయ్యాలి. ఇప్పుడు గుంటూరుకు, కర్నూలుకని ఆ తర్వాత అనంతపురమనిగాని, బెజవాడనిగాని వాల్తేరనిగాని ఈ విధంగా ఒక్కొక్కసారి ఒక్కొక్క ప్రదేశానికి అవసరం వచ్చినప్పుడల్లా ఒక్కొక్కబిల్లును ప్రవేశపెట్టడం సమంజసంకాదు. speculative prices వచ్చినప్పుడే ఈ బిల్లువల్ల అధికారం తీసుకుంటున్నాము.

శ్రీ గోపాలకృష్ణయ్యగారు ఈ బిల్లును సెలెక్టుకమిటీకి పంపుదామంటున్నారు. ఈ బిల్లు ఉద్దేశ్యం ఏమంటే దీనిని వెంటనే అమలుపర్చకపోతే మద్రాసులోవున్న వకీళ్లు ఇంకా ఇతరులువచ్చి ఇళ్ళుగాని, స్థలాలుగాని కొనడం జరగవచ్చు. మరికొందరు ఇక్కడ హైకోర్టువచ్చిందికదా 10 యకరాలుకొని అట్టేపెడితే తర్వాత లాభానికి అమ్ముకోవచ్చుననుకుంటారు. అటువంటివారినుండి రక్షించడానికే ఈ బిల్లు ఉద్దేశ్యము. మనం తొందరగా చెయ్యడం చాలాఅవసరం. మళ్ళీ మనం 9 వ తేదీవరకు కలుసుకోవడంలేదు. 9వ తేదీనుంచి బడ్జెటును ఆలోచించాలి. మధ్యలో ఈబిల్లును ప్రవేశపెట్టడానికి వీలుండదు. General principle తో అంగీకరించినప్పుడు Province wide గా అధికారముయిస్తే యిబ్బంది ఏమికలుగుతుంది? అంతేకాకుండా దీనిని ఎప్పుడెప్పుడు ఏయే ప్రదేశాలలో అమలు పరుస్తామో ముందుగా notify చెయ్యాలి. ఆ విధంగా notify చెయ్యకుండా దీనిని అమలుపర్చడానికి వీలులేదు. ఇప్పుడు తక్షణం గుంటూరుకు, కర్నూలుకు notify చేస్తాము. ఏ కారణంవల్లనైనా ఒక ప్రదేశంలో ధరలు బాగా పెరుగుతున్నాయని తెలిస్తేతప్ప దానిని notify చెయ్యనే చెయ్యము. ధరలు పెరగనిచోట దీనిని అమలుపర్చడానికి ప్రభుత్వానికి అధికారంలేదు. ధరలు పెరిగాయా లేదా అని తెలుసుకోవడం కష్టంకాదు. రిజిస్ట్రార్ ఆఫీసుకుపోతే అన్నీ తెలుస్తాయి. ధరలు పెరగనిచోట ఈ బిల్లు అమలుపర్చినందువల్ల ఎవరైనా కోర్టుకుపోయి 10 సం॥ల క్రితం ఫలానా స్థలం రు. 10,000/-లకు కొన్నాము. ఇప్పుడుకూడా అంతేవుందని నిరూపించుకోవచ్చు. కాబట్టి సభ్యులకు సందేహాలు ఎందుకు కలుగుతున్నాయో

నాకు తెలియడంలేదు. కాబట్టి దానిని select committee కి పంపించడం మంచిదికాదని మనవిచేస్తున్నాను. పంపించినా నా అభ్యంతరంలేదు కాని అనవసరంగా ఆలస్యం అవుతుంది. ఈలోగా Speculation పెరగడానికి అవకాశందొరుకుతుంది. దానివల్ల అక్కడకు క్రొత్తగా చేరినవాళ్లకు యిబ్బంది కలుగుతుంది. కాబట్టి ఈ బిల్లును యదాతథంగా వప్పుకోమ్మని కోరుతున్నాను.

Mr. SPEAKER: The motions before the House are:

"That the Andhra (Prevention of Speculation in Immovable Property) Bill, 1954 be taken into consideration. That this Bill be referred to a select committee."

Hon. Members may speak on these two motions.

* Sri M. Hanumantha Rao:— అధ్యక్షా, ఉప ముఖ్యమంత్రి గారు వివరిస్తూ అసలు యీ సందేహం ఎందుకు రావలసివచ్చిందో అర్థం కావడంలేదు అన్నారు. జనరలు ప్రిన్సిపుల్సుకిసంబంధించినంతవరకు ఎవరికీ సందేహంలేదని గోపాలక్రిష్ణయ్యగారు, వెంకటేశ్వర్లుగారు, యిద్దరూకూడా వివరించారు. అయితే ఇక్కడ సమస్య ఏమిటంటే ఈజనరలు ప్రిన్సిపుల్ గా గా ధరలు పెరగడంగాని మన సంఘానికి నష్టదాయకంగా జరగడంగాని అంగీకరించకూడదనే మాట వాస్తవం. అదే సమయంలో ఇక్కడ వున్నటువంటి ఒక సందేహం aims and objects లో యిచ్చినటువంటి దాన్ని బట్టి వస్తున్నది. ముఖ్యంగా యీరోజు మనముందున్న ప్రదేశాలు గుంటూరు, కర్నూలు మాత్రమే. ఈ బిల్లును యితర స్తలాలలోకూడా విస్తృతం చేయాలని కోరటం మనకున్నటువంటి apprehension కు దారితీస్తోంది. ఏమిటంటే ప్రభుత్వం యిదివరకు రాజధాని విషయంలోగాని, హైకోర్టు పెట్టేటటువంటి సందర్భంలోగాని చాలా అవకతవకగా వ్యవహరించిందని అనుకుంటున్నాం. దానిగురించి అసెంబ్లీలో తర్జన భర్జన జరగడం చర్చలు జరగడం చివరకు ఒక నిర్ణయానికి రావడం జరిగింది. మద్రాసులో ప్రస్తుతమున్న ఆఫీసుల్ని ఏర్పాటుచేసే సందర్భంలోకూడా యిదివరకు మన అసెంబ్లీలో తాత్కాలిక రాజధానిస్థానం చర్చించబడే సమయములో మద్రాసులోని ఆఫీసులన్ని గుంటూరు or విజవాడలో పెట్టాలనే సవరణను సభ అంగీకరించటం జరిగింది. అది యేమిటంటే మద్రాసులోని ఆఫీసులను

Sri M. Hanumantha Rao] [5th March 1954

గుంటూరు, విజయవాడ ప్రాంతానికి మార్పాలనే యిటువంటి సవరణ. ఈ రోజు ప్రభుత్వ ఆఫీసుల్ని అక్కడకు shift చేయాలనే విషయంలో ముఖ్యమంత్రిగారు 'ఆలోచిస్తున్నాం. యింకా ఒక నిర్ణయానికి రాలేదు' అని చెప్పారు. వారిదృష్టిలో ఒక ప్రదేశం అంటూవున్నట్టు చెప్పడంలేదు. ఈ హక్కును అసెంబ్లీ నుంచి తీసుకొని తమ యిష్టానుసారం ఆఫీసుల్ని తమకుతోచినచోట పెట్టడానికి యీ అధికారాన్ని వినియోగిస్తారని ముఖ్యమంత్రిగారి మాటలనుబట్టి యిక్కడయిచ్చినటువంటి Statement of objects and reasons లోకూడా వ్యక్తంఅవుతుంది. అలాజరగలేదనే విషయం స్పష్టం చేసినట్లయితే అప్పుడు దీనినిగురించి ఆలోచించడానికి వీలు అవుతుంది. ఆఫీసుల్ని పెట్టడానికి యీ అసెంబ్లీ యొక్క ఆమోదాన్ని పొంది సంప్రదింపులుజరిపి ఆ తరువాత ఆ విధంగా యీ అసెంబ్లీ సూచనల ప్రకారం చర్యతీసుకొంటామని స్పష్టమైన ప్రకటనచేస్తే సందేహంగాని అనుమానంగాని వుండదు.

Sri K. Krishna Rao:— Deputy Chief Minister గారు చెప్పడంలో ఈబిల్లు ఆలస్యం అయితే అసలు transfers, ధరలు పెరుగుతాయని అందుకు అవకాశం ఏర్పడకుండా దీన్ని త్వరగా pass చెయ్యాలని చెప్పి చెప్పారు. వారు చెప్పిన ఈ బిల్లులో ఒక section వున్నది. "from such date as may be notified" అని వున్నది. నెలతరువాత పాసు చేసినప్పటికే మనం నిర్దేసించిన prior date నుంచి ఉదాహారణగా మార్చి నెల మొదటి తారీఖునుంచీ కూడా చలామణీ అవుతుంది. యీరోజు, select committee కి refer చేసినందున ధరలు పెరగడానికిగాని, దానిని, అరికట్టలేకుండుట గాని జరగదు. తర్వాత Dy. Chief Minister గారు చెప్పడంలో ధరలు పెరిగాయని, నిర్దుష్టమైన నిదర్శనాలు వుంటేకాని చర్యతీసుకోమని చెప్పారు. సరిగా ధరలు పెరిగాయని తెలిసికొని, యీ act enforce చేస్తాం అన్నారు. కాని ఆచరణలో ఇది జరుగదు. Sub Registrar's office లో stamp duty avoid చేయడానికి అసలు కొన్నధరకంటె చాల తక్కువ ధరకు అమ్మినట్టు transfer deeds లో వ్రాస్తారు. యీ బిల్లులో కేవలం, ధరలు తగ్గించుటకు చెందిన విషయాలు మాత్రమేలేవు. Towns లో వుండే ప్రజల, property and other

Sri K. Krishna Rao] [5th March 1954

rights గూర్చి, కొన్ని provisions యీ బిల్లులో వున్నాయి. వాటివల్ల కొందరి property rights affect కావచ్చు. వాటినిగూర్చి, మనం నిదానంగా ఆలోచించి యీ బిల్లును pass చేయవలసియుంది. అందువల్ల select committee కి refer చేయడంవల్ల property classes rights కు సంబంధించినంతవరకు వారి హక్కులు భంగం కలుగకుండా select committee పరిశీలించడానికి అవకాశం వుంటుంది. అందుచేత యీ బిల్లును select committee కి పంపించాలని చెబుతున్నాను.

Sri T. Nagi Reddi:— అధ్యక్షా, ఈ బిల్లుయొక్క అవసరం అసలు యిక్కడున్నటువంటి ప్రభుత్వ ప్రతిపక్షాలు రెండూ అంగీకరించాయి. అది చాలా అవసరమైనదనీ యీనాడు మనం ఎదుర్కుంటున్న సమస్యలకు తక్షణం పరిష్కారం చేయడానికి వుద్దేసించినదని యీ బిల్లును గుర్తిస్తున్నాం. దీంట్లో ప్రభుత్వానికి ఆలస్యంచేసి నష్టం కలిగించాలని ప్రతిపక్షం వుద్దేశ్యంకాదు. అయితే ఒక్కొక్క బిల్లును సెలెక్టు కమిటీకి పంపడంవల్ల కొన్ని కొన్ని మార్పులు సూచించడానికి అవకాశం వుంటుంది. Speculation వుండకూడదని మనమందరము అంగీకరించిన విషయమే. Speculation అనేది చాలమట్టుకు అన్నివిషయాల్లోకీ ప్రాకిపోయినందువల్ల దేశానికి అనర్థకం కలుగుతున్నది. బిల్డింగ్సుకు సంబంధించిన speculation వల్ల తాత్కాలికంగా ధరలు పెరగకుండా ఆపుచేయడానికి ప్రయత్నించడం ఈబిల్లు వుద్దేశం. కాని అంతకు మించిన అధికారం అసలు అవసరమా ? అది అంత అవసరమైనటువంటి కార్యక్రమం అని మాకు కనపడడంలేదు. Speculation మొత్తం అన్నివిషయాల్లోనూ అరికట్టడానికి దేశం మొత్తంమీద ప్రయత్నిస్తే అది వేరేవిషయం. ముఖ్యమైన బిల్డింగ్సు విషయంలో prices 2 రెట్లు, 3 రెట్లు, 4 రెట్లు పెరిగితే ప్రభుత్వానికీ ప్రజలకీ నష్టంఅనీ దీనిని అరికట్టాలని మేముకూడా అంగీకరించాము. గుంటూరులో హైకోర్టు పెట్టవలసినదని తీర్మానం pass అయినది కనుక యీపాటికే ధరలు అక్కడ పెరిగిపోతూ వుండవచ్చు. అందువల్ల దానికి సంబంధించినంతవరకూ యీ బిల్లుతో అంగీకరిస్తాం. Speculation అనేది ప్రతి గ్రామంలోనూ వ్యాపించింది. ఈ నాటి ఆర్థిక విధానంలో అదొకభాగం.

Sri T. Nagi Reddi] [5th March 1954

కాబట్టి ఇటువంటి speculation whole sale గా అరికట్టడము న్యాయమేకాని అది అసాధ్యం. దానిని limit చేయడమువల్ల సామాన్యప్రజలకు నష్టం లేకుండా చేయాలి. Development Schemes అనుబుజరపడంద్వారా ధరలు పెరగకుండా అరికట్టాలనికూడా clause పెట్టారు. యీ clause ను అంగీకరించినట్లైతే ప్రభుత్వానికి unlimited scope for power యిచ్చినట్లౌతుందని అనుకుంటున్నాము. అటువంటి అధికారాలు ప్రభుత్వానికి యివ్వడము న్యాయముకాదని నేను భావిస్తున్నాను. ఇంకొక చిన్నవిషయమున్నది.

No suit, prosecution or other legal proceedings shall lie against the Government or any officer or servant of the Government for any act done or purporting or intended to be done under this Act.

దీన్నిబట్టి మా ఇష్టం వచ్చినట్లు చేయబోతాము చేయదలచుకున్నాము అనేదే ప్రభుత్వ ఉద్దేశ్యంగావుంది. చేయదలచుకున్న పనికి ప్రభుత్వానికి ఎందుకు ఆ గాబరా వచ్చిందో నాకు తెలియదు. యీ clause ప్రమాదకరమైన clause వీటన్నింటిని జాగ్రత్తగా చర్చించి యీ బిల్లును తక్షణమే pass చేయాలని నా అభిప్రాయము. ఇప్పుడు discuss చేసి ఎటువంటి పద్ధతిని అనుసరించాలనేదే నేను కోరుతున్నది.

Sri Vavilala Gopalakrishniah:— Sir, I do not press my motion to refer the bill to the select committee

The amendment was, by leave of the House, withdrawn.

Hon. Sri N. Sanjeeve Reddy :—కొన్ని సందేహాలున్నాయి. మేము Irrigational Projectsకు దీనిని వర్తింపజేయడము మా ఉద్దేశము కాదు. కాబట్టి దేశమంతటికి notify చేయడము మా ఉద్దేశము కాదు.

"The Government therefore consider it necessary to prevent by law speculative transactions in property which have already arisen or are bound

to arise in the near future, either as a result of the location of the capital, the seat of the High Court, or any other office, or on account of the execution of any development scheme or project"

That may be conveniently deleted. I have absolutely no objection.

Mr. Speaker:—The statement of objects and reasons does not form part of the bill.

Hon. Sri N. Sanjeeva Reddi :— Yes, it is only for clarification of the provisions of the bill it is there. రాష్ట్రానికి ఇది ఎప్పుడు అన్వయించదు. మేము Kurnool and Guntur కు మాత్రమే notify చేసాము. కర్నూలులో capital పెట్టడమువల్ల ధరలు పెరిగినవి. అందువల్ల కర్నూల్‌లో ordinance ను పెట్టే హక్కు వుంది. Except two houses ఆ చట్టాన్ని ఎవరికి అన్వయించకుండ pursuation ద్వారా కావలసిన యిండ్లను సంపాదించారు. అద్దెకూడ ఇండ్ల యజమానులకు ఏలాంటి అభ్యంతరములేదు. ఇంటిలో వున్న వారికి వేరేయిండ్లు చూపడమైంది. యీ బిల్లువల్ల ఏలాంటి యిబ్బంది కలుగకుండ కృషిచేశారు. రాష్ట్రానికంత notify చేయులేదు. Notify చేస్తే తప్పు. ఇప్పుడు notify చేసింది Kurnool, Guntur కు మాత్రమే. ఆఫీసులు రావడముద్వారా తీవ్రమైన పరిస్థితులు ఏర్పడినపుడే notify చేయడం జరిగింది. ధరలు control చేయడం మాత్రమేకాని, నాగిరెడ్డిగారన్నట్లు ప్రజలనుచూచి భయపడడముకాదు. వారు క్రొత్త ప్రజలుకారు. వారిని మేము చూస్తూనేఉన్నాము. ప్రజలనుచూస్తే మేము భయపడవలసిన అవసరములేదు. Kurnool and Guntur లో వలె future లో యీలాంటి యిబ్బందులు కలిగినప్పుడు legislation ఉండదు. భూమిఉండి అమ్మేవాండ్లు ఉంటేనే వెంకటేశ్వరులగారికి నాకు యిబ్బందిలేదు.

Sri Pillalamarri Venkateswarlu:— Doubts ను clear చేయించుకోడానికి అంగీకరించారు. కేవలము కర్నూల్, గుంటూరు Towns కు మాత్రమే వర్తింపజేస్తామని చెప్పారు. Speculation ను

Sri Pillalamarri Venkateswarlu] [5th March 1954

అరికట్టవలసిన అవసరముంది. దీనిని రెండు పట్టణాలకు వర్తింపజేస్తూ రాష్ట్రానికి వర్తింపజేసే అధికారాలు ఎందుకు యీనాడు తీసికోవాలో నాకు అర్థముకావడములేదు. ఆలాంటి పరిస్థితులు ఏర్పడినపుడు చిన్న amendment తీసుకొస్తే ఏబాధవుండదు.

Sri C. Subbarayudu:—అధ్యక్షా, ఇప్పుడు తుంగభద్ర ప్రాజెక్టు వచ్చినతర్వాత ఆ ప్రాజెక్టుక్రింది భూముల ధరలు విపరీతముగా పెరిగినవి. ధరలు ఒకటికి నాల్గింతలు పెరిగినవి. వీటిని అరికట్టడానికి బిల్లులో యీ clause ను వుంచే అవకాశము కల్గించడము మంచిదిగావుంటుంది. అయితే ఇప్పుడు కొంత సమయాసందర్భము చూచుకొని వాస్తవపరిస్థితులను గమనించి దానిని అమలులో పెట్టడము మంచిది. ఆ clause ఉండడము మంచిదని నేను మనవిచేస్తున్నాను.

Mr. Speaker :— The question is:

That the Andhra (Prevention of Speculation in immovable Property)Bill, 1954, be taken into consideration.

The motion was carried.

Clause 2.

Mr. Speaker :— Clause 2 is before the House for consideration. There is an amendment of Sri Vavilala Gopala krishnayya to delete sub-clauses (b), (c) and (d).

Sri Vavilala Gopalakrishnayya:—I am not moving.

Sri Pillalamarri Venkateswarlu :— I move the following:-

Add the following at the end of clause 2 (b):-

"In Guntur and Kurnool districts."

Sri T. Nagi Reddi:- I second it.

The Hon. Sri N. Sanjeeva Reddy :— ప్రస్తుతం, కర్నూల్, గుంటూరు Towns మాత్రమే, notify చేస్తున్నానని, చెప్పాను. ఇది కర్నూలు, గుంటూరు Towns లోనేగాకుండా, వాటికిచుట్టూ 10 మైళ్ల

ప్రాంతమువరకు వుండాలిసి-తిరుపతికిగూడ University వస్తున్నది గాబట్టి అక్కడగూడ పెట్టాలి. ఇట్లాగే అవుసరమైనచోట్ల, పెట్టవలసి వస్తుంది. ఇందువల్ల రైతులకు ఏమి యిబ్బందివుండదు. ఈ act ను ఎక్కడ బడితే అక్కడ పెట్టినందువల్ల లాభములేదు. ధరలు పెరిగితే వుపయోగ పడుతుంది గాని, లేకపోతే వుపయోగపడదు. అందువల్ల దీనిని బలపర్చ మని ప్రార్థిస్తున్నాను.

Mr. Speaker :—Any amendments ?

Sri Pillalamarri Venkateswarlu :— అధ్యక్షా, Amendments move చేస్తున్నాను. Clause 2. (b) అన్నది Kurnool-Guntur అనే కాకుండా, తిరుపతిలో University వుంటుందన్నారు గనుక, చిత్తూరు జిల్లాగూడ కలపడానికి మాకు అభ్యంతరంలేదు. ఆ amendment ముఖ్యమైనదని మేము అనుకుంటున్నాము.

The Hon. Sri N. Sanjeeve Reddi :— నేను ఎన్నిసారులు చెప్పినా ఒప్పుకోవటంలేదు. అన్ని ప్రదేశాలలోను, దీనిని అన్వయింప చేయమని చెప్పుతున్నాను. ఎక్కడ, ఏమీ జరగదని ఎట్లా చెప్పగలం? High Court విషయం ఇట్లా జరుగుతుందని, ఎవరైనా చెప్పగలిగారా? కాబట్టి, యీ ప్రశ్నకు ముందువచ్చేవాటినిగురించి హామి ఏమీ యివ్వ లేను. ఇప్పుడు Capital, High Court, University యీ మూడు ప్రదేశములే ముఖ్యమైనవి. యీ మూడుచోట్లవుండే Problems ను దాటుకోటానికే చాలా కష్టముగావుంది. ఇతరచోట అమలుజరపాలాంటే, డబ్బుకావాలి. ఒక ఆర్డరులో పెట్టటానికి ఎంతోకాలము పట్టుతుంది. ముందు, యీ మూడుచోట్ల problems ను solve చేసుకొని, మళ్లీ ఆలోచిస్తాము.

Sri. Pillalamarri Venkateswarlu :— I beg to withdraw my amendment. The amendment was, by leave of the Howse, withdrawn.

clause 2 was put and carried.

Clause 3.

Mr. Speaker :— The motion is :

'Clause 3 do stand part of the Bill.

5th March 1954]

Sri Vavilala Gopalakrishnayya:—Mr. Speaker, Sir, I beg to move:

> 3. (i) *For* the words "declare such area to be a 'notified area' to which the provisions of this Act shall apply on and from such date as may be specified therein." *ubstsitute* the words "declare the area within a radius of 10 miles from the Towns of Kurnool and Guntur, to which the provisions of this Act shall apply from 1st October, 1954 to Kurnool and 2nd February, 1954 to Guntur."

The Hon. Sri N. Sanjeeva Reddy:— ఫలానా dates నుండి అమలులోనికి వస్తవని ముందుగానే చెప్పబడుతున్నది. కాబట్టి యీ సవరణ propose చేయవలసిన అవసరంలేదని తెలుపుతున్నాను.

Sri Vavilala Gopalakrishnayya:— ఆంధ్ర రాష్ట్రము వచ్చినరోజు హైకోర్టు తీర్మానం pass అయినరోజు notification లో వారు mention చేస్తామని అంటున్నారు. గనుక, నా రెండవ సవరణను press చేయడంలేను.

I am not pressing my amendment. The amendment was by leave of the house withdrawn.

Mr. Speaker:— What about the second amendment of the hon. Member to sub-clause (1)

Sri Vavilala Gopalakrishnayya:— I am not moving it.

Mr. Speaker:— What about his amendment to clause 3 (2), nemely, 'Delete clause 3 (2).'

Sri Vavilala Gopala krishnayya:— I am not moving it.

Sri T. Nagi Reddi:— Sir, I beg to move:

> 'Delete the words "or to any other cause" in the third line of clause 3 (1).'

Sri T. Nagi Reddi] [5th March 1956

ఇది చాలా చిన్న amendment across the table of the House. మంత్రిగారు దీనిని గురించి కొద్దిగా explain చేశారు. ఈ క్లాజులో "If the Government are satisfied that owing to any action taken or proposed to be taken by them, or to any other cause, considerable transfers of immovable property which are of a speculative character...." అని అన్నారు. అంటే గవర్నమెంటు ఏదైనా ఒక చర్య తీసుకొనే టప్పుడు కొన్ని పరిస్థితులలో, కొన్నికొన్ని చోట్ల స్థిరాస్థుల విలువకు speculation అవకాశాలు ఉన్నాయని తెలిస్తే, ఆ ప్రాంతాన్ని notified area గా declare చేస్తామని చెప్పబడింది. ఇక్కడ If the Government are satisfied that owing to any action taken or proposes to be taken by them అంటే by the Government అని ఉంటే సరిపోతుంది. కానిదానికి తరువాత "or to any other cause." అని ఉన్నది. ఇది ఎవరికి ఉపయోగమని ఆలోచించితే, నాకు historical instances జ్ఞాపకం వస్తున్నాయి. కనుక ఇది చాలా జాగ్రత్తగా ఆలోచించవలసిన అవసరం ఉన్నది. ఈ సందర్భమున ఒక చిన్న దృష్టాంతము మనవిచేస్తున్నాను. మాజిల్లాలో ఒకసారి ఒకచోట Mica దొరుకుతుందని పుకారుపుట్టింది. అప్పుడు కొంత మంది కొన్నిచోట్ల వెదకిచూచారు. అప్పుడు అక్కడక్కడైన ఉన్న దేమోననుకొని, ధరలుపెరిగాయి. మా జిల్లాలో సాధారణముగా ధరలు తక్కువ. ఒక ఎకరాకు, 10, 20, 40 రూపాయలు మాత్రమే ఉంటుంది. కాని ఆపుకారా పుట్టిన తరువాత కొన్నిచోట్ల భూమికి ధరలు పెరిగాయి. అటువంటి పెరుగుదల ఎవరికి లాభము, ఎవరికి నష్టము అనేటటువంటిది చాలా జాగ్రతగా ఆలోచించవలసిన విషయము. రైతుకు నష్టదాయకంగా దీనిని అమలుజరుపుతారేమోనని నాభయం. కాబట్టి రకరకాలకారణాలచే ధరలు పెరగడానికి అవకాశముంటుంది. కనుక ఏ పరిస్థితులలో ఎక్కడ control చేస్తాము. Which is the factor that determines this అనేటటువంటిది జాగ్రత్తగా ఆలోచించవలసియుంటుంది. దానికి గాను, complete power of action ప్రభుత్వమునకు ఇవ్వడము న్యాయమా అనే doubt వస్తున్నది. తరువాత ఒకచోట ఒక కంపెనీ float అయితే, ఇప్పుడు కర్నూలులో వనస్పతి factory కట్టిన తరు

Sri T. Nagireddi] [5th March 1954

వాత, అక్కడ చుట్టూ ఉండే భూమి ధరలు పెరగడానికి అవకాశం ఏర్పడింది. అటువంటి పెరుగుదల ఎవరికి లాభము, ఎవరికి నష్టము వివేకంగా అనేటటువంటిది గమనించవలసియుంటుంది. అటువంటిది కూడా speculation అవుతుంది. కాబట్టి అటువంటివి control చేయడానికి గవర్నమెంటుకు అవకాశముంటుంది. ఇది సక్రమంగా ఉంటుందా అనే సందేహము వస్తున్నది. కాబట్టి గవర్నమెంటు దీనిని జాగ్రత్తగా ఆలోచించి తాత్కాలికంగా దీనిని తీసివేసి యిప్పుడు అవసరమైన Guntur, Kurnool పట్టణాలకు మాత్రమే limit చేసి అవసరమైతే, తరువాత జాగ్రత్తగ ఒక చిన్న సవరణను చేస్తే బాగుంటుంది. ఇప్పుడు దీనిలో ఇంత wide powers ఇవ్వడంవల్ల ఉపయోగం ఉంటుందో లేదో జాగ్రత్తగా యోచించవలెనని మనవిచేస్తున్నాను.

Sri Pillalamarri Venkateswarlu :— I second the amendment.

The Hon. T. Viswanatham :—

అధ్యక్షా, నాగిరెడ్డి చెప్పినరీతిగా ధరలు పెరగడమనేది control చేయడంకోసం కాదు. అది speculative transfer క్రిందకు రాదు. ఇంతకుముందు ఎప్పుడో ఒకచోట ఎకరాకు 100 రూపాయలు ధరఉండి క్రమేణ ఇప్పుడు 125 రూపాయలైతే, అది speculation కాలేదు. ఒకచోట ఒక ఎకరాభూమి 100 రూపాయలకు కొని, వెంటనే 50 రూపాయల లాభముతో ఇంకొకరికి transfer చేస్తూ ఈ విధంగా ధరలు హెచ్చించుతూ transfer చేయడం అది speculation అంటారు. అటువంటివాటిని notify చేసేందుక్కగాను ఇది ఉద్దేశింపబడినది. అంతేగాని, కొన్నిచోట్ల ముందుకు ఇప్పటికి ధరలలో కొంత తేడా ఉన్నంత మాత్రాన అది speculation అని అనిపించుకోదు. Stocks and shares మామూలుగా అమ్ముకొంటే దాన్ని speculation అనరు. ఒకచోట ఒక immovable property కి విలువ ఎక్కువ అవుతుందనుకొని దాన్ని అప్పుఅయినాచేసి కొనుక్కొని, హెచ్చు ధరకు దాన్ని మరొకరికి transfer చేస్తూ, ఆవిధంగా, ఒకరి నుంచి మరొకరికి ధరలు హెచ్చించుచూ transfer చేయడం speculation అంటారు. అంతేగాని natural గా ఒక భూమియొక్క ధర

Sri T. Viswanatham] [5th March 1954

క్రమేణ కొంత పెరగడంగాని తగ్గడంగాని జరిగితే speculation అని అనుకొనడానికి వీలులేదు. Psychological గా ఎక్కడైతే prices పెరిగిపోతాయో, అక్కడ అటువంటి speculation ను prevent చేయడానికిగాను, అటువంటి areas ను notify చేయదలచాము. అది ఒక gambling క్రిందకు వస్తుందనవచ్చును. కాబట్టి అటువంటి speculative spirit ఎప్పుడైతే manifest అయిపోతుందో, అప్పుడు దాన్ని prevent చేయడం ఈ బిల్లుయొక్క ఉద్దేశమని మనవి చేస్తున్నాను. కనుక నాగిరెడ్డిగారికి ఇది అంగీకారముగా యుంటుందని అనుకొంటాను.

The Hon. Sri N. Sanjeeva Reddi :—

అధ్యక్షా, ఈ విషయమును గురించి విశ్వనాథంగారు విపులంగా చెప్పారు. దానితో నాగిరెడ్డిగారు తక్కినవారందరు కూడ తృప్తిపడి ఉంటారని అనుకొంటాను. నాగిరెడ్డిగారు అనుకొన్నట్లు ఎక్కడో ఒక చోట ఒక Caltex company refinery గాని మరొకటిగాని పెట్టినట్లయితే, అది ప్రభుత్వానికి సంబంధము లేదు. అటువంటి కంపెనీలు మొదలగునవి పెట్టినప్పుడు సహజముగా కొంత ధరలు పెరగవచ్చును. వందరూపాయలున్నచోట, 150 రూపాయలో, 2 వందలో కావచ్చును. అయినా అది speculation క్రిందకురాదు. ఎప్పుడైతే, కొద్దిమంది ఎక్కువమందిని నష్టపరచడం జరుగుతుందో, అంటే ఒక భూమిని, దానికి లేనిపోని విలువనుపెట్టి, ఒకరు ఇంకొకరికి హెచ్చుధరకు అమ్మడం, మరలవారు ఇంకొకరికి ఇంకా హెచ్చుధరకు transfer చేయడం, ఈవిధంగా వెయ్యిరూపాలుండినది, 4 వేలు రూపాయలు ధరకావడం, ఇటువంటి speculation వస్తే, దానిని prevent చేయడం, ఈ బిల్లుయొక్క ఉద్దేశ్యమైయున్నది. Ordinary గా 10, 15 రూపాయలు ధరవున్నచోట, అది ఒక వందరూపాయలకు పెరిగిపోతే, అటువంటిది control చేయవలసియుంటుంది. ఇది essential అనుకొంటాను. ఇప్పుడు ఈ capital విషయంలోను, High court విషయములోను అటువంటి పరిస్థితి ఏర్పడేటట్లు చూస్తున్నాము. కాబట్టి ఆలాంటి emergency కి తయారుగా వుండడం మంచిది. దీనివల్ల ఇబ్బందులు ఏమి ఉండవనికూడ మిత్రులకు చెప్పుతున్నాను. కనుక దీనిని అంగీకరించవలసిందని కోరుతున్నాను.

[5th March 1954

Sri T. Nagi Reddy:— I beg to withdraw my ammendment.

The ammendment was by leave of the House withdrawn.

Clause 3 was put and carried.

Clause 4 was put and carried.

Clause 5 was put and carried.

Clause 6.

Mr. Speaker : The motion is :
"that clause 6 do stand part of the Bill."

*Sri Vavilala Gopalakrishnayya: నేను 6 వ క్లాజుకు యీ క్రింది సవరణను ప్రతిపాదిస్తున్నాను.

For the words "twenty - five per cent" substitute the words 'fifteen per cent'.

(Sri Pillamarri Venkateswarulu and Sri K. Krishna Rao seconded it.)

నా సవరణయొక్క అర్థం ప్రభుత్వం యిందులో 25% వుండాలంటే, నేను 15% మాత్రమే వుండాలి అని.

The Hon Sri N. Sanjeeva Reddy :—
దేశములో ధరలు 100% వరకు increase కావడం జరుగుతున్నది. అందుకుగాను standard prices పైన 25% కు మించి అమ్ముకోటానికి వీలులేకుండా చేయటానికి యీ బిల్లు తేబడ్డది. ఇప్పుడు గోపాలకృష్ణయ్యగారు చెప్పేది చూస్తే, దాన్ని 15% గా మార్చుమని సవరణ తెచ్చారు. సాధారణమైన towns లోనే యీ ధరలు పెరగడం without any extra feature జరుగుచున్నది. ఏ 10 మందో 20 మందో కొనేటట్లుగా వుంటే, వారులాభానికి అమ్ముకోకుండా prevent చేయటానికే యీబిల్లుయొక్క వుద్దేశ్యం. అదిగూడ యీ 10, 20 మంది లోను భాగ్యవంతులుగాను, ధనవంతులుగాను వున్నవారు వుంటారు. అటువంటివాళ్లు కొని లాభాలకు అమ్ముకోకుండా, busines చేయకుండా prevent చేయటానికి, speculation control చేయటానికి

Sri N. Sanjeeva Reddi] [5th March 1954

యీ క్లాజుయొక్క ముఖ్యోద్దేశము. ప్రభుత్వం యిది ఒక పద్ధతిగా పెట్టింది గాని వేరుకాదు. యిప్పుడు ప్రభుత్వం పెట్టిన 25% అనేది చాలా న్యాయమైన percentage. ఇంతకు యింకను తక్కువ చేయాలంటే చాలా తేడా వుంటుంది. అయినను ప్రభుత్వానికే లాభం గనుక, యీ విషయంలో వారిని 15% కు reduce చేయమంటున్నందుకు వారిని అభినందించవలసిందే. వుభయత్రాకూడా 25% అనేది చాలా న్యాయ సమ్మతమైంది గనుక దీన్ని ఒప్పుకోమంటున్నాను.

Sri Pillalamarri Venkateswarlu అధ్యక్షా, 25% పెట్టుతున్నాము అంటే, దీన్ని సంజీవరెడ్డిగారు ఆమోదించమని చెబుతున్నారు. ఇంత percentage పెట్టుతుంటే, యిది భూస్వాములకు ధనవంతులకు అనుకూలంగా ప్రభుత్వం చేస్తున్నదిగా కనబడుతున్నది. భూస్వాములకు ఎక్కువ ఖరీదు గిట్టాలనే ప్రభుత్వం యీబిల్లు తెచ్చింది. అందుచేతనే యీబిల్లును బలపరుస్తున్నారేమోనన్న అనుమానం నాకు కలుగుతున్నది. ఈ విధంగా భూస్వాములుగావున్న పట్టాభిరామారావు గారికి యీవిధంగానైనా 10 వేల రూపాయలు వస్తుందని, వారు చాలా సంతోషిస్తారన్నమాట. వెయ్యి రూపాయలకు అమ్మేదానిమీద 15 వందలు వస్తూంటే, యిది ఒకవిధమైన లాభమేగదా! భూస్వాములకు మేలుచేసే బదులు పేదలకు సహాయముచేస్తే బాగుంటుంది. అందువల్ల amendment లో కోరిన 15% కున్నూ, ప్రభుత్వంవారు చెప్పే 25% కున్నూ, మధ్య రాజీమార్గంగా 18% fix చేస్తే బాగుంటుందని చెబుతున్నాను.

Mr. Speaker:—. As the Hon. Member pressing his amendment?

* Sri Vavilala Gopalakrishnaiah:—I beg to withdraw my amendment. The amendment was by leave of the House withdrawn.

యిందులోనే యింకొక నా amendment వున్నదండి, అదేమిటంటే.

For the existing Clause 6 add the following at the end :—

Sri Vavilala Gopalakrishnaiah [5th March 1954

"The authority to sell the land within these areas shall rest with the Government and the difference between the prices prevailing before the specified date and the actual cost of sale should go to the Government by allowing the permisable increase to the land owner.

"The site and houses should be sold at the permissible cost to the homeless poor people for an extent of not more than 300 sq. yards and the other land to others by public auction."

దీన్ని నేను explain చేస్తున్నానండి. కొత్తగా రాజధాని ఎక్కడికైనా ఒకచోటకు వచ్చినప్పుడు, ఆచుట్టు ప్రక్కల ధరలు పెరగడం కద్దు. ఈధరలు పెరగడము ఎందువల్ల వచ్చిందంటే, భూమి అభివృద్ధి చెందినందు వల్ల రాలేదు. లేక అందులో బంగారం పెరిగిందని కాదు. అది సముదాయకంగానే రోజులు జరిగిన కొద్దీ అక్కడి వాతావరణమును బట్టి ఆప్రాంతము అభివృద్ధి అయినందున ధరలు పెరుగుతవి. అది ఎవరో ఒక్కరు కొనుక్కుంటున్నారు. అందువల్ల ఏకొద్ది మందో బాగుపడతారు. అందుకోసం ఈరాజధాని గాని, హైకోర్టు గాని గుంటూరు, విజయవాడల మధ్య ఏర్పడుతుంది. మనమంతా భూములుకొని తరువాత అమ్ముకో వచ్చును, లాభాలు పొందవచ్చుననే వుద్దేశ్యముతో కొంతమంది వ్యక్తులు, వ్యాపారస్థులు కొని, గుంటదగ్గర నక్కలులాగా యీహైకోర్టు కొరకుగాని, రాజధాని కొరకుగాని, కాచుకున్న వాళ్లు స్వార్థపరులు వున్నారు. ఆప్రదేశమంతయు ఆమూలాలముగా అభివృద్ధి అవుతుందని అందరికి తెలుసు. ఈ గుంటూరు విజయవాడ మధ్యకు రాజధాని రావలని చెప్పికోరేవారు భూస్వాములు, ధనవంతులు, వీరందరికి ఏజంట్లుగా తయారయ్యేవారు గూడా కొంతమంది వున్నారు, అని ఈ విషయం సంజీవిరెడ్డిగారికి జ్ఞాపకము చేస్తున్నాను. వారు రాయలసీమమహాసభాధ్యక్షులుగా ఆంధ్రదేశముమధ్యలో ఒకచోట రాజధాని యేర్పాటు చేయవలెనని, అందులో జిల్లాలవారిగా స్థలాలు కేటాయించవలెననిచెప్పారు రాయలసీమ అభివృద్ధివిషయంలో రంగాగారి యింట్లో సభ జరిగినప్పుడు, రాజధాని యేర్పాటువిషయం వచ్చినప్పుడు, రాజధాని ఎక్కడపెడుదాము

Sri Vavilala Gopalakrishnaiah] [5th March 1954

అనే ఆలోచన వచ్చింది. ఈ విషయం వ్యక్తిగతంగా లాభించేచోట వుండకూడదని వారుసూచించారు. High Court కు కావలసిన area అంతాకూడా గవర్నమెంటు తీసుకోవాలి అంటే, రాయలసీమలో జిల్లాల వారిగా డబ్బు వున్నవాళ్లు అందరు మొత్తంగా పొలాలుగాని, స్థలాలుగాని కొని వేయడానికి ఆరంభించారు. అటువంటప్పుడు నష్టంగలుగక మానదు. ధనవంతులే ముందుగావచ్చి ఆచోటు అంతాకాజేస్తారు. స్థలాలు అన్ని పెద్దవాళ్లువచ్చి కాజేస్తున్నప్పుడు, పేదవాళ్లు కూలివాళ్లు అక్కడ వేసుకున్న huts తగలపెట్టి, అందులో యిళ్లువేసుకోటానికి అవకాశాలు కలుగుతున్నవి. బొంబాయిలో చూడనేచూశాం. ఈవిధంగా వున్నప్పుడు ఆ స్థలాలమీద అధికలాభాలు సంపాదించాలని అందరు పూనుకోవడంజరుగుతుంది. ఈమాదిరిగా ఒక్కొక్కరు ఒకటికి మూడు యిళ్లు వేసుకొని కూర్చున్నవారు ఉన్నారు. ఈ విధంగాచేయడమనేది ప్రభుత్వం restrict చేసి, యిల్లు అనేది లేనివాడికి ప్రభుత్వం గణించిన 25% లాభంతో స్థలాలను కొనియిస్తే బాగుంటుంది. రాజధాని కర్నూలుకు వచ్చిన కారణమున అన్నిటిలోను ధరలు ఏవిధంగా పెరిగినవో ప్రభుత్వంగుర్తించాలి. ఈవిషయంలో సంజీవరెడ్డిగారు ఏజిల్లాల వారికి ఎంతెంత స్థలము యివ్వాలనుకొన్నారో ఆపద్ధతికి బదులు పేదలు యిళ్లు లేనివారికి 300 చ॥ గజాలు తక్కువ లేకుండా యిళ్లు కట్టుకునే దానికి పొలంఖరీదును యిప్పించితే పేదవాళ్లకు యిళ్లు ఏర్పడటానికి ఆస్కారము వుండగలదు. ఏవ్యక్తికైనా స్థలం 300 గజాలుమించియున్నట్లయితే, 300గజాలు పేదవారి కొరకు గవర్నమెంటు ద్వారా permissible rates కు యిచ్చి, మిగిలిన స్థలాన్ని public auction వేసి, అవచ్చే ఆదాయం గవర్నమెంటు తీసుకోవాలని అంటున్నాను. రాజధాని వచ్చిన కారణంచేత వ్యక్తిగతంగా అధికలాభాలను సంపాదించాలనే వుద్దేశ్యముతో ధనవంతులు ఆలోచించుతూవుంటే, యిక పేదవారి సంగతి ఏమిటో ప్రభుత్వం గుర్తించాలి. గ్రామలలోనైనా పేదవారు యిళ్లుకట్టుకొని నివసించే అవకాశము ప్రభుత్వం కలిగిస్తేమంచిదే. దానికిగూడా యీరోజులలో దారిలేకుండా వున్నది. అందుచేత ధరలలో మార్పు రావలంటే, ధరలలో సాముదాయకంగా మార్పురావాలి. లాభం ప్రభుత్వం పొందాలి. ఈ వుద్దేశ్యముతోనే నేను యీ amendment ను move చేస్తూ విరమిస్తున్నాను.

[5th March 1954

The Hon Sri N. Sanjeeva Reddi:— ప్రతిపక్షంవారు ప్రభుత్వాన్నే భూమికొని, అమ్మమంటున్నారు. ధరలు పెరగకుండా వుండేందుకు, ధరలను control చేస్తూవుండుటకు యీబిల్లును ప్రవేశపెట్టాముకాని, ప్రభుత్వానికి లాభం రావాలి అనే వుద్దేశ్యంతో కాదు. ఆయా notified areas కు వచ్చేవారికి యిబ్బందులు కలుగకుండా వుండటానికి, ధరలను control చేయాడానికి, యీ బిల్లు వుద్దేశింపబడింది. ధరలు ఆ ప్రదేశములలో యెక్కువగా పెరగకూడదని, notified date కు తరువాత అక్కడవుండే properties మీద యేదైనా tax విధించబడినపుడు, standard price మీద maximum limit 25% వరకు increase చేసుకొనుటకు అంగీకరించాము. అంతేకాని, ప్రభుత్వము ఒకసారి భూమినికొని, మరల దానిని ధరలు హెచ్చినపుడు హెచ్చుధరలకు తిరిగి అమ్ముకొని, కొద్దిగా డబ్బుచేసుకోవచ్చునని వుద్దేశ్యం మాకు యెప్పుడునూ లేదు. వారు యీ బిల్లుయొక్క purpose యేమిటో గ్రహించలేదనుకొంటాను. ఒక్క specified areas లోనే కాకుండా మిగతా చోట్లకూడా, ప్రభుత్వం భూములను యితర immovable properties ను కొని, వాటిని తిరిగి బీదవారికి యివ్వాలని, మేలుచేయాలని వుద్దేశ్యంవుంటే, మేలుచేయవచ్చు. Government యొక్క object వ్యాపారం చేద్దామనికాదు, దీనితో వచ్చేలాభం పొందుదామని కాదు. అందుచేత, ఆ notified areas కు వచ్చే లాయర్లును, క్లర్కులను, వారికీ వీరికి, భూములు రావాలనే వుద్దేశ్యంతో చేస్తూ ధరలు పెరుగుతూ వుంటే లాభం యేమిటి? అందుచేత అక్కడకు వచ్చే residents కు provisional గా వచ్చే వారికి యిబ్బందులు, అవస్థలు కల్పిస్తూ వారికి లాభం చేయండి అనటంలో అర్థంలేదు. అందువల్ల, it will spoil the whole purpose of the bill అవుతుంది. కనుక నిజంగా వీళ్లు, వాళ్లు అక్కడకు రావాలనే వుద్దేశ్యంతో పెడుతున్నాము. కాని High Court వస్తోంది కాబట్టి, ఈ notified areas ను declare చేసి, యే కొద్దిమంది భాగ్యవంతుల, పెద్దభూస్వాముల లాభాంకోసం తెచ్చిపెట్టడంకాదు. ఎప్పుడైన clients పేదలైనవారు ముఖ్యంగా కష్టపడవలసి వస్తోంది. యెక్కువ డబ్బు ఖర్చుచేయవలసి వస్తోంది. కనుక కొంతవరకు వారికి ప్రభుత్వము వుపకారం చేయగలదు కాని, High court వచ్చింది కాబట్టి, High court దగ్గర పేదవారికి భూములను యివ్వాలని మాట్లాడుతున్నారు.

Sri N. Sanjeeva Reddi] [5th March 1954

పేదవాడికిచ్చినా, పేదవాడు ఆ భూమిని యేమిచేయగలడు? పేదవాళ్ళకు యివ్వాలనే వుద్దేశ్యంతో పలుమారులు వుపన్యాసాలు చేస్తున్నారు. వాళ్ళపేర్లు చెప్పుకోని meeting లేదు, స్థలంలేదు. ఎన్నో పర్యాయాలు యెప్పుడు పడితే అప్పుడు పేదవానిని గురించి మాట్లాడుతున్నా, వాడు పేదవాడుగనే వుంటున్నాడు. పేదవానిని అభివృద్ధిలోకి తీసుకురావాలని అందరికీ వుంది. కాని, యిప్పుడు వానిని యీ Bill లోకి తీసుకురావటం యెందుకు? High court పెడితే మాత్రం ఎక్కడనో వుండే పేదవాడు అక్కడకు యెందుకువస్తాడు.

The hon. member's suggestion does not serve the purpose. I request him to withdraw his amendment.

Sri Vavilala Gopalakrishnayya: I don't press my amendment.

The amendment was by leave of the House withdrawn.

Mr. Speaker:— The question is:

That clause 6 do stand part of the Bill.

The motion was carried.

Clause 7

Mr. Speaker:— The question is:

That clause 7 do stand part of the Bill.

The motion was carried.

Clause 8

Mr. Speaker:— The question is:

That clause 8 do stand part of the Bill.

The motion was carried.

Clause 9

Mr. Speaker:— The question is:

That clause 9 do stand part of the Bill.

The motion was carried.

Sri N. Sanjeeva Reddi] [5th March 1954

Clause 10

Mr. Speaker:— The question is:—

That clause 10 do stand part of the Bill.

The motion was carried.

Clause 11

* Sri T. Nagi Reddi :— Before proceeding with the clause, I want the Government to say what is the implication underlying this clause.

"No court shall take cognizance of an offence under this Act, accept on a complaint made by the District Collector" అని వున్నది. ఇదంతా యెందుకు పెట్టారని నా సందేహము. ఎక్కడైనా ఎవ్వరికైనా అన్యాయము జరుగుతే, వాడు ఎవ్వరికి పోయి చెప్పుకోవాలి, అయితే complaint, District Collector చేయవచ్చు. కాని, District Collector యెవ్వరో ఒక్కరి పనికి పూనుకోవచ్చు. అందుచేత private individuals తమంతట తామే complaint చేసే opportunity లేకుండా పోతుంది. District Collector కు వుండే business లో, దీని విషయంలో ప్రత్యేక శ్రద్ధతీసుకొనడానికి అవకాశముఫుండదు. కనుక, I would like the Hon. Minister to explain the idea underlying this clause.

The Hon. Sri N. Sanjeeva Reddi :—

Private individuals ప్రతివారూ ఒక్కొక్కరుగా Collector దగ్గరకుపోయి, యెకరా 1-కి రు 500, రు 1000, రు 1500 చొప్పున భూములు అమ్ముకొనినారని complaints చేస్తే, వారిని అధికారులు harass చేసి, enquiry చేయడం జరుగుతుంది. "On a complaint made by the District Collector" అని కాకుండా, private individuals కే complaint చేసే అధికారము యిస్తే, వారు ఒకరిమీద వొకరు కేసులు పెట్టుకొనడము, చివరకు officers వారిని harass చేయడం జరుగుతుంది. అందుచేత, పార్టీలు యెక్కడెక్కడి నుంచో వచ్చి బాధపడకుండావుండే వుద్దేశ్యముతో "on a complaint made by the District Collector" అని clause లో పెట్టబడింది.

లేక private individuals వారే పోయి complaint చేస్తే, Collector కు తమ lands విషయంలో application ద్వారా complaint యిచ్చినా, ఆయన యెప్పుడోగాని action దానిమీద తీసుకోనడు. ఈ మధ్య ఒక విషయం జరిగింది. Speaker గారికి building allotment విషయంలో, private individuals complaint యివ్వడం, అధికారులు వారిని harass చేయడం జరిగింది. లేదా, Mr. so and so is purchasing and selling lands అనుకోండి. అట్టి విషయంలో private individuals కాకుండా, Collector complaint చేసిన, తగాదాలు లేకుండా action తీసుకొనుటకు వీలువుంటుంది. అందుచేత private individuals ను అధికారులు harass చేయకుండాఉండే వుద్దేశ్యముతో "except on a complaint made by the District Collector" అని వాడబడింది.

Sri Vavilala Gopalakrishnaiah :—

అధ్యక్షా, అది clause లో వుండే బదులు rules లో వుంటే సరిపోతుందేమో. 'No court shall take cognizance of an offence' అనే బదులు, అది rules లోనే వున్నప్పుడు, private individuals వారి protection కోసము Collector కు appeal పెట్టుకుంటే సరిపోతుందనుకుంటాను. ఈ భావంతో తీసుకొని, ప్రతి వాళ్ళు ఫలానావాళ్ళు రు. 20 వేలు తీసుకున్నారు అని చెప్పుకుంటే, అలాంటివాళ్ళకు కొంచెము protection కు ఆధారము యివ్వాలని చెప్పుతున్నాను. కాబట్టి వారంతా తగాదాలు పెట్టుకొని, 1, 2 యెకరాలు వున్నవారు, 25 యెకరాలు వున్నవారు ఒకే విధంగా హెచ్చు ధరకు అమ్ముకొనకుండా, లేని వాళ్ళకు, చిన్నచిన్న వాళ్ళకు కొంచెము protection వుండాలని అనుకొంటున్నాను. అందరికీ restriction వుండాలనే మీరు చెప్తున్నారు. direct గా వుండే prima faice cases లో ఆ విధంగా Collector వెళ్ళితేను, Collector కు కలవారు application పెట్టుకుంటే, ఆయన వాళ్ళకే benefit చేస్తాడు అనుకుందాము. ఏ దురదృష్టం వల్లనో యేమో rules ప్రకారము Collector త్రోసివేస్తే, ఆ కారణం

Sri Vavilala Gopalakrishnaiah] [5th March 1954

చేత వారికి న్యాయము జరగకుండా పోతుంది. అందువల్ల, Collector కే scrutiny కి అధికారముండి, rules క్రిందనే action తీసుకొనే విధంగా వుండాలి. ఆ విధంగా కాకుండా, clause లోనే అధికారం పెట్టివుంటే ఆ area లోని cases లో Collector mislead అయి, పొరపాటు చేయడానికి అవకాశము వుంటుంది. అందువల్ల అది rules లోనే వుంటే మంచిదని అంటున్నాను.

Sri C. Subbarayudu:—

రాష్ట్రంలోని cases లో Collector యెక్కడైనా పొరపాటు చేసి misguide అయితే, దానిని సవరించడానికి వీలువుండాలిగాని, లేకపోతే అధికారులకు power వుండడమువల్ల అందరికీ యీభయం వుంటుందని గుర్తించాలి. It will create greater harm than good అక్కడ వుండే పరిస్థితులను బట్టి, complaint దారులు గాని, ప్రభుత్వదృష్టికి తీసుకురాదల్చినవారుగాని, యెవ్వరికి తెల్పాలి? Collector కూడ action తీసుకొనడానికి, యెవ్వరికి తెల్పాలో explain చేస్తారా?

The Hon. Sri N. Sanjeeva Reddi:—

Collector rules ప్రకారం చర్యతీసుకొనకుండావుండి, ఆయన కూడా ఒక party అయివుంటే, ఆయనకు వచ్చేలాభము యేమీలేదు. ఒకవేళ Collector పొరపాటు చేశాడనుకుంటే, ఆయన యెంతదుర్మార్గుడైనా action తీసుకుంటాము. Naturally it will be brought to the notice of the Government and then only it will be rectified.

Mr. Speaker;— The question is:—

That clause 11 do stand part of the Bill.

The motion was carried.

Clause 12

* Sri S. Vemaiah:— I move:—

That the words "in good faith" be inserted after the words "purporting or intended to be done"

Sri S. Vemaiah] [5th March 1954

అధ్యక్షా! నేను ఒక సవరణను ప్రతిపాదించుచున్నాను. ఈ 12 వ clause లో done అను మాట తరువాత in good faith అనే మాటలు ఉంటే బాగా ఉంటుందని నేను అనుకొంటున్నాను. అందుచేత ఈ మాటలను done అనేదాని తరువాత చేర్చాలని నేను కోరుతున్నాను. ఈ మాటలు ఉంటే గవర్నమెంటు ఆఫీసరులు, ఈ చట్టమును అమలు జరుపుటలో కొంచెం జాగ్రత్తగా వ్యవహరించుతారు. లేకపోతే అవతలివారు కోర్టుకు వెళ్లడానికి వీలులేదనే ఉద్దేశ్యంతో వారు అన్యాయంగాను, అక్రమంగాను ప్రవర్తించడానికి అవకాశం ఉంది. అందుచేత ఈ in good faith అనే మాటలు ఉన్నట్లయితే Government servents ఈ చట్టమును సక్రమంగా ఆచరణలో పెట్టగలరు. అందుచేత in good faith అనేమాటలు ఉండవలయునని నేను కోరుతున్నాను.

Sri Vavilala Gopalakrishnaiah :—I second it.

Sri T. Nagi Reddi:— నేను ఈ clause గురించి కొన్ని విషయములు మనవిచేయదలచాను. ఈ చట్టమును మనం interest తో pass చేసినా, ఈచట్టం ఆచరణలోకి వచ్చేటప్పటికి ఏమాత్రం సరిగా ఉండదు. ఈ క్లాజునుబట్టి Government servants కు పూర్తిఅధికారం ఉన్నది. అవతలివారికి కోర్టుకు వెళ్ళుటకుకూడా అవకాశంలేదు. ఈ చట్టములోని క్లాజులకు limit అయి ఉండకుండా, అవతలిపక్షంవారిని కోర్టుకు వెళ్ళడానికికూడా వీలులేకుండా మనం ఒక అడ్డుపెడుతున్నాము. ఈ చట్టమును ఆచరణలో పెట్టినప్పుడు ఈ క్లాజునుబట్టి గవర్నమెంట్ servents అక్రమంగా వ్యవహరించడానికి చాలా అవకాశం ఉంది. వారేమిచేసినా, అవతలివారిని ఎంత అన్యాయంచేసినా వారు తిరిగి కోర్టుద్వారా వారిపై ఏమీ చర్యతీసుకోడానికి వీలుఉండదు. అటువంటపుడు వారిపై యింక ఎవ్వరు చర్యతీసుకోడానికి వీలుంటుంది? గవర్నమెంటుకు వారిపై చర్య తీసుకోడానికి అధికారం ఉంటుందా! అవతలివారికి బాగా అన్యాయం జరిగినప్పుడు వారు కోర్టుకు appeal చేయవచ్చునని దీనికి సవరణ చేయాలని నేను మనవిచేస్తున్నాను. అదేకాకుండా ఈ clause యిక్కడ

Sri T. Nagi Reddi] [5th March 1954

పెట్టాము అంటే There is huge scope for all kinds of mischief. It tooks as if wide powers are given to a few individuals in the district. అంటే చాలా అన్యాయాలకు అక్రమాలకు scope యిస్తున్నామని యిప్పటికీ నాకు doubt ఉన్నది. అదేమిటంటే Government servents ఈ చట్టమును, Government purpose కు కాకుండా ఇంకా ఇతర purposes కు కూడా ఉపయోగించడానికి అవకాశం ఉంటుంది. దీనిని ఆచరణలో పెట్టినపుడు Government servents కు మాత్రమే అధికారం యివ్వబడింది. జిల్లాలోని ఒక Government servent కి మాత్రమే ఈ అధికారం యివ్వబడింది. దీనివల్ల ప్రజలకు చాలా యిబ్బందికల్గడానికి వీలుంటుంది. ఈ చట్టంలోని ఈ క్లాజునుబట్టి అవతలివారు వారికి ఎటువంటి అన్యాయంజరిగినా కోర్టుకు వెళ్లడానికి వీలులేదని ఉన్నది. ఇందువల్ల గవర్న్మెంట్ servents దీనిని సరిగా ఆచరణలో పెట్టకపోవచ్చు. అందువలన ఈ clause విషయం మంత్రిగారు చాలా జాగ్రత్తగా ఆలోచించాలని వేరేచెప్పనక్కరలేదు.

ఈ చట్టము చాలా ఏండ్లవరకు వుంటుంది. కాని ఈ Government తరువాత వుండకపోవచ్చు. ఇంకొక Government రావచ్చు. కాని ఈ చట్టమునకువున్న wide powers అవతలవారికి చాలా నష్టము కలుగ చేయవచ్చు. Government servant కు ఒక individual కు wide powers యిచ్చి అవతలివారు ఎటువంటి పరిస్థితులలోను కోర్టుకు వెళ్ళడానికి వీలులేకుండా చేయడం ఏమీ బాగాలేదని, దీనిని గూర్చి ఆలోచించి సవరించాలని నేను మనవి చేస్తున్నాను. Sir, I therefore move my amendment "Delete clause 12 of the Bill."

Sri Pillalamarri Venkateswarlu :—నాగిరెడ్డిగారు ఇచ్చిన amendment ను బలపరుస్తూ ఇంకా కొన్ని ముఖ్యవిషయములు చెప్తున్నాను. ఈచట్టములోని 12 వ క్లాజ్ ప్రకారం అవతలివారు కోర్టుకు వెళ్లుటకు అవకాశం లేకుండా చేయడంవల్ల చాలా చిక్కులు ఉన్నాయి. నాగిరెడ్డిగారు చెప్పినట్లు వారు court లో appeal చేసుకోడానికి హక్కుయివ్వాలి. అవతలివారు కోర్టుకుకూడా వెళ్ళటానికి వీలులేదని ఈ క్లాజ్ లో వుండడంవల్ల ఈ చట్టమును

Sri Pillalamarri Venkateswarlu] [5th March 1954

ఆచరణలో పెట్టునపుడు Governments servants సక్రమంగా, న్యాయంగా దీనిని అమలు పరచటానికి అవకాశం వుండదు. ఈ క్లాజ్ ఎంతవరకు చెల్లుతుంది. అవతలివారు Court కు వెళ్ళడానికి అవకాశం లేకపోతే, Government servants వారిపట్ల సరిగా నడచుకోనక వారికి అన్యాయం చేస్తే వారు ఎక్కడ చెప్పుకోవాలి? అనేటటువంటి విషయాలను ఆలోచించకుండా ఈ 12 వ clause ను పెట్టడంవల్ల ఈ చట్టం ఏ మాత్రం సరిగాలేదు. నాగిరెడ్డిగారు చెప్పినట్లు అవతలివారికి అత్యవసర పరిస్థితులలో court కి వెళ్ళడానికి అవకాశం ఉండునట్లు ప్రభుత్వం ఆలోచించి చేయవలయునని కోరుతున్నాను. లేకపోతే మేము దీనిని oppose చేయవలసి వస్తుంది.

The Hon. Sri N. Sanjeeva Reddi :—నేను దీనిగురించి ఇందాకానే explain చేశాను. ఇది అందరికీ వర్తించదు. కొందరికి మాత్రమే ఇదివర్తించుతుంది. అందరూ troubles కలుగజేసేవారై వుండరు. కనుక ఈక్లాసు ఉండడంవల్ల ఏమాత్రం యిబ్బంది కల్గదనుకుంటాను Troubles కలుగజేసేవారు చాలాతక్కువమంది ఉంటారు, వారికోసమే ఈ clause ఉద్దేశింపబడినది. వారుకనుక ప్రతి చిన్న విషయానికీ court కి వెడితే అదంతా ఒక పెద్ద గొడవగా తయారవుతుంది. అందుచేత అటాంటివి సంభవించకుండా ఉండడానికి మాత్రమే ఈ clause నిర్దేశింపబడింది. మొన్న ఇక్కడ Speaker గారికోసం ఒకబంగళా తీసుకొన్నాము. ఆయింటివాళ్లు family అంతా ఖాళీచేసి ఇంకొక కోటకి మారారు. కాని వారికి ఆయిల్లు యివ్వటం ఇష్టంలేదు. నిర్బంధంమీద ఖాళీచేశారు. తరువాత వారు దొడ్డిదారిని ఒక ముసలమ్మను ఆయింట్లో ప్రవేశపెట్టారు. పోలీసులు వీధిగుమ్మం వైపు, కాపలా కాస్తూనే వున్నారు. ముసలమ్మ మాత్రం ఎవరికీ తెలియకుండా ఆయింట్లో ప్రవేశించి కాపురం చేస్తోంది. కొన్నిరోజులకు చూస్తే ముసలమ్మ మామూలుగా అక్కడ కాపురంచేస్తోంది. ఆముసలమ్మను వెళ్లమంటే, ఆమె "మీరేమైనా చేసుకోండి, నేను వెళ్లను, మీరు మాత్రం ఇక్కడనుంచి వెళ్లిపొండి అని చెప్తోంది." అవతల owners ఇష్టంగా ఉంటే ఏబాధాలేదు. అందుచేత వారిదగ్గరనుంచి Government servants ఏదైనా స్వాధీనం చేసుకొనేటపుడు వారు ఇష్టపడితే ఏ విధమైన కంటే

Sri N. Sanjeeva Reddi] [5th March 1954

వంటి కష్టం ఉండదు. అందుచేత "in good faith" అనే మాటలు పెడితే బాగానే ఉంటుంది. వేమయ్యగారు "in good faith" అను మాటలు done అను మాట తరువాత చేర్చమని యిచ్చిన amendment ను నేను accept చేస్తున్నాను. "in good faith" అనే మాటలు ఉంటే Government servants కూడా సక్రమంగా నడుచుకోటానికి అవకాశం ఉంటుంది అందుచేత నేను ఈ amendment ను accept చేస్తున్నాను. Let us pass it.

Sri T. Nagireddi:—ఈ clause ఇలా ఉంటే బాగానే ఉంటుంది. మనకు అవసరమైన time లో troubles యిచ్చే వాళ్లు వుంటారని నేను ఒప్పుకుంటాను. కాని ఈ చట్టమును ఆచరణలో పెట్టినపుడు గవర్నమెంటు ఉద్యోగస్తులు, వారికి individual power అనే టువంటిది వుండడంవల్ల, అవతలి వారు ఏ కోర్టుకు వెళ్లకూడదు కను కను సరిగా నడుచుకోకపోవడానికి అవకాశమున్నది ఆలాంటపుడు Government వృద్యోగస్థులు వారికి ఏదైనా అన్యాయం చేశారని అంటే, వారు Government servants పై ఏదైనా చర్యతీసుకోడానికి వారికి అనుకూలంగా అత్యవసరపరిస్థితులలో కోర్టుకుగాని, గవర్నమెంటుకు కాని చెప్పుకోడానికిగాను some clause should be inserted some where which would help the other side also.

The Hon. Sri N. Sanjeeva Reddi:— అందువల్లనే నేను వేమయ్యగారిచ్చిన amendment ను accept చేస్తున్నాను. గవర్నమెంట్ ఉద్యోగస్థులు కనుక ఈ చట్టము ననుసరించకుండా, అక్రమంగా వ్యవహరించి, time యివ్వకుండా ఏమైనా వారికి troubles కలుగజేస్తే, వారిని యిబ్బంది పెడుతుంటే వెంటనే కోర్టుకు వెళ్ళడానికి తప్పకుండా వీలుంటుంది. The clause is put in order to prevent abuse by any person going to court on frivolous grounds. ఈ clause అనవసరంగా మనకు troubles యిచ్చేటట్లయితే, అడ్డుపెట్టడానికి మాత్రమే ఉపయోగపడుతుంది. అంతేకాని, ఈ చట్టానికి విరుద్ధంగా, దానిననుసరించకుండా Government officers వ్యవహరిస్తే, [illegible] court కు [illegible] వెళ్లవచ్చును. (T)

* Sri Vavilala Gopalakrishnaiah :— అధ్యక్షా, కర్నూల్లో ఈ houses విషయమై కొత్తగా ఆర్డినెన్సు పెట్టినప్పుడు అన్యాయం జరగలేదని చెప్పారు. దాన్నిగురించి మొన్న ఈ House లోకి ఒక adjournment motion కూడా వచ్చింది. డిప్యూటీ చీఫ్ మినిష్టరుగారు చెప్పిందేమంటే, వారికి ఇబ్బంది కలుగజేశారు కాబట్టి ఆ రోజున ఆర్డినెన్స్ తీసుకొచ్చాం అని చెప్పారు. ఆ ఆర్డినెన్సు మొదటే తీసుకొస్తే బాగుండిపోయేది. దానివల్ల చాలామంది నష్టపడ్డారు.

The Hon Sri T. Viswanatham :— ఈ department అంతా run చేస్తున్నందువల్ల కొంత బాధ కనపడుంతోంది. కొంతవరకు నాగిరెడ్డిగారికికూడా దీని విషయం బోధపడినట్లు తెలుస్తున్నది. అందుచేత in good faith అని ఉన్నట్లయితే వారు కోర్టుకు వెళ్లడానికి వీలుండా లేదా అని అడుగుతాడు. నువ్వు పోవడానికి వీలులేదంటే అప్పుడు గవర్నమెంట్ సర్వెంట్ అయినవాడు దానిని రుజువు చేసుకోవాలి. సాక్ష్యం పూర్తవుతేనేగాని ఇది పూర్తవదు. కాబట్టి వాడు good faith రుజువు చేసుకోలేక పోయినట్లయితే ప్రాసికూషన్ చేయబడతాడు. దీనిలో చాలా అంతరార్థం వుంది. ఇవన్నీ చెప్పడం అనవసరం.

Sri Pillalamarri Venkateswarlu :— దీంట్లో వున్నటువంటి విషయాన్ని ఎక్కువగా చెప్పక్కరలేదు. దీనిమీద...

Mr. Speaker:— The hon. member has already spoken once.

Sri Pillalamarri Venkateswarlu :— Personal explanation, Sir,

ఇప్పుడు ఈ in good faith అనే మాటలను వుపయోగించారు. ఈ in good faith అనే మాటలమీద మాట్లాడుతున్నారు.

Mr. Speaker :— There is no question of personal explanation. The hon. Member has already spoken once.

5th March 1954]

The Hon. Sri T. Viswanatham:—ఎప్పుడైతే in good faith అనే మాటలు కలిపారో అప్పుడే దీనియొక్క mature అంతా మారిపోయింది. ఆ మాటలు లేనప్పుడు Complaint పెట్టకూడదు. కాబట్టి ఈ In good faith అని వచ్చినప్పుడు Government servent ఈ good faith ను రుజువుచేసుకోవాలి. దీనివల్ల పెద్దప్రమాదం ఏమీలేదు. కాబట్టి దీన్ని ఒప్పుకోండి.

The Hon. Sri N. Sanjeeva Reddi :— I accept the amendment moved by Sri S. Vemaiah.

Sri T. Nagi Reddi :— Sir, I withdraw my amendment. The amendment was, by leave of the House, withdrawn.

Mr. Speaker :— The question is.

That the words "in good faith" be inserted after the words "purporting or intended to be done"

The motion was carried.

Mr. Speaker :— The question is.

That clause 12, as amended, do stand part of the Bill.

The motion was carried.

Clause 13.

Sri Pillalamarri Venkateswarlu : I move :

Add the following at the end of sub-clause(1);

"The rules shall be laid on the table of the House".

The amendment was duly seconded.

Sri M. Rajeswara Rao:— clause 13 sub- clauses f, g, h లకు amendments ఇస్తున్నాను.

"(1) The power to make rules conferred by this Section shall except on the first occasion of the exercise

Sri M. Rajeswara Rao] [5th March 1954

there of be subject to the condition of the rules being made after previous publication for a period of not less than 15 days ;

(2) All rules made under this section shall be published in the Andhra Gazette and shall, unless some later date is appointed, come in to force of the date of such publication;

(3) All rules made under this section shall be laid for not less than fourteen days before the Legislative Assembly of the State, as soon as possible after they are made, and shall be subject to such modifications whether by way of repeal or amendment, as that Assembly may make during the session in which they are laid."

ఇదివరకు మనం మద్రాసు అసెంబ్లీలో ముఖ్యమైన కొన్ని Acts pass చేసినప్పుడు ఇలాంటి ఎమెండ్‌మెంటులను శ్రీ టి. విశ్వనాథం గారు move చేశారు. Democratic Constitution క్రింద ప్రభుత్వానికిసంక్రమించే rule making powerను సాధ్యమైనంతవరకుcontro చేయాల్సిన అవుసరంవుంది. ఈ విధంగా ప్రభుత్వానికి సంక్రమించే rule making power ను control చేసే అధికారం State Legislative కు ఉండాలి. ఈ సిద్ధాంతాన్ననుసరించే నా amendments ను move చేస్తున్నాను. వీటిని ఆమోదించవలసిందిగా యీ సభవారిని కోరుతున్నాను.

The Hon Sri N. Sanjeeva Reddi:— I accept the third amendment of Sri Rajeswara Rao. అంటే దీన్ని ఒప్పుకున్నందువల్ల ఇందాక మనం ఒప్పుకున్న clause with draw అవుతుంది.

Sri T. Nagi Reddi :—
అవును, అవుతుంది.

The amendment of Sri Pillalamarri Venkateswarlu, by leave of the House, was withdrawn.

The question is:—

That the following be added at the end of the clause.

"(f) All rules made under this section shall be laid for not less than fourteen days before the Legislative Assembly of the State, as soon as possible after they are made, and shall be subject to such modification whether by way of repeal or amendment, as that Assembly may make during the session in which they are laid.,,

The motion was carried.

Mr. Speaker:— The question is:—

That clause 13, as amended, do stand part of the Bill.

The motion was carried.

Clause 1

Mr. Speaker:— The question is:—

That clause 1 do stand part of the Bill.

The motion was carried.

Preamble.

Mr. Speaker:— The question is

That the preamble do stand part of the Bill.

The motion was carried.

The Hon. Sri N. Sanjeeva Reddi :—I move:—

That the Andhra (Prevention of Speculation in Immovable Property) Bill, 1954, be passed into law.

Mr. Speaker:— The question is:—

"That the Andhra (Prevention of Speculation in Immovable Property) Bill, 1954, be passed into law".

The motion was carried and the Bill was passed into law.

The Hon Sri T. Viswanatham:—

మనకింకా బడ్జెట్ ఉపన్యాసం రావడానికి కొంచెం వ్యవధివున్నది.

కాబట్టి ఈమధ్యలోగా ఒక బిల్లు propose చెయ్యదలిచాను. ఆ బిల్లుకు amendments గాని దానిని select committee కి పంపడముగాని చెయ్యనక్కరలేదు. ఇది ఎజెండాలోవరసలో లేనందువల్ల దీనిని ముందుకు తీసుకురావచ్చు. సుప్రీమ్‌కోర్టువారి తీర్మానంలో హైకోర్టు 6 వ క్లాజు సందర్భంలో ultra vires అన్నారు. దీనికి సమగ్రంగా ఒక శాసనంచేస్తే సరిపోతుంది. మనం మొన్నబిల్లును ఆమోదించినవాటికి ఇది నిశ్చయం కాలేదు. కాబట్టి దీనికి ప్రత్యేకమైన బిల్లు అవసరం అయింది. కాబట్టి దీనిని considaration లోకి తీసుకోవలసినదిగా కోరుతున్నాను.

Therefore, I move"

"That under Rule 22 (3) of the Assembly Rules, item (5) of the Agenda, *i. e.* the Madras Hindu Religious and Charitable Endowments (Andhra Second Amendment) Bill, 1954, be taken up after item (2)".

Si. T. Nagireddi:—

ఈ బిల్లు ఇప్పుడు వెంటనే ప్యాస్‌చెయ్యకపోతే మనకు నష్టం వచ్చే సందర్భంలో దీనిని తీసుకోవచ్చు. లేకపోతే బడ్జెట్ అయిపోయాక తీసుకోవచ్చు.

Mr. Speaker :— The question is :

"That under Rule 22 (3) of the Assembly Rules, item (5) of the Agenda, i. e. the Madr as Hindu Religious and Charitable Endowments (Andhra Second Amendment) Bill, 1954, be taken up after item (2).,,

The motion was carried.

THE MADRAS HINDU RELIGIOUS AND CHARITABLE ENDOWMENTS (ANDHRA SECOND AMENDMENT) BILL, 1954.

The Hon. Sri T. Viswanatham :— I introduce the Madras Hindu Regligious and Charitable Endowments (Andhra Second Amendment) Bill, 1954, and move that the Bill be taken into consideration at once.

Sri T. Viswanatham] [5th March 1954

